ప్రధాని మౌనం ఎందుకు?

- రెజ్లర్లకు హర్యానా మంత్రి విజ్, నటుడు జమ్వాల్ సహా పలువురి మద్దతు
- 11 నుంచి 18 వరకు ఆందోళనలు : ఎస్‌కెఎం
- మహిళ సంఘాల సంతకాల సేకరణ

• లోపలి పేజీలో.. •

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 274 | విజయవాడ, ఆదివారం 7 మే 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7. 00

Vol No | Vijayawada, Sunday 7 May 2023 | Rs

సుమిత్ ప్రపంచ రికార్డు

- జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

బెంగళూరు: 5వ జాతీయ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సుమిత్ అంటిల్ ప్రపంచ రికార్డును తిరగరాసాడు. శనివారం జరిగిన జావెలిన్ త్రో ఎఫ్-64 విభాగంలో సుమిత్ జావెలిన్‌ను 70.17మీటర్లు ఈ రికార్డును నెలకొల్పాడు. అలాగే 2023 ప్రపంచ పారా అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించాడు. ఇక సుమిత్ గత ఏడాది 68.62మీటర్లు జావెలిన్ విసిరి ప్రపంచ రికార్డును తన పేర లిఖించుకోగా.. 2020 టోక్యో పారా ఒలింపిక్స్ ఫైనల్లో సుమిత్ 68.55మీటర్లు విసిరి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు.

ఖర్గే హత్యకు బిజెపి కుట్ర !

- కాంగ్రెస్ నేతల ఆరోపణ
- ఆడియో క్లిప్ విడుదల
- తిరస్కరించిన బిజెపి

బెంగళూరు : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతో బిజెపి నాయకత్వం, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను, ఆయన కుటుంబాన్ని హత్య చేయడానికి కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేతలు రణదీప్ సింగ్ సూర్జేవాలా, పవన్ ఖేరా ఆరోపించారు. కలబుర్గి జిల్లా చిత్తాపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి మణికంఠ రాథోడ్ ద్వారా ఈ కుట్రను అమలు చేయాలని చూస్తోందని వారు పేర్కొన్నారు. "ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి ఎంతో ఇష్టమైన బిజెపి అభ్యర్థి రాథోడ్ ఆడియో రికార్డింగ్‌తో ఈ విషయం స్పష్టమైంది." అని సూర్జేవాలా శనివారం పేర్కొన్నారు. స్థానిక బిజెపి నేతలతో రాథోడ్ మాట్లాడుతున్న ఆడియో క్లిప్‌ను ఆయన ఇక్కడ పత్రికా సమావేశంలో విడుదల చేశారు. బెంగళూరులో ప్రధాని మోడీ రోడ్ షో ప్రారంభం కావడానికి గంట ముందుగా ఈ సమావేశం జరిగింది. ఖర్గే భార్యా పిల్లలను మొత్తంగా తుడిచిపెడతానని రాథోడ్ అన్నట్లు ఆ ఆడియో ద్వారా తెలుస్తోంది. కలబుర్గి, యాద్గిర్, బాగల్‌కోట్, విజయపుర, బీదర్ జిల్లాల్లో 30కి పైగా క్రిమినల్ కేసులు రాథోడ్‌పై వున్నాయి. హత్యా యత్నం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, పేలుడు పదార్థాలు కలిగివుండడం, బెదిరింపులకు పాల్పడడం వంటి తీవ్రమైన నేరాభియోగాలు ఆయనపై ఉన్నాయి. చిత్తాపూర్ నియోజకవర్గంలో బిజెపి తరపున రాథోడ్, కాంగ్రెస్ తరపున ఖర్గే కుమారుడు ప్రియాంక్ బరిలో ఉన్నారు. ప్రియాంక్ ఖర్గేను చంపేస్తామని బెదిరించినందుకు రాథోడ్‌ను గతంలో అరెస్టు చేశారు. ప్రస్తుతం బెయిల్‌పై వున్నారు. "మల్లికార్జున ఖర్గేను, ఆయన భార్య, పిల్లలను మొత్తంగా లేపేయడానికి బిజెపి నేతలు కుట్ర పన్నుతున్నారు. ఈ నీచమైన కుట్రపై మోడీ, ముఖ్యమంత్రి బొమ్మై, కర్ణాటక పోలీసులు, ఎన్నికల కమిషన్ అంతా మౌనం పాటిస్తున్నారు." అని సూర్జేవాలా విమర్శించారు. రాథోడ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు కోరారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఓటర్లకు వారు విజ్ఞప్తి చేశారు. "బిజెపిలో, ఆ పార్టీ నాయకత్వంలో నెలకొన్న అసహనం, నిరాశా నిస్పృహలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. కర్ణాటకకు అభివృద్ధి దార్శనికతను చూపడానికి బదులు, తమ 40శాతం అవినీతికి సమాధానమివ్వకుండా కాపాడుకునే ప్రయత్నంలో రోజుకో కొత్త విషయాన్ని తెరపైకి తీసుకొస్తున్నారు. బిజెపి పాల్పడే ఈ విచ్ఛిన్నకర ఎత్తుగడలు ఇక ఎంత మాత్రమూ పనిచేయవు." అని సూర్జేవాలా విమర్శించారు.

విచారణ జరిపిస్తాం : బొమ్మై

ఈ ఆరోపణలపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి బొమ్మై హామీ ఇచ్చారు. దీనిని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంటామని, మొత్తం వ్యవహారంపై విచారణ జరుగుతుందని, చట్టం తన పని తాను చేసుకువెళుతుందని వ్యాఖ్యానించారు.

ఇదంతా కాంగ్రెస్ అల్లిన కట్టు కథ : రాథోడ్

ఈ ఆరోపణలను బిజెపి అభ్యర్థి రాథోడ్ తిరస్కరించారు. ఆడియో బూటకమైనదని, తనను అప్రతిష్టపాల్జేసేందుకు కాంగ్రెస్ అల్లిన కట్టు కథ ఇదని అన్నారు. తాను ఈ ఎన్నికల్లో గెలుస్తానన్న నమ్మకం వుందని, ఖర్గేకు హాని తలపెట్టాలన్న ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

ఆర్-5 జోన్‌పై

మళ్లీ సుప్రీంకు అమరావతి రైతులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్-5 జోన్‌పై అమరావతి రైతులు వేసిన పిటిషన్‌ను ఎపి హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో రైతులు మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు విముఖత చూపుతూ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. దీంతో రైతులు సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి దాఖలు చేశారు. ఆర్-5 జోన్‌లో వేరే ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుపై ఎపి హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించాలని, రాష్ట్ర ప్రభుత్వ జిఓలను రద్దు చేయాలని కోరుతూ.. రైతులు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జిఓలు తీసుకొచ్చిందని రైతులు పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదని, తగిన ఉత్తర్వులు ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానంలో దాఖలు చేసిన పిటిషన్‌ను రైతులు వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. హైకోర్టు ఇచ్చే ఉత్తర్వుల ఆధారంగా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం అవకాశం కల్పించింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ అమరావతి రైతులు పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు అమరావతి రైతుల తరపున న్యాయవాదులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు.

మన్యం మెరిసింది

- పది ఫలితాల్లో అగ్రస్థానం
- మళ్లీ బాలికలదే హవా
- మొత్తం 72.26 శాతం ఉత్తీర్ణత

టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి ఫలితాల్లో 72.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలురు కంటే బాలికలు 6.11 శాతం అదనంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది పరీక్షల్లో మన్యం విద్యార్థులు సత్తా చాటారు. 87.47 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు జరిగిన ఈ పరీక్షల ఫలితాలను విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శనివారం విజయవాడలో విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,09,081 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 4,37,196 (72.26 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు.

బాలికలు 75.38 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలురు 69.27 శాతం ఉత్తీర్ణులయ్యారు. 933 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 38 పాఠశాలల్లో సున్నా ఫలితాలు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లా 87.47 శాతంతో మొదటి స్థానంలో నిలవగా, 60.39 శాతంతో నంద్యాల జిల్లా చివరి స్థానంలో నిలిచింది. ఎపి రెసిడెన్షియల్ పాఠశాలలు 95.25 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రథమ శ్రేణిలో 3,31,646 మంది, ద్వితీయ శ్రేణిలో 73,559 మంది, తృతీయ శ్రేణిలో 31,991 మంది ఉత్తీర్ణత సాధించారు. 4,32,641 మంది ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాయగా, 3,49,673 మంది (80.82 శాతం) ఉత్తీర్ణత పొందారు. తెలుగు మీడియంలో 1,68,107 మంది హాజరవ్వగా 84,047 (50 శాతం) ఉత్తీర్ణత పొందారు. తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారే ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎంతమంది ఉత్తీర్ణత సాధించారు? ప్రైవేటు పాఠశాలల్లో ఎంతమంది సాధించారనే వివరాలను మంత్రి, విద్యాశాఖ అధికారులు బయటపెట్టలేదు. తెలుగు మీడియం విద్యార్థుల ఉత్తీర్ణత తగ్గడానికి కారణాలను విశ్లేషించుకుంటామన్నారు. ఫెయిలైన విద్యార్థులు ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రితోపాటు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కోరారు. ప్రైవేటు పాఠశాలల అనుమతులు, గుర్తింపు జారీ కోసం పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక వెబ్ సైట్‌ను మంత్రి ఈ సందర్భంగా విడుదల చేశారు.

జూన్ 2 నుంచి సప్లిమెంటరీ

• లోపలి పేజీలో.. •

స్వతహాగానే సత్తా చాటారు

- అంధ విద్యార్థుల చారిత్రక విజయం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒకరి సహకారం లేకుండా పరీక్ష రాసిన అంధ విద్యార్థినులు ఆరుగురూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. అనంతపురం జిల్లాలోని ఆర్‌డిటి విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో చదువుకున్న పి.చైత్రిక, సి.పావని, ఇ.దివ్యశ్రీ, మేక శ్రీధాత్రి, ఇ.సౌమ్య, యు.నాగరత్నమ్మ తొలిసారిగా డిజిటల్ విధానంలో ఎవరి సహకారం లేకుండా సొంతంగా పరీక్షలు రాశారు. రాప్తాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఆరుగురు ల్యాప్‌ట్యాప్ ద్వారా పదవ తరగతి పరీక్షను రాశారు. డిజిటల్ విధానంలో ప్రశ్నలను విని, వాటికి సమాధానాలను రాస్తారు. పరీక్ష పూర్తయిన తరువాత ల్యాప్‌ట్యాప్‌ను ఇన్విజిలేటర్లు తీసుకుంటారు. ఈ పరీక్షలో చైత్రికకు 424 మార్కులు, సి.పావనికి 391 మార్కులు, దివ్యశ్రీకి 374 మార్కులు, మేక శ్రీధాత్రికి 370 మార్కులు, ఇ.సౌమ్యకు 346 మార్కులు నాగరత్నమ్మకు 310 మార్కులు వచ్చాయి.

వేరుశనగ విత్తనం ధర పెంపు

- క్వింటాకు రూ.850 ఎక్కువ
- రైతులపై రూ.వంద కోట్ల అదనపు భారం

• లోపలి పేజీలో.. •

50 మంది డిఎస్‌పిల బదిలీ

• లోపలి పేజీలో.. •

కేంద్రం కావాలనే స్టీల్‌ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తోంది

- సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

ప్రజాశక్తి- ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖలోని కూర్మన్నపాలెం కూడలి వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న తపన్‌సేన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కావాలనే నిర్వీర్యం చేస్తోందని సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 814వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ కోకో ఒవెన్ విభాగం ప్రతినిధులు, కార్మికులు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన తపన్‌సేన్ వారినుద్దేశించి మాట్లాడారు. ప్రయివేట్ కర్మాగారాల అప్పులను రుణమాఫీ చేస్తున్నారని, స్టీల్‌ప్లాంట్ విషయంలో దీనికి భిన్నంగా కేంద్ర పాలకులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ ఆ పని చేయడం లేదన్నారు. ఉక్కుపై కుట్రపూరిత విధానాలను మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రలను నిశితంగా పరిశీలించి కార్మికులు ఐక్య ఉద్యమాలతో తిప్పికొట్టాలన్నారు. బడా కార్పొరేట్లకు దేశ సంపదను కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతోందని విమర్శించారు. సంఘం జాతీయ కోశాధికారి సాయిబాబు మాట్లాడుతూ ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రాణాలు అర్పించైనా కాపాడుకుంటామన్నారు. చిత్తశుద్ధితో రెండేళ్లుగా పోరాడుతున్న ఉక్కు కార్మికులను అభినందించారు. కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్, ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, కోకో ఒవెన్ విభాగం ప్రతినిధులు టివికె.రాజు, మొహిద్దిన్, కొయ్య ప్రసాద్, ఆనంద్, ఎం.శ్రీనివాసరావు, బంధోపాధ్యాయ, రాజు, ఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

నేడు నీట్ పరీక్ష

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష) ఆదివారం దేశవ్యాప్తంగా జరగనుంది. వైద్య కోర్సుల్లో ముఖ్యంగా ఎంబిబిఎస్/ బిడిఎస్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి పరీక్ష నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ పరీక్షలు నిర్వహిస్తుంది. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మన రాష్ట్రం నుంచి 60 వేలమంది వరకు విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఎంట్రన్స్ పరీక్షల కోసం 490 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఎంట్రన్స్ పరీక్షలను నీట్ సంవత్సరానికి ఒకసారి నిర్వహిస్తారు. జూన్ మొదటి వారంలో పరీక్షా ఫలితాలను నీట్ ప్రకటిస్తుంది. జూన్ రెండో వారంలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

నిబంధనలు

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు అడ్మిట్‌కార్డుతోపాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకెళ్లాలి. అటెంటెన్స్ షీట్‌పై ఫొటో అతికించాలి. అభ్యర్థులు డ్రెస్‌కోడ్ తప్పనిసరిగా పాటించాలి. పొడవు చేతులున్న డ్రెస్సులు, షూలు, నగలు, మెటల్ వస్తువులను పరీక్షా హాలులోకి అనుమతించరు. స్లిప్పర్లు, తక్కువ ఎత్తు ఉన్న శాండిల్స్ మాత్రమే వేసుకోవాలి. పేపర్లు, జామెంట్రీ/పెన్సిల్ బాక్సులు, ప్లాస్టిక్ పౌచులు, కాలిక్యులేటర్లు, స్కేళ్లు, రైటింగ్, ప్యాడ్స్, పెన్‌డ్రైవ్, ఎలక్ట్రానిక్స్, పెన్నులు వంటి వాటిని పరీక్ష కేంద్రానికి అనుమతించరు. వాచ్‌లు, వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్‌లు, బెల్టులు, టోపీలు వంటివి ధరించకూడదు. మొబైల్ ఫోన్లు, బ్లూటూత్, ఇయర్‌ఫోన్లు, పేజర్స్, హెల్త్ బ్యాండ్స్, చేతికి వాచీలు, వాలెట్స్ వంటి కమ్యూనికేషన్ డివైజ్‌లను అనుమతించరు. ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకెళ్లకూడదు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అవసరమైన బాల్ పాయింట్ పెన్నులను పరీక్ష గదిలోనే విద్యార్థులకు ఇస్తారు.

వెస్ట్ మినిస్టర్ అబెలో శనివారం నాడు పట్టాభిషిక్తుడవుతున్న చార్లెస్ - 3

ఆర్భాటంగా చార్లెస్ పట్టాభిషేకం !

లండన్ : బ్రిటన్ రాజు చార్లెస్-3 పట్టాభిషేకం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య శనివారం నాడిక్కడ ఆర్భాటంగా నిర్వహించారు. ఇక్కడి వెస్ట్ మినిస్టర్ అబెలో దాదాపు 70 ఏళ్ల తరువాత జరిగిన ఈ రాచరిక పట్టాభిషేక కార్యక్రమానికి విదేశీ అతిథులు, ప్రజలు పెద్ద సంఖ్యంలో హాజరయ్యారు. గతేడాది సెప్టెంబరులో రాణి ఎలిజబెత్ కన్నుమూసిన తర్వాత అధికారికంగా బాధ్యతలు చేపట్టిన చార్లెస్ ఇప్పుడు వందల ఏళ్లనాటి సాంప్రదాయాల మధ్య రాజ కిరీటాన్ని ధరించి పట్టాభిక్తుడయ్యారు. చార్లెస్ సతీమణి కెమెల్లా కూడా రాణిగా కిరీటం ధరించారు. చట్టాన్ని పరిరక్షిస్తానని, దయ, కరుణలతో, న్యాయంతో పరిపాలన సాగిస్తానని చార్లెస్ ప్రమాణం చేశారు. అనంతరం ఇంగ్లండ్ చర్చికి విధేయుడైన క్రైస్తవునిగా కొనసాగుతానని మరో ప్రమాణం చేశారు. పట్టాభిషేకం ముగియగానే సభలో ప్రార్ధనలు చేశారు. పట్టాభిషేక వేడుకల్లో

మిగతా 7లో

మణిపూర్‌లో చిక్కుకున్నవారి కోసం

హెల్ప్‌లైన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్ రాష్ట్రంలో చిక్కుకున్న ఎపి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్‌తోపాటు కంట్రోల్‌రూమ్‌ను ఢిల్లీలోని ఎపి భవన్‌లో ఏర్పాటుచేసింది. 011-23384016, 011-23387089 హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. విద్యార్థులకు అన్ని రకాల సహాయాలను అందించేందుకు మణిపూర్ ప్రభుత్వంతో పాటు స్థానిక అధికారులతో నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొంది. హెల్ప్‌లైన్ నెంబర్ల ద్వారా ఢిల్లీలోని ఎపి భవన్‌ను సంప్రదించి అవసరమైన సహాయం పొందాలని కోరారు. మణిపూర్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి ఎంఎన్ మైఖేల్ అకోమ్ (8399882392), హోంశాఖ జాయింట్ సెక్రటరీలు రెహనుద్దీన్ చౌదరి (9436034077), పీటర్ సలాం (7005257760), చరణ్‌జిత్ సింగ్ (8794475406), డిప్యూటీ సెక్రటరీ మయెుంగ్‌బామ్ వీటో సింగ్ (8730931414), డిఎస్‌పి ఎస్ రుద్రనారాయణ సింగ్ (7085517602) నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

కేంద్రం 'పేర్లు' పేచీ!

- మా పథకాలకు మీ పేర్లేంటంటూ రాష్ట్రానికి ఆర్థికశాఖ లేఖ
- 8లోగా వివరణ ఇవ్వాలంటూ హుకుం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)లో రాష్ట్రాల వాటా చెల్లింపుల్లో జాప్యం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికుల వేతన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో పాటు నిధుల మంజూరుకు డిజిటలైజేషన్‌తో సహా అనేక ఆంక్షలతో కొర్రీలు పెడుతూ ఇప్పటికే రాష్ట్రాలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా పథకాలకు పేర్లు విషయంలోనూ పేచీలు పెడుతోంది. 'మా పథకాలకు మీ పేర్లు ఏంటి' అంటూ నిలదీస్తోంది. రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ చిత్రం ఉండాలంటూ తెలంగాణలోని మారుమూల ప్రాంతంలో ఓ రేషన్ డీలర్‌పై ఆ మధ్య కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాష్ట్రాల్లో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఏయే పేర్లు పెట్టారో చెప్పాలంటూ రాష్ట్రాల నుంచి వివరాలను ఆరా తీస్తోంది. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ రాష్ట్రాల ఆర్థిక శాఖలకు లేఖలు కూడా రాసింది. అయితే కేంద్ర పథకాలన్నీ కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడవవు. అందులో రాష్ట్రాల సహకారం కూడా ఉంటుంది. కొన్నింటికి రాష్ట్రాలూ నిధులు సమకూర్చాల్సివుంటుంది. ఈ సంగతిని విస్మరించిన కేంద్రం తాము నిధులిచ్చే పథకాలన్నిటికీ రాష్ట్రంలో ఏఏ పేర్లతో అమల్జేస్తున్నారో ఈ నెల 8వ తేదీలోగా వివరణ పంపాలని లేఖలో కోరింది. ఆంధ్రప్రదేశ్‌లో అమలౌతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కొన్నింటికి వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్ఆర్), మరికొన్నింటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి (జగనన్న) పేర్లు పెట్టారంటూ గతంలో వైసిపి తిరుగుబాటు ఎంపీ రఘురామ కృష్ణరాజు, మరికొందరు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

విద్యా, వైద్య రంగాలు, పింఛన్లు, ప్రజా పంపిణీ (పిడిఎస్), ఇళ్ల నిర్మాణం, వ్యవసాయ బీమా వంటివాటికి సంబంధించిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్వీయ పేర్లు పెట్టడంపై కేంద్ర ఆర్థిక శాఖ ప్రధానంగా అభ్యంతరం వెలిబుచ్చుతోంది. గత నెల్లోనే వీటిపై వివరాలు కోరామని, అయితే ఇప్పటివరకు సమాచారం రాలేదని కేంద్ర ఆర్థికశాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్) నుంచి తాజాగా మరో లేఖ రావడం గమనార్హం. ఇప్పటికైనా రాష్ట్రం స్పందించి ఈ నెల 8 లోగా వివరాలు పంపాలని అందులో పేర్కొంది.

మూడేళ్లయినా వేదనాభరితమే!

- ఎల్‌జి పాలిమర్స్ బాధితుల గోడు వినేదెవరు ?
- చెల్లాచెదురైన 350 మంది కాంట్రాక్టు కార్మికులు
- 14 మంది మృతులకుగాను రూ.కోటి చొప్పున 12 మంది కుటుంబాలకే అందజేత
- రూ.10 వేలు పరిహారం అందని బాధితులు 150 మంది

• లోపలి పేజీలో.. •

వేరుశనగ విత్తనం ధర పెంపు

- క్వింటాకు రూ.850 ఎక్కువ
- రైతులపై రూ.వంద కోట్ల అదనపు భారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసే వేరుశనగ విత్తనాల అమ్మకపు ధరను ప్రభుత్వం ఈ తడవ భారీగా పెంచేసింది. రాయలసీమలో రైతులు అత్యధికంగా సాగు చేసే కె-6 రకం విత్తనాల సేల్ ప్రైస్ నిరుటి కంటే క్వింటాలుకు రూ.850 ఎక్కువైంది. మార్కెట్‌లో అంతగా డిమాండ్ లేని కదిరి లేపాక్షి రకం విత్తనాలను ఈ మారు సేకరిస్తున్న సర్కారు దాని అమ్మకం ధరనూ అధికంగానే నిర్ణయించింది. సేల్ ప్రైస్‌ను ప్రభుత్వం అధికంగా నిర్ణయించడం వలన రైతులపై రూ.వంద కోట్ల అదనపు భారం పుడుతోంది. దానికి కొన్ని రెట్ల అదనపు సబ్సిడీ భారాన్ని సర్కారు మోయాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, సబ్సిడీ వేరుశనగ విత్తనాల సేకరణ లక్ష్యాలను గతేడాది కంటే కుదించారు. ముందటేడు నాలుగున్నర లక్షల క్వింటాళ్ల సేకరణకు ప్లాన్ చేయగా, నిరుడు టార్గెట్ మూడున్నర లక్షల క్వింటాళ్లకు తగ్గించారు. అంతకంటే తక్కువ పంపిణీ చేశారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ కలుపుకొని మూడు లక్షల క్వింటాళ్ల సేకరణకు టెండర్లు పిలుస్తున్నారు. వాతావరణ పరిస్థితులు, వేరుశనగ సాగుపై రైతుల అనాసక్తి వలన సేకరణ టార్గెట్‌ను తగ్గించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

కొంత మంది జేబుల్లోకి

ఈ సంవత్సరం వేరుశనగ రైతులకు సర్కారు ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) క్వింటాలుకు రూ.5,850. అంతకంటే తక్కువకే వ్యాపారులు రైతుల నుంచి సేకరించి పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వానికి విత్తనాల నిమిత్తం వాటినే అధిక ధరకు సరఫరా చేస్తున్నారు. ప్రాసెసింగ్, రవాణా, ప్యాకింగ్, లేబులింగ్ వీటన్నింటినీ కలుపుకొని ఎపి సీడ్స్ ఏకంగా క్వింటాలుకు రూ.9,330గా సేల్ ప్రైస్ నిర్ణయించింది. ఎంఎస్‌పి కంటే రూ.3,480 ఎక్కువ. ఈ అదనపు అమౌంట్ వ్యాపారులు, ప్రభుత్వంలో కొంత మంది పెద్దలు, అధికారుల జేబుల్లోకి వెళుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి.

అంత ఎక్కువా?

నిర్ణయించిన సేల్ ప్రైస్ రూ.9,330లో ప్రభుత్వ రాయితీ రూ.3,720 (40 శాతం). అది పోను రైతులు రూ.5,580కి కొనుగోలు చేయాలి. నిరుడు సేల్ ప్రైస్ రూ.8,480 కాగా సబ్సిడీ రూ.3,367, రైతులు నికరంగా పెట్టుకున్నది రూ.5,580. నిరుటి కంటే ఈ సారి రైతు క్వింటాలుపై రూ.463 అదనంగా భరించాలి. ప్రభుత్వం భరించే అదనపు సబ్సిడీ రూ.353. సేకరించే మూడు లక్షల క్వింటాళ్లకు లెక్కేస్తే మైండ్ బ్లాంక్ అవుతుంది. లెక్కలు కె-6 రకం మట్టుకే. ఈ మారు వెరైటీకొక సేల్ ప్రైస్ నిర్ణయించారు. కదిరి లేపాక్షి, నారాయణి రకాలను సేకరిస్తున్నారు. వాటిల్లోనూ ఇలాంటి మతలబే చేశారని ఆరోపణలొస్తున్నాయి.

'రైతు నుంచి రైతు' కాన్సెప్టుకు చెల్లు

రెండేళ్ల క్రితం వరకు సబ్సిడీ విత్తనాలను రైతుల నుంచి సేకరించి రైతుకు సబ్సిడీపై అందించారు. రైతులకు గిట్టుబాటు ధర, తిరిగి పంట వేసుకోడానికి సబ్సిడీపై మేలు రకం విత్తనం అనే విధానం అమలు చేశారు. మన విత్తన గ్రామాలు, పల్లె దీపం వంటి ప్రోగ్రాముల కింద వ్యవసాయశాఖ ద్వారా విత్తనం సేకరించి, ఎపి సీడ్స్ ద్వారా రైతులకు పంపిణీ చేశారు. గతేడాది నుంచి ఈ కాన్సెప్టును పక్కనపడేశారు. కంపెనీల నుంచి టెండర్ల ద్వారా సేకరిస్తున్నారు. ఇక్కడ రైతులు రెండు విధాలా నష్టపోతున్నారు. ఒక వైపు పంటకు ధర రావట్లేదు. ఇంకో వైపు విత్తనా ల ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి.

అమ్మకం ధర (క్వింటా రూ.)

సంవత్సరం	అమ్మకం ధర
2020	7,850
2021	8,680
2022	8,480
2023	9,330

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

రైతులకు న్యాయం చేయాల్సిందే : చంద్రబాబు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని 48 గంటల్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి పంట నీట మునిగినందున రైతులకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నామని, ప్రభుత్వం స్పందించకపోతే పోరాటానికి సిద్ధం అవ్వాలని రైతులకు సూచించారు. అరెస్టులు చేసినా వెనక్కి తగ్గొద్దన్నారు. ఎన్ని స్టేషన్లలో పెడతారో చూద్దామని తెలిపారు. రైతులు ఖరీఫ్‌లోనూ నష్టపోయారని, అకాల వర్షాలకు రబీలోనూ మళ్లీ అదే పరిస్థితి నెలకొందని తెలిపారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో అప్రమత్తం కావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌలు రైతుల్లో దేశంలో మన రాష్ట్రం రెండో స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో కౌలు రైతులు పూర్తిగా నష్టపోయామని వివరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు రైతుల కోసం పోరుబాట ప్రకటించానని తెలిపారు. అనంతరం కాటకోటేశ్వరం గ్రామానికి చెందిన పంట నష్టపోయిన రైతులు పుల్లూరి నాగేశ్వరరావు, ఉల్లి కిట్టయ్యకు ఒక్కొక్కరికీ రూ.25 వేల చొప్పున చంద్రబాబు అందించారు. ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, కెఎస్.జవహర్, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్, టిడిపి పట్టణాధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాటకోటేశ్వరంలో మాట్లాడుతున్న చంద్రబాబు

రైతు బలవన్మరణం

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

వెంకటేశ్వర్లు ఫైల్

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... కంభంపాడు గ్రామానికి చెందిన కాకర్ల వెంకటేశ్వర్లు (55) తనకున్న ఆరు ఎకరాలకుతోడు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని మొత్తం పది ఎకరాల్లో మిర్చి, పత్తి పంటలు సాగు చేస్తున్నారు. గత మూడేళ్లుగా వ్యవసాయంలో వస్తున్న నష్టాలతో సుమారు రూ.20 లక్షలకుపైగా అప్పులయ్యాయి. చేసిన అప్పులు తీర్చే మార్గంలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే శనివారం ఉదయం పొలానికి వెళ్లాడు. పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. వెంకటేశ్వర్లుకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పిడుపాటుకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి-పొదలకూరు, - జగ్గయ్యపేట

పిడుగుపాటుకు శనివారం ఇద్దరు మరణించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం కె అగ్రహారం గ్రామానికి చెందిన రైతు చింతలచెరువు కోటయ్య (55) తన పొలంలోని మొక్కజొన్న పంటను పరిశీలించేందుకు వెళ్లారు. వర్షం పడుతుండటంతో పొలంలోనే చెట్టు వద్దకు వెళ్లారు. ఆ సమయంలో చెట్టుపై పిడుగుపడటంతో కోటయ్య అక్కడికక్కడే మరణించారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం నావూరు గ్రామానికి చెందిన అబ్బూరి రమేష్ ..తన పశువులను మేపుతుండగా ఒక్కసారిగా అతనికి సమీపంలో పిడుగుపడింది. దీంతో రమేష్ అక్కడికక్కడే మరణించారు.

విజిలెన్స్ తనిఖీలు చేయొచ్చు : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలకు పాల్పడే సంస్థలు, కంపెనీల్లో రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు తనఖీలు నిర్వహించవచ్చునని హైకోర్టు తీర్పు చెప్పింది. కర్నూలులోని సుధాకర్ ట్రేడర్స్ మేనేజిమెంట్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. అయితే విజిలెన్స్ పంపిన అలర్ట్ నోట్ మేరకు సుధాకర్ ట్రేడర్స్‌ను వాణిజ్య పన్నులశాఖ డిప్యూటీ కమిషనరు ఇచ్చిన నోటీసును రద్దు చేసింది. జిఎస్‌టి చట్ట ప్రకారం చీఫ్ కమిషనరు లేదా ఆయన అథరైజేషన్ పొందిన అధికారికి మాత్రమే నోటీసులు ఇచ్చే అధికారం ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు చట్ట ప్రకారం వారు చేయొచ్చునని చెప్పింది. విజిలెన్స్ నివేదిక ప్రకారం సంబంధిత అధికారి మాత్రమే నోటీసు ఇవ్వాలని తీర్పులో పేర్కొంది.

సత్తా చాటిన మన్యం విద్యార్థులు

- 57 పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత
- జిల్లా ఏర్పడిన తొలి ఏడాదిలోనే విద్యాశాఖ అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచి జిల్లాకు పేరు తెచ్చారు. 87.47 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచి చరిత్రకెక్కారు. జిల్లా ఏర్పడిన 13 నెలలకే ఇంతటి విజయాన్ని ఒడిసిపట్టడానికి కారకులైన కలెక్టర్ నిషాంత్‌కుమార్‌తోపాటు జిల్లా విద్యాశాఖకు చెందిన అధికారుల కృషికి జిల్లా వాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నుంచి 10,689 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా, 9,350 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 4518 మంది బాలురు, 4832 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాలో 57 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రధానంగా ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ అధికారుల కృషి ఫలితంగానే మన్యం జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. రాత్రీపగలు అన్న తేడా లేకుండా అనునిత్యం కృషి చేశారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులు బాగా చదివేలా బోధించారు. రోజువారీ పరీక్షలు ఉత్తీర్ణత మెరుగుదలకు దోహదపడ్డాయి. ఇటీవల పాఠశాల ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అకారణంగా డిఇఒను, ఎంఇఒను, పలువురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని, మన్యం జిల్లా సాధించిన ఫలితాలతోనైనా ఉన్నతాధికారులు కళ్లు తెరచి, వారి కృషిని గుర్తించి సస్పెన్షన్‌ను ఎత్తేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు డిమాండ్ చేశారు.

జూన్ 2 నుంచి సప్లిమెంటరీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి సప్లిమెంటరీ ఫలితాలను జూన్ 2 నుంచి 10 వరకు నిర్వహిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. విద్యార్థులు మే 7 నుంచి 17 వరకు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. విద్యార్థులు ఙఙఙ.ఎంవ.ఖజూ.స్త్రీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. సప్లిమెంటరీ ఫలితాలను కూడా త్వరగా విడుదల చేసి రెగ్యులర్ విద్యార్థులతోపాటు చదువుకునే అవకాశం కల్పిస్తామన్నారు. రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సబ్జెక్టు రూ.500, రివెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ.1000 చొప్పున చెల్లించాలని తెలిపారు. www.cfms.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 13వ తేదీలోపు నగదు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్, డైరెక్టర్ పార్వతీ, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి, విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు మువ్వా రామలింగం, కెజిబివి కార్యదర్శి మధుసూదనరావు, సమగ్ర శిక్షా ఎఎస్‌పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ అభినందనలు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

పదో తరగతి ఫలితాల్లో పార్వతీపురం మన్యం మొదటి స్థానం సాధించడం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్-ఎస్.ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పది ఫలితాలను ఉద్దేశించి మాట్లాడారు. 87.4 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, కానీ ఆ జిల్లా ఉపాధ్యాయులు విద్యార్థులకు సరిగ్గా చదువు చెప్పడం లేదనే కారణంతో జిల్లా విద్యాశాఖాధికారిని, అధికారులను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, అధికారుల సమిష్టి కృషితో ఈ విజయం సాధించారని తెలిపారు. అందరూ సమన్వయంతో పని చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందనేది వాస్తవమని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు సరిగ్గా బోధించడంలేదని చెబుతూ సమాజంలో చులకన భావన ఏర్పర్చడం వల్ల ప్రభుత్వ విద్యా రంగానికి నష్టమనే విషయాన్ని ప్రభుత్వం, విద్యాశాఖాధికారులు గమనించాలని సూచించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులను కించపర్చకుండా ప్రోత్సాహం అందించాలన్నారు. కొద్ది రోజుల క్రితం సస్పెండ్ చేసిన పార్వతీపురం డిఇఒతో పాటు అధికారులు, ఉపాధ్యాయులకు వెంటనే పోస్టింగ్‌లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.మురళీమోహన్, రెడ్డి మోహనరావు పాల్గొన్నారు.

సత్తా చాటిన అంధ విద్యార్థులకు బొత్స అభినందనలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి ఫలితాల్లో మెరిసిన అంధ విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు. అంధ విద్యార్థులైనా కంప్యూటర్ ద్వారా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించడం అందరికీ ఆదర్శనీయమని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలిసారి డిజిటల్ విధానంలో పరీక్షలు రాయించి విజయం సాధించామని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ అన్నారు. రాబోయే తరానికి ఈ విద్యార్థులు స్ఫూర్తిదాయకమని కమిషనరు ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. పిల్లల్లోని శక్తిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తే స్వశక్తితో ఉన్నత ఆశయాలను అందుకుంటారని సమగ్ర శిక్షా డైరెక్టరు బి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

10 నుంచి మోడల్ స్కూల్‌కు దరఖాస్తులు

- పాఠశాల విద్య కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోడల్ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరం ప్రవేశాల కోసం విద్యార్థులు ఈ నెల 10 నుంచి దరఖాస్తు చేసుకోవాలని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. www.cse.ap.gov.in/apms.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూన్ 11వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని మోడల్ (164) స్కూళ్లలో ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రకటించారు. ఆబ్జెక్టివ్ టైపులో ఉన్న ప్రవేశపరీక్షలో ఒసి, బిసి అభ్యర్థులు 35 మార్కులు, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు 30 మార్కులు సాధించాలని వివరించారు. ఒసి, బిసి అభ్యర్థులు 2011 సెప్టెంబరు 1 నుంచి 2013 ఆగస్టు 31 మధ్య, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు 2009 సెప్టెంబరు 1 నుంచి 2013 ఆగస్టు 1 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. మే 9 నుంచి 25 లోపు ఫీజు చెల్లించొచ్చన్నారు.

టెన్త్‌లో పలువురికి 597 మార్కులు

ప్రజాశక్తి- యంత్రాంగం

కష్టపడితే ఫలితం అదే దక్కుతుందని నిరూపించారు పలువురు పదో తరగతి విద్యార్థులు. 600 మార్కులకుగానూ 597 మార్కులు సాధించారు. వారిలో ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామానికి చెందిన సూరపురెడ్డి తన్విత, దర్శికి చెందిన ఒరుగంటి అజయ్ జస్వంత్‌కుమార్, బాపట్లకు చెందిన యం.జాహ్నవి, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాలకు విద్యార్థిని ప్రియంవద ఉన్నారు. ఏలూరులోని విద్యానగర్‌లోని శ్రీ చైతన్యలో తన్విత చదివారు. తపోదీక్షతో ప్రణాళికాబద్ధంగా చదివి అనుకున్నది సాధించానని ఆమె పేర్కొన్నారు. దరిశిలోని కిజిజి పాఠశాలలో జస్వంత్‌కుమార్ చదివారు. ఆయనను డిఇఒ రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

తన్విత

జస్వంత్‌కుమార్

జాహ్నవి

బాపట్లలోని శ్రీ చైతన్యలో జాహ్నవి చదివారు. వైఎస్ఆర్ జిల్లా కడప నగరంలోని వికాస్ హైస్కూల్‌కు చెందిన బాజంత్రి లక్ష్మీచేతన, ఏలూరుకు చెందిన కాకరాల బ్లెస్సి సాత్విక, విజయవాడ జోన్‌లోని శ్రీ చైతన్య విద్యా సంస్థలో చదువుతున్న పి.తేజశ్వంత్ 596 మార్కులు సాధించారు.

సుహాసిని

కామేశ్వరి

ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్యాపిలి, ఓబుళదేవరచెరువు

పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని ఇద్దరు విద్యార్థినులు శనివారం బలవన్మరణానికి పాల్పడ్డారు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామానికి చెందిన విద్యార్థిని వేల్పుల కామేశ్వరి...ప్యాపిలి కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదువుతూ పదో తరగతి పరీక్ష రాశారు. మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం నవాబ్‌కోట గ్రామానికి చెందిన వలిపి సుహాసిని(15) కొండకమర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతోంది. ఓ సబ్జెక్టు ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

50 మంది డిఎస్‌పిల బదిలీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

50 మంది డిఎస్‌పిలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శనివారం నాడు డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని డిజిపి ఆదేశాలు జారీ చేశారు. వెయిటింగ్‌లో వున్న 24 మంది డిఎస్‌పిలకు వేర్వేరు ప్రాంతాల్లో పోస్టింగులు ఇచ్చారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోరిన విధంగా ఒంగోలు డిఎస్‌పిగా చేరిన రెండు రోజులకే అశోక్‌వర్ధన్‌ను మళ్లీ బదిలీ చేసి దర్శి డిఎస్‌పిగా నియమించారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కోరుకున్న హరినాథ్‌రెడ్డిని అనంతపురం డిటిసికి వేసి ఒంగోలుకు నారాయణస్వామి రెడ్డిని డిఎస్‌పిగా నియమించారు.

బదిలీ అయిన వారి వివరాలు ఇలా..

వ.నెం	డిఎస్‌పిపేరు	ప్రస్తుతం వున్న స్థానం	బదిలీ అయిన స్థానం
1	ఎంఅంబికాప్రసాద్	రామచంద్రాపురం	అమలాపురం
2	టిఎస్‌ఆర్‌కె ప్రసాద్	ఎసిబి	రామచంద్రాపురం
3	ఎం కిశోర్‌కుమార్	మార్కాపురం	తూర్పు రాజమండ్రి
4	కె హనుమంతరావు	పోలవరం	పశ్చిమవిజయవాడ ఎసిపి
5	బి ఉమామహేశ్వర రెడ్డి	జమ్మలమడుగు	పశ్చిమ గుంటూరు
6	కె సత్యానందం	వెయిటింగ్	పత్తికొండ
7	ఎ శ్రీనివాసులు	పత్తికొండ	పోలవరం
8	ఎన్ నాగరాజు	ఎసిబి	జమ్మలమడుగు
9	ఆర్ గోవిందరావు	నార్త్ కోస్టల్	సెక్యూరిటీవిజయనగరం
10	ఎన్ కాళిదాసు	విజయనగరం	నార్త్ కోస్టల్ సెక్యూరిటీ
11	టి శ్రీనివాసులు	పిటిసి	ధర్మవరం
12	ఇ శ్రీనివాసులు	వెయిటింగ్	ఏలూరు టౌన్
13	సి శరత్‌రాజ్‌కుమార్	విశాఖట్రాఫిక్ఎసిపి 2	తాడేపల్లిగూడెం
14	జి శివ భాస్కర్‌రెడ్డి	రాజంపేట	కుప్పం
15	బి జనార్ధన్‌రావు	ఎసిపి విజయవాడ వెస్ట్	తెనాలి
16	పి శ్రీధర్	వెయిటింగ్	బొబ్బిలి
17	కెవి మహేశ్	వెయిటింగ్	నర్సారావు పేట
18	ఎన్ భాస్కర్‌రెడ్డి	రాజంపేట	తిరుమల
19	జె శివనారాయణ స్వామి	ఎసిబి	ఆదోని
20	వి గిరిధర్ బొబ్బిలి	తిరుపతి	ఎస్‌బి
21	ఆర్ రామరాజు	వెయిటింగ్	కనిగిరి
22	బి మోహన్‌రావు	ఇంటెలిజెన్స్	విశాఖ రైల్వేస్
23	టి అశోక్‌వర్ధన్	ఒంగోలు	దర్శి
24	వినారాయణస్వామిరెడ్డి	దర్శి	ఒంగోలు
25	టి వెంకటేశ్వర్లు	సిఐడి	బాపట్ల
26	ఎం జాన్ మనోహర్	వెయిటింగ్	విశాఖ ట్రాఫిక్ ఎసిపి 1
27	జి రాజీవ్‌కుమార్ కృష్ణా	దిశ	విశాఖ ట్రాఫిక్ ఎసిపి 2
28	సిహెచ్ శ్రీనివాసరావు	విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్	దిశ ఒంగోలు
29	ఎం బాలసుందర్‌రావు	ఇంటెలిజెన్స్	గుంటూరు ట్రాఫిక్
30	టి మోహన్‌రావు	వెయిటింగ్	కోనసీమ ఎస్‌సిఎస్‌టి సెల్
31	డి విశ్వనాథ్	వెయిటింగ్	ట్రాఫిక్ విజయనగరం
32	బి వేణుగోపాల్	వెయిటింగ్	దిశ ఎఎస్‌ఆర్ జిల్లా
33	కె స్రవంతి రాయ్	వెయిటింగ్	సిసిఎస్‌ఎన్‌టిఆర్ కమిషనరేట్
34	ఎ జెస్సీ ప్రశాంతి	వెయిటింగ్	ఎస్‌బిఎన్‌టిఆర్ కమిషనరేట్
35	ఎ సుభాష్	వెయిటింగ్	ఎస్‌బి గుంటూరు
36	యు నాగరాజు	వెయిటింగ్	ఎస్‌బి గుంటూరు
37	బిఎంజయరాంప్రసాద్	వెయిటింగ్	దిశ కాకినాడ
38	జెవి సంతోష్	వెయిటింగ్	ఎస్‌బి నంద్యాల
39	జి ఎల్లా సాగర్	వెయిటింగ్	ఎపిఎస్‌పి విశాఖ
40	వై హరినాథ్‌రెడ్డి	వెయిటింగ్	అనంతపురం పిటిసి
41	వి శ్రీపాదరావు	వెయిటింగ్	ఇంటెలిజెన్స్
42	ఎస్ రమాకాంత్	వెయిటింగ్	దిశ కడప
43	జె శ్రీనివాసులు	వెయిటింగ్	ఒంగోలు పిటిసి
44	కెవిఎన్‌వి ప్రసాద్	వెయిటింగ్	దిశ పుట్టపర్తి
45	ఎం రాజారావు	వెయిటింగ్	పిటిసి తిరుపతి
46	కెసిహెచ్ రామారావు	వెయిటింగ్	దిశ గుంటూరు
47	కె నాగేశ్వరరావు	వెయిటింగ్	దిశ బాపట్ల
48	బివి రమణకుమార్	వెయిటింగ్	ఎపిఎస్‌పి కర్నూలు
49	సుధాకర్‌రెడ్డి	ఎస్‌బి తిరుపతి	దిశ కర్నూలు
50	ఎన్ మురళీకృష్ణ	ఎపిఎస్‌పి విశాఖ	బెటాలియన్ అనంతపురం

కేంద్రం కుట్రతోనే నష్టాల్లోకి ఆర్‌ఐఎన్‌ఎల్

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ఎంపిలను కలుస్తాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్) నష్టాల్లోకి వెళ్లడం వెనుక కేంద్ర ప్రభుత్వం కుట్ర వుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకపోగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. 810 రోజులుగా ఉద్యమం కొనసాగుతున్నా మోడీ ఏమాత్రం స్పందించడం లేదని పేర్కొన్నారు. గతేడాది రూ.913 కోట్ల లాభాలు వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంటుకు 2022-23లో రూ.3,049 కోట్ల నష్టం ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఈ నష్టాల వెనుక కేంద్రం కుట్ర వుందని విమర్శించారు. ఈ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు పార్లమెంటు సభ్యులందరినీ కలవనున్నామన్నారు.

అమరరాజా ఫ్యాక్టరీ తరలిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని రామకృష్ణ మరో ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కక్షసాధింపు చర్యల వల్ల అమరరాజా ఫ్యాక్టరీ రూ.9500 కోట్ల పెట్టుబడిని తెలంగాణాకు మళ్లించిందని తెలిపారు.

వర్షం వచ్చి తడిస్తే నేనేం చేయను

- రైతులపై మంత్రి కారుమూరి అసహనం

ప్రజాశక్తి - తణుకు రూరల్

అకాల వర్షాలు.. తడిచి ముద్దయిన ధాన్యం.. ఆపై మొలకలు.. ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్న రైతులకు అండగా నిలిచి ధైర్యం చెప్పాల్సిన రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి వారిపైనే నోరుపారేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరులోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి మంత్రి, తణుకు ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తిరిగి వెళ్తున్న క్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వర్షానికి ధాన్యం తడిచి మొలకెత్తుతున్నాయని, తమను ఆదుకునే నాధుడే కరువయ్యారని తమ బాధలను చెప్పుకుంటుండగా మంత్రి తీవ్ర అసహనానికి గురయ్యారు. 'వర్షం వచ్చి ధాన్యం తడిచిపోతే నేనేమి చేయగలను.. ఎర్రి..' అంటూ దూషణపర్వానికి దిగి అక్కడి నుంచి నిష్క్రమించడంతో రైతులు కంగుతిన్నారు. తమ కష్టం కూడా వినలేని స్థితిలో మంత్రి ఉన్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

చేయి చేసుకున్న ఇన్‌స్పెక్టరు

- జిల్లా జడ్జి రిపోర్టును పిల్‌గా పరిగణన

ప్రజాశక్తి-అమరావతి

ఓ వ్యక్తి నిర్బంధ వ్యవహారంపై నివేదిక ఇచ్చేందుకు వెళ్లిన అడ్వకేట్ కమిషనర్‌ను, ఆయన వెంట వెళ్లిన కోర్టు సిబ్బందిని హిందూపురం వన్ టౌన్ ఇన్‌స్పెక్టరు ఇస్మాయిల్ కొట్టిన ఘటనపై అనంతపురం జిల్లా జడ్జి ఇచ్చిన నివేదికను హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. ఈ పిల్‌ను సోమవారం చీఫ్ జస్టిస్ పికె మిశ్రా బెంచ్ విచారణ చేయనుంది. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డిజిపి, అనంతపురం రేంజ్ డిఐజి, జిల్లా ఎస్‌పి, ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ తదితరులను ప్రతివాదులుగా చేసింది.గిరీష్ అనే వ్యక్తిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారనే అభియోగాలపై నివేదిక ఇవ్వాలని హిందూపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, న్యాయవాది ఉదయ్‌సింహారెడ్డిని అడ్వకేట్ కమిషనరుగా నియమించింది. గతేడాది అక్టోబరు 21న ఉదయ్ సింహారెడ్డి హిందూపురం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు సిబ్బంది, ఇతరులతో కలిపి వెళ్లారు. గిరీష్‌ను పోలీసులు కొట్టినట్లు కమిషన్ గుర్తించింది. ఆయన్ను కోర్టులో హాజరుపర్చేందుకు అనుమతి కోరితే ఇన్‌స్పెక్టరు నిరాకరించారు. అంతేకాకుండా ఇన్‌స్పెక్టరు ఇస్మాయిల్ వారిపై చేయిచేసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా జడ్జి హైకోర్టుకు పంపిన నివేదికను పిటిషన్‌గా పరిగణించింది.

మూడేళ్లయినా వేదనాభరితమే!

- ఎల్‌జి పాలిమర్స్ బాధితుల గోడు వినేదెవరు ?
- చెల్లాచెదురైన 350 మంది కాంట్రాక్టు కార్మికులు
- 14 మంది మృతులకుగాను రూ.కోటి చొప్పున 12 మందికే అందజేత
- రూ.10 వేలు పరిహారం అందని బాధితులు 150 మంది

ఎల్‌జి పాలిమర్స్ నుంచి లీకవుతున్న స్టైరీన్ విషవాయువు (ఫైల్ ఫొటో), బాధితులను ఆసుపత్రికి మోసుకెళ్తున్న స్థానికులు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

2020 మే 7... విశాఖ నగరంలోని వెంకటాపురం ప్రజలకు ఓ కాళరాత్రి. ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యం నిర్లక్ష్యం ఫలితంగా కంపెనీ నుంచి వెలువడ్డ స్టైరీన్ విషవాయువు పీల్చి అదే రోజు 12 మంది మృత్యువాత పడ్డారు. వారం తిరక్క ముందే మరో ఇద్దరు మృతి చెందారు. వందలాది మంది ఆస్పత్రి పాలయ్యారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వేలాది మంది ఇళ్లు విడిచి వెళ్లిపోయారు. సుమారు పది వేల మందిపై ఈ ఘటన ప్రభావం పడింది. దేశంలోనే సంచలమైంది. ఈ విషాద ఘటనకు నేటితో మూడేళ్లు పూర్తైంది. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. బాధితులకు అండగా ఉంటామని తెలిపింది. భారీ నష్టపరిహారం ప్రకటించింది. కానీ ఘటన జరిగి ఆదివారంతో మూడేళ్లయినా పరిహారం మాత్రం పూర్తి స్థాయిలో అందలేదు. ప్రమాదం కారణంగా సర్వం కోల్పోయిన తమను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ జిల్లా గోపాలపట్నం, ఆర్.వెంకటాపురం గ్రామ ప్రజల జీవనం నేటికీ వేదనాభరితంగానే కొనసాగుతోంది. దగ్గు, ఒంటిపై దద్దుర్లు, కళ్లల్లో మంటలు, శ్వాసలో ఇబ్బందులు, కిడ్నీ సమస్యలు, తలనొప్పి, జ్వరాలతో నిత్యం ఇక్కడ జనం అల్లాడుతూనే ఉన్నారు. వైసిపి ప్రభుత్వం ఈ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున 12 మందికి అందజేసింది. ఘటన జరిగిన రోజు మృతి చెందిన వారికే ఈ డబ్బులు అందాయి. వారం రోజుల వ్యవధిలో మృత్యువాత పడ్డ మరో ఇద్దరికి మాత్రం నేటికీ పరిహారం అందలేదు. ఎల్‌జి పాలిమర్స్‌లో సంవత్సరాల తరబడి పనిచేసిన 350 మంది కాంట్రాక్టు కార్మికులు నాటి నుంచీ చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెల్లాచెదురైపోయారు.

వీరికి ఎలాంటి పరిహారమూ యాజమాన్యం తరపున అందలేదు. పర్మినెంట్ కార్మికుల్లోని కొద్దిమందికి మాత్రమే ఎల్‌జి పాలిమర్స్ యాజమాన్యం బెనిఫిట్స్ ఇచ్చి కాంట్రాక్టు కార్మికులను గాలికొదిలేసింది.

కమిటీల నివేదికలు పట్టని వైనం

మనుషులతో సహా మూగజీవాలు, పక్షులు పెద్ద సంఖ్యలో మృతి చెందిన ఈ దుర్ఘటన అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచింది. వేలాది మంది అస్వస్థతకు గురికాగా, వందల సంఖ్యలో బాధితులు నేటికీ ఉన్నారు. ప్రభుత్వం తరపున మూడు కమిటీలు, ఒక హైపవర్ కమిటీ, నిపుణుల కమిటీ, రాష్ట్ర స్థాయిలో మరో కమిటీ కూడా ఇక్కడి పరిస్థితులపై నివేదికలు అందజేశాయి. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదాన్ని గుర్తించాక కూడా గ్రామస్తులను అప్రమత్తం చేయలేదని తేలింది. మానవ హక్కుల సంఘం (హెచ్‌ఆర్‌ఎఫ్) ఈ చర్యను తీవ్రంగా తప్పుపట్టింది. ప్రమాదానికి కారణమైన 11 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం పరిశ్రమను సీజ్ చేసింది. బాధితులను మాత్రం పట్టించుకోలేదు.

హామీలు మరచిన ప్రభుత్వం

వెంకటాపురంలో ఇప్పటికీ స్టైరీన్ వాసన వదిలిపోవడం లేదని గ్రామానికి చెందిన అప్పారావు, నవీన్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. గ్రామంలో చెట్లు, గోడలు, ఇళ్లలోపల కూడా ఆనాటి దుర్ఘటన రోజు వచ్చిన స్టైరీన్ వాసన అప్పుడప్పుడూ వస్తోందని చెప్పారు. పదేళ్లకుపైగానే వెంకటాపురం వాసులను అనారోగ్య సమస్యలు, ఇతరత్రా వ్యాధులు వెంటాడే అవకాశం ఉన్నందున సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేసి ప్రభుత్వం తరపున ఉచిత వైద్యం అందించనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2020లో హామీ ఇచ్చారు. మంత్రులూ, ఎమ్మెల్యేలు, వైసిపి నేతలూ ఇదే చెబుతూ వచ్చారు. ఆచరణలో పునాదిరాయి కూడా పడలేదు. స్టైరీన్ గ్యాస్‌ను పీల్చి ఆస్పత్రిపాలైన వారిలో ఇంకా 150 మందికి రూ.10 వేల పరిహారం అందనే లేదు.



బోల్తా పడిన టూరిస్ట్ బస్సు

నల్లమల ఘాట్ రోడ్‌లో బస్సు బోల్తా

- 26 మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్‌లో ప్రైవేటు బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. 26 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. భద్రాద్రి కొత్తగూడెం చంద్రుకొండ మండలం మద్దునూరు గ్రామానికి చెందిన 26 మంది ఓ ప్రైవేటు టూరిస్ట్ బస్సులో శనివారం శ్రీశైలానికి బయలుదేరారు. శ్రీశైలం ఘాట్‌రోడ్డులోని చిన్నారుట్ల మలుపు వద్ద అదుపుతప్పి బస్సు బోల్తాపడింది. దీంతో ప్రయాణీకులుందరూ తీవ్రంగా గాయపడ్డారు. పలువురికి నడుము, కాళ్లు, చేతులు విరిగాయి. 17 మందిని సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు, తొమ్మిది మందిని శ్రీశైలం దేవస్థానం వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులకు స్థానిక సిఐ దివాకర్‌రెడ్డి, ఎఇఒ పనిదర ప్రసాద్, సున్నిపెంట తహశీల్దార్ రాజేందర్‌సింగ్ సహాయసకారాలు అందించారు.

ఫోన్ ఇఎంఐ వివాదంతో స్నేహితుడిని చంపిన యువకుడు

ప్రజాశక్తి-పెరవలి (తూర్పుగోదావరి)

ఫోన్ ఇఎంఐ విషయంలో చెలరేగిన వివాదంలో స్నేహితుడిని ఓ యువకుడు కడతేర్చాడు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. నడిపల్లికోట గ్రామానికి చెందిన సురేంద్ర తన స్నేహితుడైన పవన్‌కల్యాణ్‌కు వ్యక్తిగత పూచీపై ఐఎంఐ పద్ధతిలో సెల్‌ఫోన్ ఇప్పించాడు. పవన్ కల్యాణ్ ప్రతినెల వాయిదాలు చెల్లించకపోవడంతో సురేంద్ర తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయంపై మాట్లాడేందుకు ఈ నెల మూడున పవన్ కల్యాణ్ ఇంటికి సురేంద్ర వెళ్లాడు. వాయిదాలు సక్రమంగా చెల్లించాలని, నన్ను ఇబ్బంది పెట్టవద్దూ అని సురేంద్ర కోరాడు. మాటమాటా పెరిగి ఇరువురు గొడవపడ్డారు. ఇనుప రాడ్‌తో పవన్ కల్యాణ్ దాడిచేయడంతో సురేంద్ర అక్కడికక్కడే మరణించారు. మృతదేహాన్ని తన రేకులషెడ్డులోనే పవన్ పూడ్చిపెట్టాడు. మృతదేహం కుళ్లిపోయి వాసన రావడంతో స్థానికులకు అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి శుక్రవారం పోలీసులు చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

భూములను పరిశీలిస్తున్న హైకోర్టు అడ్వకేట్ కమిటీ సభ్యులు

ముదపాకలో హైకోర్టు బృందం

- వివాదస్పద భూముల పరిశీలన
- జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ సహా 12 మందికి నోటీసులు?

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖపట్నం)

వివాదాస్పద ముదపాక భూములను హైకోర్టు అడ్వకేట్ కమిటీ శనివారం పరిశీలించింది. భూములు కోల్పోయిన 23 మంది రైతులు తమకు న్యాయం చేయాలంటూ గతంలో హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సంబంధిత భూములపై రైతులు వేసిన కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ పిటిషన్ మేరకు అడ్వకేట్ లక్ష్మీనారాయణతో కూడిన బృందం పరిశీలించింది. పేదలకు ఇళ్ల నిర్మాణం పేరిట ముదపాకలోని సర్వే నంబరు 1లో 10.25 ఎకరాలు, సర్వే నంబర్ 76లో 27.66 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల నుంచి ప్రభుత్వం తీసుకుంది. ఎకరానికి 900 గజాల భూమిని బదులుగా ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చి ఆ తర్వాత మాట దాటవేసింది. పైపెచ్చు జగనన్న కాలనీ పనులు సాగిస్తోంది. ఈ క్రమంలో తమకు ఇస్తామన్న భూమిని ప్రభుత్వం ఇవ్వలేదని రైతులు కోర్టుకు వెళ్లారు. రైతులు ఇచ్చిన భూమిలో పనులు చేయవద్దని కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం పనులు కొనసాగిస్తుండటంతో రైతులు మళ్లీ కోర్టుకు వెళ్లారు. కోర్టు అడ్వకేట్ కమిషనర్‌ను నియమించింది. ఈ క్రమంలోనే అడ్వకేట్ బృందం భూములను పరిశీలించింది. కోర్టు ధిక్కరణకు పాల్పడిన జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒ సహా 12 మంది అధికారులకు నోటీసులు కూడా ఇచ్చినట్లు సమాచారం.

మద్దతు ధరకు పసుపు కొనాల్సిందే

- 8న ఆర్‌బికెలు, 15న మండల కేంద్రాల్లో ఆందోళనలు

ప్రజాశక్తి-గుంటూరు

గిట్టుబాటు ధర లభించక రాష్ట్రంలోని పసుపు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పసుపు రైతుల రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.సాంబశివరావు, ఎం.సాంబిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6850లకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మద్దతు ధరకు పసుపు కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 8న అన్ని రైతు భరోసా కేంద్రాల్లో వినతులు ఇవ్వనున్నామని, మే 15న అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టనున్నామని తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర బహిరంగ మార్కెట్‌లో అమలు కావట్లేదని, క్వింటాలు రూ.4 వేలకే కొంటున్నారని తెలిపారు. వర్షానికి పంట తడిచి కళ్లాల్లో ఉందని, తడిసిన పసుపునకు ఎరుపు రంగు వచ్చి ధర పడిపోయిందని, దీంతో పసుపు రైతులు కుదేలవుతున్నారని పేర్కొన్నారు. ఖర్చులు విపరీతంగా పెరిగాయని, ఎకరాకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. రైతులు ఎకరాకు రూ.70 వేల నుండి రూ.లక్ష వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం క్వింటాలు రూ.6850లకు కొనుగోలు చేయాలని, తడిసిన పసుపును కూడా కొనాలని డిమాండ్ చేశారు. 8, 15 తేదీల్లో జరిగే ఆందోళనల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చర్మకారుడి సమస్యలు తెలుసుకుంటున్న లోకేష్

చర్మకారులకు రుణాలు

- యువగళం యాత్రలో లోకేష్ హామీ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేద చర్మకారులకు రాయితీ రుణాలు అందిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హామీ ఇచ్చారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కర్నూలు నగరంలో సాగింది. పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలంలోని రేడియో స్టేషన్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర బళ్లారి చౌరస్తా వద్ద కర్నూలు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అనంతరం కొత్త బస్టాండు, మార్కెట్ యార్డ్, లేబర్ కాలనీ, అశోక్ నగర్ మీదుగా ఎస్‌టిబిసి కళాశాల విడిది కేంద్రం వరకు సాగింది. నగరంలో తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని కర్నూలు నగర వాసులు తమ సమస్యలను లోకేష్ ఎదుట వెలిబుచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికీ కుళాయి నీటిని అందిస్తామని, డ్రైనేజీ, రోడ్లు సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కర్నూలు బస్టాండు సమీపంలో చర్మకారుడు నాగన్నను కలిసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్మశాన వాటికకు స్థలం లేక ఇబ్బంది పడుతున్నామని క్రైస్తవులు తమ సమస్యను వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, పాణ్యం నియోజవర్గం ఇన్‌ఛార్జీ గౌరుచరిత, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరువెంకటరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపు తగదు

- అర గుండుతో సర్పంచుల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14, 15 ఆర్థిక సంఘం నిధులు దారిమళ్లించి గ్రామ పంచాయతీలలో అభివృద్ధి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆటంకపర్చడాన్ని నిరసిస్తూ శనివారం పలువురు సర్పంచ్‌లు నిరసన తెలిపారు. నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్ధికలగాలని కోరుతూ గుంటూరులోని మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. రాజ్యాంగ ఉల్లంఘన చేస్తోన్న ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలను రక్షించి వాటి అభివృద్ధికి పాటుపడాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాజ్యాంగం ప్రకారం వచ్చిన ఆర్థిక సంఘం నిధులను కూడా ఇతర అవసరాలకు వినియోగించడం దారుణమని తెలిపారు. అనంతరం గ్రామాల్లో అభివద్ధి చేయనందుకు చింతిస్తూ వట్టిచెరుకూరు మండలం కాట్రపాడు సర్పంచ్ శివ శంకరరావు, కోయవారిపాలెం సర్పంచ్ నాగమల్లేశ్వరరావు అర గుండు చేయించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు దారా వెంకట్రావు, సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదబాబు, సంఘం జిల్లా కార్యదర్శి కర్నాటి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ళ సుధాకర్, కార్యదర్శి హాఫీజ్ బేగ్, యలవర్తి లక్ష్మీ, గోగినేని వసుధ పాల్గొన్నారు.

శిరోమండనం చేయించుకుంటున్న సర్పంచ్‌లు

ఇళ్ల స్థలాల పేరుతో రాజధానిలో కుట్ర

మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు అని సిఎం వైఎస్ జగన్ కుట్ర రాజకీయాలకు తెరలేపారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. భూమిలిచ్చిన రైతులు, ఇతర ప్రాంతాల వారికి మధ్య విద్వేషాలు రాజేసి, రాజధాని ప్రాంతాన్ని రావణకాష్టంగా మార్చి, పబ్బం గడుపుకోవాలన్నదే జగన్ పన్నాగమని అన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలపై జగన్‌కు అంత ప్రేమాభిమానాలే ఉంటే చంద్రబాబు కట్టించిన ఇళ్లతోపాటు మరో 10 వేల ఇళ్లు కట్టించొచ్చుగా? అని ప్రశ్నించారు. రాజధానిలో పేదల కోసం 2,500 ఎకరాలను చంద్రబాబు కేటాయించారని, 5,024 టిడ్కో ఇళ్లు నిర్మించారని తెలిపారు. వాటిని పేదలకు ఇవ్వకుండా ఇళ్ల పట్టాలిస్తారా? అని ప్రశ్నించారు. రాజధాని ప్రాంత పరిధిలోని పేదల్ని కాదని గుంటూరు, ఇతర ప్రాంతాల్లోని పేదలకు రాజధానిలో ఇళ్లస్థలాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

పేదల భూములు మంత్రి ఉషశ్రీ చరణ్

కబ్జా చేశారని టిడిపి మహిళా అధ్యక్షులు వంగలపూడి అనిత ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇవ్వకుండా జగన్ వేధిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు విమర్శించారు. భవిష్యత్తులో వారి నిర్ణయాల తాలూకా ఫలితాల్ని కచ్చితంగా అనుభవిస్తారని పేర్కొన్నారు.

ఏ రిమార్కు లేని రాజమహేంద్రవరం జైలు సూపరిండెంటు రాజారావును బదిలీచేసిన ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వమా? అని జగన్‌ను పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. ఏం తప్పు చేశారని ఆయనను బదిలీ చేశారని నిలదీశారు. టిడిపి వారిని జైల్లో కలవకూడదా? అని ప్రశ్నించారు.

పేదల ఇళ్ల స్థలాలను అడ్డుకుంటున్న చంద్రబాబు : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అమరావతిలో కేవలం తనవారికే లబ్ధిచేకూరలనే పేదల ఇళ్ల స్థలాలకు చంద్రబాబు అడ్డుపడుతున్నారని వైసిపి ఆరోపించింది. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు. అసైన్డ్ రైతులకు అమరావతిలో మూల ప్రాంతాల్లో ప్లాట్లు ఇచ్చి, తనవర్గం వారికి ప్రధాన కేంద్రాల్లో చంద్రబాబు ఇచ్చారని అన్నారు. కోర్టు తీర్పుతో చంద్రబాబుకు షాక్ తగిలిందన్నారు. ఇప్పటికైనా వైఖరి మార్చుకోవాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహాన్ని సైతం వరదల్లో మునిగిపోయే ప్రాంతంలో పెట్టాలని చూశారని విమర్శించారు. సిఎం జగన్ గుంటూరు, విజయవాడ ప్రాంతాల్లోని వారికి 50 వేల మందికి ఇళ్ల స్థలాలను ఇచ్చి ప్రజా రాజధానిని కోరుకుంటే, చంద్రబాబు రియల్ ఎస్టేట్ రాజధానిని కోరుకుంటున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అమరావతి నుంచి పేదలను బయటకు పంపిస్తామని అచ్చెన్నాయుడు మాట్లాడటం సరైందికాదన్నారు.

ఎస్‌పి శ్రీరామ రాజారావుది అక్రమ బదిలీ

- వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి
- ఎఐఎస్‌టిఇఎ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజమండ్రి సెంట్రల్ జైలు ఎస్‌పి శ్రీరామ రాజారావు అక్రమ బదిలీని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం (ఎఐఎస్‌టిఇఎ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఛైర్మన్, అధ్యక్ష, కార్యదర్శులు ఏకశిరి వెంకటేశ్వర్లు, కోరాబు సత్యనారాయణ, దినారి ప్రభాకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టానికి లోబడి నిజాయతీగా, ముక్కుసూటిగా వ్యవహరించిన ఎస్‌పి శ్రీరామ రాజారావును రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా ఎలాంటి విచారణ లేకుండా రెండోసారి ప్రభుత్వం ఆయనను బదిలీ చేసిందని పేర్కొన్నారు. ఈ చర్యలను అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఖండిస్తోందని, ప్రభుత్వం అక్రమ బదిలీని వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. గతంలో ఆయనను ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. తాజాగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టిడిపి నేతలను కలిసి పరామర్శించేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు అనుమతిచ్చారనే కారణంతో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బదిలీ చేసిందని పేర్కొన్నారు. శ్రీరామ రాజారావు బదిలీ కేవలం గిరిజనుడైనందునే జరిగిందని నేతలు ఆరోపించారు. ఆయన బదిలీని వెంటనే ఉపసంహరించుకోకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

యూనియన్ బ్యాంక్ ఫలితాలు ఆకర్షణీయం

- క్యూ4 లాభాల్లో 93% వృద్ధి
- తగ్గిన మొండి బాకీలు

హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు సాధించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 93.3 శాతం వృద్ధితో రూ.2,782 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,440 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 21.88 శాతం పెరిగి రూ.8,251 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం 62.48 శాతం వృద్ధితో రూ.5,269 కోట్లుగా చోటు చేసుకుంది.

2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.3 లేదా 30 శాతం డివిడెండ్‌ను ప్రతిపాదిస్తూ యుబిఐ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. బ్యాంక్ కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ (కాసా) డిపాజిట్లు 4.47 శాతం పెరిగి రూ.11,17,716 కోట్లకు చేరాయి. అడ్వాన్సులు 13.05 శాతం వృద్ధితో రూ.8.09 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది మార్చి 31 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 358 బేసిస్ పాయింట్లు తగ్గి 7.53 శాతానికి దిగివచ్చాయి. 2022 ఇదే సమయం నాటికి 11.11 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 198 బేసిస్ పాయింట్లు తగ్గి 3.68 శాతం నుంచి 1.70 శాతానికి పరిమితం కావడంతో ఆ బ్యాంక్ మెరుగైన ప్రగతిని కనబర్చినట్లయ్యింది.

రూ.220 పెరిగిన బంగారం ధర

కిలో వెండి రూ.78,250కి చేరిక

న్యూఢిల్లీ : దేశంలో బంగారం ధర సామాన్యుడికి అందకుండా పోతోంది. శనివారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడిపై రూ.220 పెరిగి రూ.62,400కు చేరింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాములపై రూ.200 పెరిగి రూ.57,200గా పలికింది. హైదరాబాద్, కోల్‌కత్తా, ముంబయిలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.62,400గా నమోదయ్యింది. కిలో వెండిపై ఏకంగా రూ.1,150 ఎగిసి రూ.78,250కి చేరింది.

బిఒఐ లాభాలు రెట్టింపు

నికర వడ్డీ ఆదాయంలో 38% వృద్ధి

న్యూఢిల్లీ: బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 123 శాతం వృద్ధితో రూ.1,350 కోట్ల నికర లాభాలు సాధించింది. ఈ ప్రభుత్వ రంగ సంస్థ గతేడాది ఇదే సమయంలో రూ.606 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 37.77 శాతం పెరిగి రూ.5,493 కోట్లకు చేరింది. 2022-23కు గాను ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.2 డివిడెండ్‌ను అందించడానికి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రుణాల జారీ 12.87 శాతం పెరిగి రూ.5.15 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం డిపాజిట్లు 6.64 శాతం వృద్ధితో రూ.6.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు ఏడాదికేడాదితో పోల్చితే 9.98 శాతం నుంచి 7.31 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పిఎలు 2.34 శాతం నుంచి 1.66 శాతానికి దిగివచ్చాయి. 2022-23లో

మొత్తంగా 18.15 శాతం వృద్ధితో రూ.4,023 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2021-22లో రూ.3,405 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో నికర వడ్డీపై ఆదాయం రూ.14,063 కోట్లుగా ఉండగా.. గడిచిన 2022-23లో 44.17 శాతం పెరుగుదలతో రూ.20,275 కోట్లకు చేరింది. వడ్డీయేతర ఆదాయం రూ.7,100 కోట్లుగా చోటు చేసుకుంది. ఆ బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ 9.27 శాతం వృద్ధితో రూ.10,84,910 కోట్లుగా ఉంది. వ్యవసాయ రుణాలు 8.99 శాతం పెరిగి రూ.72,391 కోట్లుగా, ఎస్ఎంఎంఇ అడ్వాన్సులు 9.31 శాతం వృద్ధితో రూ.70,777 కోట్లుగా, రిటైల్ క్రెడిట్ 17.40 శాతం పెరిగి రూ.94,716 కోట్లు చొప్పున నమోదయ్యాయి

జెట్ ఎయిర్‌వేస్ ఫౌండర్ నివాసంలో సిబిఐ సోదాలు

న్యూఢిల్లీ : జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకులు నరేశ్ గోయల్ నివాసం, సంస్థ పాత కార్యాలయాల్లో సిబిఐ సోదాలు చేపట్టింది. కెనరా బ్యాంకును రూ.538 కోట్ల మేర మోసం చేశారనే ఆరోపణలపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ విచారణలో భాగంగా శుక్రవారం గోయల్‌కు చెందిన పలు ప్రాంతాల్లో సోదాలు చేసింది. ఆ సంస్థ మాజీ అధికారుల నివాసాల్లోనూ తనిఖీలు చేసింది. దేశంలో ఒకప్పుడు అతిపెద్ద విమానయాన కంపెనీగా ఉన్న సంస్థ.. ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని 2019లో మూతపడింది. దీన్ని జలన్ కాల్‌రాక్ కన్సోరియం స్వాధీనం చేసుకున్నప్పటికీ.. ఇప్పటికీ సేవలు పునరుద్ధరించలేకపోయింది.

వెలువడినవి

వెల : 30/-
ఆ అగ్ని పేరు
అల్లూరి సీతారామరాజు
కుమర్ కూనపరాజు

వెల : 80/-
రూత్ ఫస్ట్

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866 - 2577533, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం

సంపాదకీయం

లక్ష్యం

'చెయ్ జగము మరచి జీవితమే సాధన/ నీ మదిని తరచి చూడటమే శోధన' అంటాడు వేటూరి. ఇష్టపడిన క్రీడల కోసం జీవితం అంకితం చేసి, కఠోర సాధనతో లక్ష్యం చేరాలని క్రీడాకారులు కోరుకుంటారు. 'వృథా పోదు నీ తర్ఫీదు/ నిన్ను నువ్వు ఉలివై మలుచుకో/ శ్రమించనిదే ఏదీ రాదు/ విశ్రమిస్తే విజయం లేదు/ పట్టుదలతో లక్ష్యం గెలుచుకో' అంటాడో కవి. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది క్రీడాకారులు తాము ప్రాణంగా భావించే క్రీడల కోసం ప్రాణం పెడతారు. వ్యక్తిగత క్రీడల నుంచి జట్టుగా ఆడే క్రీడల వరకు, సాంప్రదాయ ఆటల నుంచి ఆధునిక అథ్లెటిక్స్ వరకు లెక్కలేనన్ని క్రీడలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన క్రీడల్లో మొదటి స్థానం ఫుట్‌బాల్ (సాకర్)దే. దాదాపు 200 దేశాల్లో... 25 కోట్ల మంది ఆటగాళ్లున్నారు. వీరికి 350 కోట్ల మంది అభిమానులున్నారు. అలాగే క్రికెట్, బాస్కెట్‌బాల్, హాకీ, టెన్నిస్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ వంటి ఆటలకు లక్షల సంఖ్యలో ఆటగాళ్ళు...కోట్లలో అభిమానులు వున్నారని ఒక సర్వే చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఏదోక దేశంలో ఏదోక క్రీడా ఈవెంట్స్ ఎప్పుడూ జరుగుతూనే వుంటాయి. వీటితోపాటు ఆయా దేశాల సంస్కృతీ సంప్రదాయాలలో ప్రసిద్ధి చెందిన క్రీడలూ అనేకం వున్నాయి. ఈ ఆటల కోసం జీవితాలను అర్పిస్తారు. ఆటే ప్రాణంగా బతుకుతారు.

పురాతన క్రీడలలో ఒకటైన అథ్లెటిక్స్‌పై అవగాహన కల్పించడం, క్రీడలలో పాల్గొనడం, ఆరోగ్యకరమైన జీవనం, ఐక్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి ఏడాది మే 7వ తేదీన 'ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం' జరుపుతారు. అలాంటి ఒక సమయంలో ...భారత కీర్తి ప్రతిష్టలను విశ్వకేతనంగా నిలిపిన రెజ్లర్లు దేశ రాజధాని వీధుల్లో ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి ఎదురైంది. తమను లైంగికంగా వేధించిన డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్‌ను అరెస్టు చేయాలంటూ నిరసన తెలుపుతున్న రెజ్లర్ల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోంది. న్యాయమడిగిన గొంతులను అణచివేస్తూ...మానసికంగా, భౌతికంగా దాడులకు దిగుతున్నారు. నాలుగు పతకాలు సాధించిన బజరంగ్ పూనియా...'నా పతకాలన్నీ వెనక్కి తీసుకోవాల'ని నినదిస్తున్నారు. దీన్నిబట్టే అర్థమౌతోంది... కేంద్ర బిజెపి ప్రభుత్వం నిందితుడ్ని ఎంతగా వెనకేసుకొస్తోందో. చిన్న చిన్న దేశాలు సైతం తమ క్రీడాకారులకు సమున్నత గౌరవాన్నిచ్చి, తమ దేశానికి సింబల్‌గా మార్చుకుంటున్నారు. భావితరాలకు స్ఫూర్తిగా నిలుపుతున్నారు. చిన్న దేశమైన క్యూబా... వందల సంఖ్యలో పతకాలు సాధిస్తోంది. 142 కోట్ల మంది వున్న భారత్‌లో పదుల సంఖ్యలోనూ పతకాలకు నోచుకోని పరిస్థితి. క్రీడలకు, క్రీడాకారులకు అంత ప్రోత్సాహం లేని దేశంలో...సొంత ప్రతిభతో రాణించి, దేశానికి గర్వకారణంగా నిలిచిన వారిపై వేధింపులకు పాల్పడటం పాశవికం. వీరి దేశభక్తి మాటలకే పరిమితమా? అనేది వారే చెప్పాలి. ఒకవైపు 'బేటీ బచావో' అంటూనే...రెజ్లర్లకు మద్దతు తెలిపిన విద్యార్థినులపై ఢిల్లీ పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ఆందోళనకరం. దేశ రాజధానిలోనే అమ్మాయిలకు రక్షణ లేదని మరోసారి రుజువవుతోంది. ఇది నిరసనకారుల గొంతు నులిమే చర్య. నిరసనను విధ్వంసం చేసే కుట్ర. మహిళా సాధికారత అంటే... గర్జించే గొంతులను నులిమేయడం, నినదించే చేతులకు సంకెళ్లు వేయడం, నిందితులకు రక్షణ కల్పించడం- బిజెపి లక్షణంగా మారింది. దీనికి కథువా, ఉన్నావో, హత్రాస్, బిల్కిస్ బానో వంటి ఉదంతాలే ఉదాహరణ.

ఈ సమయంలో 'అందరికీ అథ్లెటిక్స్- ఒక కొత్త ప్రారంభం'... అనే థీమ్‌తో అథ్లెటిక్స్‌ను ప్రోత్సహించేందుకు ఐఎఎఫ్ నిర్వహిస్తోన్న అథ్లెటిక్స్ దినోత్సవం క్రీడాకారులకు ఒక నూతన ప్రారంభం కావాలి. నేడు 'నీదొక నూతన పురాణం/ విజయ విప్లవ కేతనం/ ఆశయమన్నది నీ లక్ష్యం అయితే/ తలవంచును అంబరం సైతం' అంటాడో కవి. శారీరక బలిమిని మానసిక బలిమిగా మార్చుకో, బిగించిన పిడికిలి బిగి సడలనివ్వకు నేస్తం. మీ వెంటే వున్నది దేశం మొత్తం. ఓ కవి చెప్పినట్టుగా... 'నొప్పి లేని పోరాటం/ ఏ గొప్ప ఇవ్వదులే/ నిప్పుల నడకలు తప్పవులే/ గమ్యం చేరే దారుల్లో/ గాయాలన్నీ మామూలే/ ప్రతి ఆట పోరాటమంటూ/ పట్టు బిగించు'. అది ఆటైనా... ఆందోళనైనా విజయమే నీ లక్ష్యం.

మంచి మాట



మన్యం వీరుడు...
తెల్ల దొరల దురాగతాలపై
తెగించి పోరాడిన తెలుగు ధీరుడు
అల్లూరి సీతారామరాజు
వర్ధంతి నేడు.

జననం : 4.7.1897
మరణం : 7.5.1924

అదానీ చేతిలో డేటా సురక్షితమేనా?

విశ్లేషణ

వి. శ్రీనివాసరావు

మే 3వ తేదీన విశాఖలో అదానీ పుత్రరత్నాల సమక్షంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రెండు డేటా సెంటర్లకు శంకుస్థాపన చేశారు. వీటి వల్ల 40 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, మరో లక్ష మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని ప్రకటించారు. రూ.21,844 కోట్ల పెట్టుబడితో 7 సంవత్సరాల్లో 5 దశలుగా సాగే ఈ డేటా సెంటర్లు ఎప్పటికి వాస్తవ రూపం దాల్చుతాయనేది సందేహాస్పదమే. వాస్తవానికి ఈ డేటా సెంటర్లపై 2019 జనవరి లోనే నాటి చంద్రబాబు నాయుడి ప్రభుత్వ హయాంలో అదానీతో ఎంవోయూ (మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్) జరిగింది. ఆ తరువాత ప్రభుత్వం మారిపోవడంతో భూసేకరణ వగైరా ఆలస్యమై ఇప్పటికి వాస్తవ రూపం ధరించిందని జగన్ ప్రభుత్వం చెబుతోంది. ఈ డేటా సెంటర్ల కోసం విశాఖ, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లోని మూడు ప్రాంతాలలో 400 ఎకరాలను ప్రభుత్వం సేకరించి అదానీ పరం చేసింది. అదానీ కనెక్స్ కంపెనీ సగం వాటా, ఎడ్జ్ కనెక్స్ మరో 50 శాతం వాటాతో ఇవి నడుస్తాయి. ఇందులో డేటా సెంటర్లు మాత్రమే కాక బిజినెస్ పార్కు సహా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం భూమిని కేటాయించారు. డేటా లోకలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఇది జరుగుతోంది. ఆసియా పసిఫిక్ ఐ.టి నెట్‌వర్క్‌తో ఇది అనుసంధానమవుతుంది. భాషా వైవిధ్యాన్ని, భాషల్లోని యాసలను కూడా ఇవి గుర్తిస్తాయి. ఇంటర్‌నెట్ వినియోగదారుల సంఖ్య ప్రతి సంవత్సరం కోట్లలో పెరుగుతున్నందున దీని విస్తరణకు అవకాశాలు బాగా పెరిగాయి. 2019లో ఎన్నికలకు ముందు ఒకసారి కదిలిన ఈ ప్రతిపాదన 2024 ఎన్నికలకు ముందు మరోసారి ముందుకు వచ్చింది. ఎన్నికలకు ముందు చదువుకున్న యువతలో భ్రమలు సృష్టించి ఓట్లు గుంజుకునేందుకు అదానీ పెట్టుబడులు ఒక సాధనమవుతాయా? లేక నిజంగానే అదానీ త్వరితగతిన ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది. అంతకు మించి అదానీ ఆధ్వర్యంలో నడిచే ఈ డేటా సెంటర్ల నిర్వహణ రాష్ట్రానికి, దేశ ప్రజలకు ఏమైనా ప్రయోజనం కలిగిస్తాయా లేక దేశ భద్రతకు నష్టమా? అన్నది ముఖ్యమైన అంశం.

భూములు, పరిశ్రమలు లాగానే డేటా అనేది నేడు ముఖ్యమైన ఒక ఆస్తి రూపంగా మారింది. అందుకనే డేటా సెంటర్లకు ఎక్కడ లేని ప్రాముఖ్యత వచ్చింది. డేటాపై ఎవరికి ఆధిపత్యం ఉంటే వారి పైనే ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ డేటా సెంటర్ల ద్వారా నడుస్తుంది. ఇంతటి విలువైన డేటాను కేవలం అభివృద్ధి, ఉపాధి మాటల చాటున అదానీ చేతిలో పెట్టడం సురక్షితమేనా? అన్నది మౌలికమైన ప్రశ్న. ఇంటర్‌నెట్ అభివృద్ధి అయ్యాక క్రమంగా డేటాకు ప్రాముఖ్యత పెరిగింది. సోషల్ మీడియా ద్వారా అప్‌లోడ్ అయ్యే ప్రతి సమాచారం డేటా సెంటర్‌లో నిక్షిప్తమవుతుంది. ప్రభుత్వ సంస్థలు సేకరించే సమాచారం, సర్వే రిపోర్టులు, బ్యాంకులు, ఫైనాన్స్, ఆధార్ సమాచారం, ఓటరు కార్డుల వివరాలు, ఈ - కామర్స్, రేషన్, హెల్త్, పాన్ కార్డులు, విద్య, వైద్య రికార్డుల సమాచారం...ఇలా అనేక రకాల సమాచారం డేటా రూపంలో నిక్షిప్తం అవుతుంది. డేటా సెంటర్లంటే అన్ని రకాల డేటాను భద్రపరిచే గోడౌన్ల వంటివి. ఇంటర్‌నెట్ ద్వారా అనుసంధానమయ్యే ఈ డేటా సెంటర్లు అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో భాగంగా ఉంటాయి.

డేటాను అమ్ముకోవడం, కొనుక్కోవడం ఈరోజు అతి పెద్ద వ్యాపారంగా మారింది. మార్కెట్ అంచనాలు, ఎన్నికలలో ఓటింగ్ సరళి వంటి అంశాలు డేటా ద్వారానే గ్రహించి వ్యూహాలు రూపొందించుకుంటారు. 2014 ఎన్నికలకు ముందు కేంబ్రిడ్జి అనలిటికా ఫేస్‌బుక్ ద్వారా సేకరించిన సమాచారాన్ని మోడీ కొనుక్కొని ఎన్నికలకు ఉపయోగించుకున్న సంగతి ఈ పాటికే ప్రజలకు తెలుసు. దాని ఆధారంగా ఎన్నికల ఎత్తుగడలు, ప్రచార వ్యూహాలు ఖరారయ్యాయి. ఈ డేటా ఆధారంగానే మిత్రులను సమకూర్చుకోవడం, శత్రువులను దెబ్బ కొట్టడం జరుగుతుంది. ఈ డేటా ఆధారంగానే ఫేక్ సమాచారాన్ని వదిలి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకోవచ్చు.

అనేక దేశాలలో డేటా మానిప్యులేషన్‌తో ప్రభుత్వాలే తలకిందులైన చరిత్ర ఉంది. సిఐఏ (అమెరికా గూఢచార సంస్థ) ఇలాంటి సమాచార కేంద్రాల ద్వారానే ప్రజాఉద్యమాలను దెబ్బ కొట్టడం, చీల్చి బలహీన పరచడం, వామపక్ష ప్రభుత్వాలను కూల్చడం, అమెరికా వ్యతిరేక శక్తులను కాల్చి చంపడం లాంటి అనేక నిర్ణయాలకు మూలం అవుతుంది. ప్రపంచ అనుభవాన్ని బట్టి డేటాను నిక్షిప్తం చేసే బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవడం చాలా వరకు సురక్షితం. ప్రభుత్వాలు చట్టాలకు లోబడి ప్రజలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రభుత్వాలే డేటాను దుర్వినియోగం చేస్తే ప్రజలకు, పార్లమెంటుకు సమాధానం చెప్పాలి.

> **2019లో ఎన్నికలకు ముందు ఒకసారి కదిలిన ఈ ప్రతిపాదన 2024 ఎన్నికలకు ముందు మరోసారి ముందుకు వచ్చింది. ఎన్నికలకు ముందు చదువుకున్న యువతలో భ్రమలు సృష్టించి ఓట్లు గుంజుకునేందుకు అదానీ పెట్టుబడులు ఒక సాధనమవుతాయా? లేక నిజంగానే అదానీ త్వరితగతిన ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది. అంతకు మించి అదానీ ఆధ్వర్యంలో నడిచే ఈ డేటా సెంటర్ల నిర్వహణ రాష్ట్రానికి, దేశ ప్రజలకు ఏమైనా ప్రయోజనం కలిగిస్తాయా లేక దేశ భద్రతకు నష్టమా? అన్నది ముఖ్యమైన అంశం.**

నేడు సమాజానికి డేటా అవసరం ఎంతైనా ఉంది. కానీ అది సురక్షితంగా ఉండటం చాలా ముఖ్యం. అందులోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, దాని ఆధారంగా చాట్ జిపిటి లాంటి ప్రోగ్రాములు వచ్చిన తరువాత డేటా మీదనే భవిష్యత్తు ఆధారపడిఉందని అర్థమవుతుంది. డేటా ప్రజా సంక్షేమానికి, దేశాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. పేదరికాన్ని, అసమానతలను గుర్తించి సరిదిద్దవచ్చు. అదే ప్రైవేటు కంపెనీలయితే దుర్వినియోగం చేయవచ్చు. అత్యంత విలువైన ఈ సమాచార నిక్షేపాన్ని ప్రభుత్వ రంగంలో పెట్టి కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం... సురక్షితం.

ఇప్పటివరకూ వ్యక్తిగత డేటాను హార్డ్‌డిస్కుల్లో భద్రపరచుకునే స్థితి నుండి క్లౌడ్‌లో నిక్షిప్తపరచుకునే వరకు గత పాతికేళ్ళలో పరిణామం చెందింది. క్లౌడ్ నిర్వహణకు అనేక డేటా సెంటర్ల మధ్య అనుసంధానం కీలకం. వీటి నిర్వహణకు విద్యుత్ అవసరం అవుతుంది. విద్యుత్ వాడకాన్ని బట్టి డేటా సెంటర్ యొక్క సామర్థ్యాన్ని కొలుస్తారు. ఉదా: విశాఖ డేటా సెంటర్లకు 200 మెగా వాట్ల విద్యుత్ అవసరమవుతుంది. దాని కోసం ఇదే అదానీ...సీతారామారాజు జిల్లాలో గిరిజనుల ఉపాధిని దెబ్బకొట్టి హైడల్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. హైడల్ విద్యుత్‌తో డేటా సెంటర్లను నిర్వహిస్తారు. చల్లని వాతావరణంతోపాటు సముద్రాల గుండా వేసే అంతర్గత కేబుల్స్‌లో ఎక్కువ భాగం నిర్వహణకు ఇందులో ముఖ్యమైన పాత్ర ఉంటుంది. సప్త సముద్రాలను కలుపుతూ భూభాగాల మీదుగా ఈ కేబుల్స్ ప్రయాణం చేస్తాయి. అత్యంత వేడిని సృష్టించే ఈ డేటా సెంటర్ల నిర్వహణ కోసం సముద్రాలలో జలాంతర్గాములను కూడా ఉపయోగిస్తారు. ప్రపంచంలోని డేటా కేబుల్స్‌ను గూగుల్, ఫేస్‌బుక్, ఎటి అండ్ టి తదితర 5 అంతర్జాతీయ కంపెనీల కన్సార్టియం నడుపుతోంది. డేటా సెంటర్లు ప్రైవేటు కంపెనీల చేతిలో ఉండడం వల్ల అమెరికా లాంటి బలమైన దేశాలే చాలా సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

ఇప్పటి వరకు భారతదేశంలో 138 కేంద్రాలలో 637 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్లున్నాయి. అందులో పశ్చిమ సముద్ర తీరాల్లో ముంబయిలో 289 మెగావాట్ల సామర్థ్యంతో (44 శాతం) డేటా సెంటర్లున్నాయి. తర్వాత బెంగళూరు, ఢిల్లీ, చెన్నై లలో ఉన్నాయి. ప్రపంచంలో మనం 13వ స్థానంలో ఉన్నాము. అమెరికా మొదటి స్థానంలో, చైనా నాల్గవ స్థానంలో ఉన్నాయి. ప్రధానమైన చైనా డేటా సెంటర్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుస్తోంది. మోడీ ఆప్తమిత్రుడైన అదానీ ఇప్పుడు డేటాపైన కూడా ఆధిపత్యం సాధిస్తే భారతదేశం భవిష్యత్తు అతని చేతుల్లోకి వెళ్ళిపోయినట్లే. అందుకే దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే డేటా సెంటర్లను నిర్వహించాలని డిమాండ్ చేయాలి.

ఇప్పటికే దేశంలో పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్, మైనింగ్, బొగ్గు తదితర వనరులపై ఆధిపత్యం సాధించిన అదానీ అసలు రూపాన్ని ఇటీవల హిండెన్‌బర్గ్ రిపోర్టు బట్టబయలు చేసింది. ఆ తరువాత అదానీ దూకుడు కొంత తగ్గినా మరలా మోడీ, జగన్ ప్రభుత్వాల మద్దతుతో దూసుకొని వస్తోంది. హిండెన్‌బర్గ్ నివేదికలో వెల్లడైన వాస్తవాలను పరిశీలిస్తే అదానీ లాభాల కోసం మార్కెట్లను ఎలా తలకిందులు చేస్తాడో అర్థమవుతుంది. మధ్యతరగతి మదుపుదార్లను దివాళా ఎత్తించిన ఘనత అదానీదే. అంతర్జాతీయంగా భారతదేశం పరువు ప్రతిష్టలను దెబ్బ కొట్టిన ఘనత కూడా అదానీదే. ఈ నేపథ్యంలో భారతదేశ భవిష్యత్తును తీసుకుపోయి అదానీ చేతిలో పెట్టడం అత్యంత ప్రమాదకరం.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, చీఫ్ సెక్యూరిటీ అడ్వైజర్ తదితరులు గూగుల్, మైక్రోసాఫ్ట్ సిఈవోలైన సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ళను పిలిపించుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచ భద్రతకు ప్రమాదంగా పరిణమించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చర్చించారు. ఏఐ ఆధారంగా డేటాను విశ్లేషించడంలో వస్తున్న కొత్త సమస్యలు నేడు చర్చనీయాంశం అవుతున్నాయి. సాంకేతికంగా అత్యంత ఉన్నత స్థానంలో ఉన్న అమెరికానే ఆందోళన పడుతుంటే మన పాలకులకు చీమ కుట్టినట్లైనా లేకపోవడం విచారకరం. మోడీ, జగన్‌లకు మన దేశ భద్రత, ప్రజల సంక్షేమం కన్నా అదానీ ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నట్లు కనబడుతుంది. దీన్ని గొప్ప ముందడుగుగా, ఘనతగా చాటుకోవడం జగన్ మోహన్ రెడ్డికి తగదు. దేశ ప్రయోజనాలను, ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే సమాచారాన్ని ఫణంగా పెట్టి అదానీ మెప్పు కోసం, మోడీని ప్రసన్నం చేసుకోవడానికి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ డేటా సెంటర్ల ప్రారంభానికి ముందుకు వచ్చింది. దీనిపై సాంకేతిక నిపుణులు, న్యాయ కోవిదులు, సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయాలు తీసుకోకుండా ముందుకు పోరాదు.

(వ్యాసకర్త సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి)

★

కడపటి ఘట్టంలో కర్ణాటక రాగం

ప్రస్తుతం

తెలకపల్లి రవి



> **గత రెండు దశాబ్దాలలోనూ బిజెపి ఎన్నికల విజయాలు కొన్ని సాధించినప్పటికీ మూల సిద్ధాంతమైన హిందూత్వ వ్యూహం మాత్రం ఆ స్థాయిలోనూ అంత వేగంగానూ వేళ్లూనుకోలేకపోయింది. అనేకసార్లు అధికారంలోకి వచ్చినా ఏ ముఖ్యమంత్రి కుదురుగా వున్నది లేదు. బిజెపి సి.ఎం ల సగటు పాలనా కాలం 800 రోజులు మాత్రమే! ఒక్క యెడియూరప్ప నానా తంటాలు పడి ఫిరాయింపుదార్ల సహాయంతో నాలుగు సార్లు పీఠమెక్కి 3182 రోజులు పూర్తి చేసుకున్నారు. అంటే బిజెపి పాలన అస్థిరత్వ మయంగానూ అవినీతి భరితంగానూ కొనసాగిందన్నమాట. దీనికి మతతత్వం జోడించి హిజాబ్, లవ్ జిహాద్, టిప్పు సుల్తాన్, ముస్లిం రిజర్వేషన్ వంటివి ఎన్ని తెచ్చినా ఇవేవీ బిజెపి కి స్థిరమైన పునాది కల్పించలేకపోయాయి.**

కర్ణాటక శాసనసభ ఎన్నికల తేదీ దగ్గరైన కొద్దీ బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందనే ఆశలు ఆవిరైపోతున్నాయి. అత్యధిక సర్వేలు, అభిప్రాయ సేకరణలు కాంగ్రెస్‌కే అనుకూలతను చూపిస్తున్నాయి. మూడు సర్వేలు కాంగ్రెస్ విజయం సాధిస్తుందని జోస్యం చెబుతుంటే ఒక్క అభిప్రాయ సేకరణ బిజెపి పెద్ద పార్టీగా వస్తుందని మాత్రమే చెబుతున్నది. క్షేత్ర స్థాయిలో పరిశీలించినవారు కూడా దాదాపు ఇదే అంచనాకు వస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా ప్రచార సరళి కూడా అలాంటి సంకేతాలే ఇస్తున్నది. విజయావకాశాలు సన్నగిల్లడం వల్లనే మోడీ నేరుగా మతపరమైన అంశాలలో భాషలో మాట్లాడేందుకు సిద్ధమైపోయారు. అఖరుకు కేరళ స్టోరీ వంటి సినిమాను కూడా మతతత్వ ప్రచారానికి ఉపయోగించుకోవడం మొదలెట్టారు. ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచార సరళి, బిజెపిపై దాని విమర్శలు ఒకటైతే మూడో శక్తిగా కొనసాగుతున్న జెడి ఎస్ తన బలం పెరిగిందంటూ మరోవైపున చెప్పుకుంటున్నది (ఎన్నికలకు సంబంధించిన రాజకీయాంశాలు గతంలో ప్రజాశక్తి ప్రచురించింది.). తక్షణ రాజకీయాంశాలతో పాటు కర్ణాటక సామాజిక నేపథ్యాలు, పార్టీల వ్యూహాలు, సర్వేల అంచనాలు ఇప్పుడు చూద్దాం.

సర్వేల అంచనాలు

మొట్టమొదటగా ఎబిపి సి ఓటరు సర్వే రాష్ట్రంలోని 224 స్థానాల్లోనూ కాంగ్రెస్ 107 నుంచి 119 వరకూ తెచ్చుకోవచ్చని వెల్లడించింది. బిజెపికి 74 నుంచి 86 వస్తాయని జెడిఎస్‌కు 23 నుంచి 35 రావచ్చని ఈ సర్వే పేర్కొంటున్నది. ఓట్ల విషయానికొస్తే కాంగ్రెస్‌కు 40 శాతం బిజెపికి 35 శాతం జెడిఎస్‌కు 17 శాతం, ఇతరులకు 8 శాతం రావచ్చని సూచితమైంది. టి.వి 9 కన్నడ సి ఓటరు సర్వే కూడా దాదాపు ఇలాగే వుంది. ఇదే సి ఓటరు ఇండియా టుడేతో చేసిన సర్వేలోనూ బిజెపి ఓటమి పాలవుతున్నది. ముఖ్యమంత్రిగా ఎవరికి ఎక్కువ అవకాశముందన్న దానిపై కాంగ్రెస్ నేత సిద్ధరామయ్య 42 శాతం ఓట్లతో ముందున్నారు. ప్రస్తుత బిజెపి సి.ఎం బసవరాజ్ బొమ్మై 31 శాతంతో వెనకబడిపోయారు. మరో కన్నడ వార్తా వేదిక జరిపిన సర్వే లోనూ 132-140 సీట్లతో కాంగ్రెస్ మంచి ఆధిక్యత చూపిస్తున్నది. బిజెపికి 57 నుంచి 65 వరకూ మాత్రమే వస్తాయంటున్నది. జీ న్యూస్ మ్యాట్రిజ్ ఒపీనియన్ పోల్ మాత్రం 103-115 సీట్లతో బిజెపి ఏకైక పెద్ద పార్టీగా వస్తున్నట్టు కనిపిస్తుంది. కాంగ్రెస్‌కు 79-91, జెడిఎస్‌కు 26-36 ఇతరులకు మూడు వరకు రావచ్చని అంచనా కట్టింది. లక్ష 80 వేల మందితో చేసిన ఈ సర్వే చాలా పెద్దదంటూ మోడీ ప్రభావం వల్లనే ఎన్నికల దృశ్యం మారిపోతుందని జీ అంటున్నది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు పెద్దగా మేలు చేసిందేమీ లేదని కూడా వ్యాఖ్యానించింది. కన్నడ ఛానల్ సువర్ణ మూడోసారి జరిపిన సర్వే లోనూ జన్ కీ బాత్ సర్వే లోనూ బిజెపి ఏకైక పెద్ద పార్టీగా వస్తుందని చెబుతున్నాయి.

దేశంలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంత చెప్పుకుంటున్నా బిజెపి నాయకత్వానికి తన పరిమితులు స్పష్టంగా తెలుసు. అందులోనూ దక్షిణ భారత దేశంలో వారికి మొదటి నుంచి ఠికానా లేదు. కర్ణాటక లోని చిత్ర విచిత్రమైన మత సామాజిక వైరుధ్యాలను రాజకీయ కోణంలోకి మళ్లించడం వల్లనే మాజీ ముఖ్యమంత్రి యెడియూరప్ప వంటి వారు అక్కడ కాలూనగలిగారు. కాని గత రెండు దశాబ్దాలలోనూ బిజెపి ఎన్నికల విజయాలు కొన్ని సాధించినప్పటికీ మూల సిద్ధాంతమైన హిందూత్వ వ్యూహం మాత్రం ఆ స్థాయిలోనూ అంత వేగంగానూ వేళ్లూనుకోలేకపోయింది. అనేకసార్లు అధికారంలోకి వచ్చినా ఏ ముఖ్యమంత్రి కుదురుగా వున్నది లేదు. బిజెపి సిఎంల సగటు పాలనా కాలం 800 రోజులు మాత్రమే! ఒక్క యెడియూరప్ప నానా తంటాలు పడి ఫిరాయింపుదార్ల సహాయంతో నాలుగు సార్లు పీఠమెక్కి 3182 రోజులు పూర్తి చేసుకున్నాడు. అంటే బిజెపి పాలన అస్థిరత్వ మయంగానూ అవినీతి భరితంగానూ కొనసాగిందన్నమాట. దీనికి మతతత్వం జోడించి హిజాబ్, లవ్ జిహాద్, టిప్పు సుల్తాన్, ముస్లిం రిజర్వేషన్ వంటివి ఎన్ని తెచ్చినా ఇవేవీ బిజెపి కి స్థిరమైన పునాది కల్పించలేకపోయాయి.

భిన్న సామాజిక శిబిరాలు

పితృభూమి, పుణ్యభూమి వంటి వీరసావర్కార్ హిందూత్వ పదజాలం కర్ణాటక లోని కొన్ని ప్రాంతాలలోనైనా ప్రభావం చూపించి వుండకపోతే బిజెపి అక్కడ బలం పుంజుకోగలిగేది కాదు. భాషా జాతీయ భావన అందుకు తోడ్పడింది. సామాజిక సమీకరణలూ, రాజకీయ మితవాదం అక్కడ ప్రాబల్యం వహించాయి. వామపక్ష శక్తులు పరిమిత ప్రభావాన్నే చూపుతూ వచ్చాయి. మైసూర్ కర్ణాటక, హైదరాబాద్ కర్ణాటక (ఇప్పుడు కళ్యాణ కర్ణాటక), బాంబే కర్ణాటక (ఇప్పుడు కిట్టూరు కర్ణాటక) అని మూడు భాగాలుగా చెప్పుకునే రాష్ట్రం భాషా ప్రయుక్త ప్రాతిపదికన 1956లో ఏర్పడిన తర్వాత కూడా ఈ ప్రాంతీయ ప్రత్యేకతలు, సాంస్కృతిక ముద్రలు కర్ణాటక రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. కిట్టూరు కర్ణాటకలో సంఘ పరివార్ శక్తులు కొంత పట్టు సంపాదించగలిగాయి. కాని ఒక బలమైన శక్తిగా వున్న లింగాయత్‌లు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని బ్రాహ్మణేతర ఉద్యమ తరహాను అనుసరించారు. విశేషమేమంటే వీరికి మఠాలు కేంద్రాలుగా ఉపకరించాయి. తమది ప్రత్యేక సమూహమని లింగాయత్‌లు 1940ల నాటికే ప్రకటించారు. కర్ణాటక రాష్ట్ర ఏర్పాటుకు తామే పునాది వేశామని కూడా వారి నేతల వాదన. కాంగ్రెస్ గుత్తాధిపత్యం సాగిన 70వ దశకం వరకూ వీరు చాలావరకూ ఉపేక్షా భావనకు గురైనారు. 1983లో ఎ.పి లో ఎన్టీఆర్ రంగ ప్రవేశం చేసినప్పుడే కర్ణాటక లోనూ మొదటిసారి రామకృష్ణ హెగ్డే నాయకత్వంలో జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. జాతీయంగా జనతా ప్రయోగం ముక్కలైన తర్వాత కర్ణాటకలో దక్కిన ఈ విజయం కొత్త దశను సూచిస్తుంది. అయితే ఆ దశలోనూ లింగాయత్‌లకు తగిన ప్రాధాన్యత దక్కలేదని అసంతృప్తి పెరిగింది. 1991లో తొలి లింగాయత్ ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్‌ను ముఖ్యమంత్రి పీఠం నుంచి తొలగించిన నాటి నుంచి కాంగ్రెస్ లింగాయత్‌లలో మరింత వెనకపట్టు పట్టింది. గాలి జనార్ధనరెడ్డి వంటి అక్రమ కుబేరుల అండదండలతో యెడియూరప్ప వారిని బిజెపి వైపు తిప్పుకోగలిగారు. ఈ మధ్యనే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ షట్టర్ వంటివారు అలా వచ్చిన వారే. ఇంకో వైపున జనతా శిబిరంలో లుకలుకల మధ్య లింగాయత్ వ్యతిరేక శక్తులను దేవెగౌడ సమీకరించుకోగలిగారు. ప్రధాని పదవి కూడా కొంతకాలం నిర్వహించి వచ్చిన తర్వాత ఆయన పూర్తిగా మరో వ్యవసాయ కులమైన వొక్కలింగలపై దృష్టి పెట్టారు. ఆ విధంగా దక్షిణ కర్ణాటకలో కొంత పట్టు సాధించగలిగారు.

పరివార్ ఎత్తులు

ఇక లింగాయత్‌ల ప్రత్యేక నేపథ్యం రీత్యా సంఘ పరివార్ వారిని తనతో కొనసాగించుకోవడానికి భిన్నమైన వ్యూహం అనుసరించింది. యెడియూరప్పతో పదే పదే విభేదాలు రావడానికి ఇదీ ఒక కారణం. సంప్రదాయ నాయకులను కాదని పునాది లేని వారిని ముందుకు తెచ్చి నాగపూర్ పెత్తనంతో నడిపించాలని చూడటమే. వొక్కలిగల ప్రాబల్యం గల దక్షిణ భాగంలో చిన్న చిన్న స్థానిక దేవతలను, మఠాధిపతులను పైకి లేపింది. ప్రార్థనా స్థలాలనూ ఆలయాలనూ కొత్త పేర్లతో ప్రతిష్టించింది. కాలభైరవుడు ఇలవేల్పుగా గల ఆదిచుంచనగిరి మఠం దీనికి కేంద్రంగా చేసేందుకు ప్రయత్నించింది. టిప్పు సుల్తాన్‌ను వెనక్కు నెట్టి ఉరిగౌడ, నంజేగౌడ వంటి వొక్కలిగ పూజాపురుషులను ఆకాశానికెత్తింది. ఇది ఒక విధంగా వొక్కలిగలను ఇబ్బందిలో పెట్టగా మరో విధంగా పై మఠం కూడా ఆమోదించలేకపోయింది. తమ పునాదిని కాపాడుకోవడం కోసం వొక్కలిగలు ప్రాంతీయ పునాదిని నొక్కి చెప్పడం ప్రారంభించారు. ఎన్నికల ప్రారంభంలో మూడు పార్టీలూ తమ సంప్రదాయ పునాది కన్నా ఇతరులపై ఎక్కువగా దృష్టి పెట్టాలని ప్రకటించాయి. అందుకు తగినట్టే కాంగ్రెస్ 51 శాతం టికెట్లు లింగాయత్‌లకు ఇస్తే బిజెపి 47 శాతం టికెట్లు వొక్కలిగలకు ఇచ్చింది. జెడిఎస్ ఇతర ప్రాంతాల వైపు చూడటం ఆపి తన పునాది అయిన హసన్ మాండ్యాలపైనే కేంద్రీకరించాల్సి వచ్చింది. పీష్వాల పాలన తెచ్చేందుకే యెడియూరప్పను తొలగించాని కుమారస్వామి ఆరోపించడం అందులో భాగమే. బిజెపి ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ రద్దు చేసి లింగాయత్‌లు వొక్కలిగలకు సగం సగం ఇస్తానని ఆశచూపడం ఇందులో భాగమే. అయితే ఇదిప్పుడు కోర్టులో వుంది. ముస్లింలు కూడా దూరమై కాంగ్రెస్ వైపు మొగ్గినట్టు చెబుతున్నారు. మరోవైపు వారిని తిప్పుకున్నామని బిజెపి ప్రచారం నడిపిస్తున్నది. ఈ రెండు వైపులా దాడుల మధ్య జెడి ఎస్‌ది సహాయక పాత్రగానే అందరూ అంచనా వేస్తున్నారు. బిఆర్ఎస్ కళ్యాణ కర్ణాటకలో పోటీ చేస్తుందని భావించినా చేయకుండా కుమారస్వామికి మద్దతు ప్రకటించింది. సిపిఎం అయిదు స్థానాలలో పోటీ చేస్తున్నది. తెలుగువారు అధికంగా వుండే బాగేపల్లి గతంలోనూ ఆ పార్టీ మూడు సార్లు గెల్చుకున్నది. జెడి ఎస్ అక్కడ సిపిఎంకే మద్దతు ప్రకటించింది. మజ్లిస్ మొదట అనుకున్నట్టు ఎక్కువ చోట్ల గాక పరిమితంగానే పోటీ పెట్టింది.

కాంగ్రెస్ వ్యూహాలు, జాతీయ ప్రభావం

చివరగా కాంగ్రెస్ విషయానికి వస్తే లౌకికతత్వం, జాతీయత, సామాజిక న్యాయం వంటి నినాదాలతోనే సరిపెట్టుకోవడం లేదు. హిందూత్వకు వ్యతిరేకంగా వాటిని రాజ్యాంగం లోనే పొందుపర్చామని మరీ మరీ చెబుతున్నది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రబాగా ఉపయోగపడిందని వారి అంచనాగా వుంది. రాష్ట్రానికి చెందిన దళిత నేత మల్లికార్జున ఖర్గే ఆ పార్టీ అధ్యక్షుడు కావడం సామాజిక న్యాయానికి, సమ్మిళిత దృక్పథానికి నిదర్శనమని వారంటున్నారు. నిరుద్యోగ భృతి, పేదలకు ఆహారం, పేదలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం, కుల మత భేదాలు లేని సౌకర్యాలు వంటి వాటినే ఎక్కువగా ప్రచారం చేస్తున్నది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ సంపన్న రాజకీయవేత్త మాత్రమే గాక వ్యూహ ప్రతివ్యూహాలలో ఆరితేరిన దిట్ట. తనను ముఖ్యమంత్రిని చేయాలని అధిష్టానం నిర్ణయమని అంటారు గాని సర్వేలు మాత్రం మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకే ప్రజల మొగ్గు వున్నట్టు చెబుతున్నాయి. తమకు 130 పైగా సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. దక్షిణ భారతంలో మొత్తం 130 లోక్‌సభ స్థానాలుంటే బిజెపి గరిష్టంగా తెలంగాణ కర్ణాటక కలిపి గతసారి 29 తెచ్చుకుంది. గత నాలుగు ఎన్నికల్లోనూ రాష్ట్రంలో మెజార్టీ లోక్‌సభ స్థానాలు దానివే. అయితే శాసనసభలో ఒక్కసారి కూడా పూర్తి మెజార్టీ రాక ఫిరాయింపులపై ఆధారపడింది. ఈసారి ఆ అవకాశం కూడా దాదాపు మూసుకుపోయినట్టే కనిపిస్తుంది. కర్ణాటక చేజారితే దక్షిణాదిన బిజెపి శూన్యం కావడం రాబోయే 2024 ఎన్నికలను అమితంగా ప్రభావితం చేస్తుంది.

★

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఒపెన్ ఇ-టెండరు ప్రకటన నెం.డిఆర్ఎం/వర్క్స్/బిజెడ్ఏ/10/2023, తేది.04.05.2023

భారత రాష్ట్రప తరపున, క్రింది సంతకదారులు ప్రతిపనికి ఎదురుగా పేర్కొన్న తేదీపై 15.00గం.ల వరకు దిగు వనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.:1, టెండరు నెం.ఇ-07-నార్త్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1): విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: టిఆర్ఆర్(పి)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్కసమల్‌కోట్ జంక్షన్- దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధ లొకేషన్ వద్ద అప్‌లైన్ 131.382కిమీ.లు. ఎస్‌డబ్ల్యు-1): విజయవాడ -విశాఖపట్నం సెక్షన్: టిఆర్ఆర్(పి)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధ లొకేషన్ వద్ద అప్ &డౌన్ లైన్ 21.500మీ.లు. టెండరు విలువ రూ.8,98,59,850/-, ధరావత్తు: రూ. 5,99,300/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు)నెలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:2, టెండరు నెం.ఇ-08-నార్త్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1): బిజెడ్ఏ-విఎస్‌కెపి-సెక్షన్: సిటిఆర్(పి)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా -దువ్వాడ స్టేషన్ల మధ్య డిఎన్ 582.221.585.209పై డెన్సిటి 1660నెం.ల/కిమీ. యొక్క న్యూవైడర్ బేస్ పిఎస్‌సి స్లీపర్స్‌పై న్యూ 60కెజి ఆర్260తో పిక్యూఆర్ఎస్‌తో 2.988కిమీ.లు. ఎస్‌డబ్ల్యు-2): బిజెడ్ఏ-విఎస్‌కెపి- సెక్షన్: సిటిఆర్(పి)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధప్రదేశాల వద్ద 1660నెం.ల/కిమీ యొక్క న్యూవైడర్ బేస్ పిఎస్‌సి స్లీపర్స్‌తో అప్‌లైన్‌పై టిఆర్‌టిచే 11.135కిమీ.లు. ఎస్‌డబ్ల్యు-3): బిజెడ్ఏ-విఎస్‌కెపి- సెక్షన్: సిటిఆర్(పి)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధప్రదేశాల వద్ద 1540నెం./కిమీ.యొక్క ప్రస్తుత పిఎస్‌సి5 స్లీపర్స్‌పై 52కెజి రెయిల్స్ (ఎస్‌హెచ్)తో టిఆర్ఆర్(ఎన్)-9.43కిమీ.లు మరియు 1660నెం./కిమీ.ల యొక్క న్యూవైడర్ బేస్ పిఎస్‌సి స్లీపర్స్‌పై 60కెజి రెయిల్స్(ఎస్‌హెచ్)తో టిఆర్‌టిచే 7.354కిమీ.లు. ఎస్‌డబ్ల్యు-4): బిజెడ్ఏ-విఎస్‌కెపి- సెక్షన్: టిఎఫ్ఆర్(ఎ/ఎఫ్)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధప్రదేశాల వద్ద టిబిఆర్ (లూప్‌లైన్స్-మ్యానువల్)-9.261కిమీలు & 4కిమీ యొకక పూర్తిపొడవు కొరకు బిసిఎంచే డీప్ స్క్రీనింగ్‌తోసహా ట్రాక్‌యొక్క బల్లాస్ట్ రీకాపింగ్ ద్వారా. ఎస్‌డబ్ల్యు-5): బిజెడ్ఏ-విఎస్‌కెపి-సెక్షన్: TTR(FS+TWS+WCMSC)-డిఇఎన్/నార్త్/బిజెడ్ఏ పరిధి యొక్క పుల్లా-దువ్వాడ స్టేషన్ల మధ్య వివిధప్రదేశాల వద్ద 12 సెట్స్ (1 ఇన్ 12-07 సెట్స్ & 1 ఇన్ 8.5-5సెట్స్), TTR(FS+TWS)-07 సెట్స్ (1 ఇన్ 8.5), TTRR (WCMSC) -03 సెట్స్ (1 ఇన్ 12), ఐఎంపి. ఎన్ఇజె-7 సెట్స్ మరియు గ్లుయిడ్ జాయింట్స్-240నెం.లు (60కెజి-210నెం.లు & 41కెజి- 30నెం.లు). టెండరు విలువ రూ.8,70,75,710/-, ధరావత్తు: రూ. 5,85,400/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు) నెలలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:03, టెండరు నెం.ఇ-09-నార్త్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1): అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్-డివిజన్‌క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎన్‌డిడిలో న్యూ ఫోబ్ కొరకు నిడదవోలు (2 నెం.ల) వద్ద లిఫ్టుల ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-2): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/ఎస్ఎల్ఓ సబ్-డివిజన్‌క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎస్ఎల్ఓలో అనపర్తి స్టేషన్ వద్ద పిఎఫ్ నెం.1,2 & 3 (2నెం.ల)పై లిఫ్ట ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-3): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/తుని సబ్-డివిజన్‌క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/తుని సెక్షన్‌లో న్యూఫోబ్ కొరకు ఎలమంచిలీ వద్ద (2నెం.ల)పై లిఫ్ట ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-4): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎన్‌డిడి సెక్షన్‌లో ప్లాట్‌ఫామ్స్‌పై నిడదవోలు స్టేషన్ (3 నెం.ల) వద్ద ఎస్కాలేటర్లు ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-5): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/ఎస్ఎల్ఓ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎస్ఎల్ఓ సెక్షన్‌లో సమల్‌కోట్ స్టేషన్ వద్ద పిఎఫ్ 1, 2 & 3 (ప్రతి పిఎఫ్‌పైఒకటి) ఎస్కాలేటర్లు ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-6): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/తుని సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/తుని సెక్షన్‌లో తుని (2నెం.ల) వద్ద ఎస్కాలేటర్లు ఏర్పాటుచేయుట. ఎస్‌డబ్ల్యు-7): బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ క్రింద ఎడిఇఎన్/ఎస్ఎల్ఓ సబ్ డివిజన్ క్రింద ఎస్ఎస్ఇ/వర్క్స్/ఎస్ఎల్ఓ సెక్షన్‌లో పిఠాపురం (2నెం.ల) వద్ద లిఫ్టులు ర్పాటుచేయుట. టెండరు విలువ రూ. 3,17,88,210/-, ధరావత్తు: రూ. 3,09,000/-, పూర్తిచేయు కాలవ్యవధి: 09 (తొమ్మిది)నెలలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:4, టెండరు నెం.ఇ-07-సెంట్రల్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1): బిజెడ్ఏ-డివిజన్: బిజెడ్ఏ-జిడిఆర్ సెక్షన్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఏ/పరిధిలోని ఎడిఇఎన్/బిపిపి సబ్‌డివిజన్‌లోని వివిధ ప్రదేశాల వద్ద 10.6కిమీ.ల పొడవు కొరకు టిఆర్ఆర్(పి) & 28.55కిమీ.ల పూర్తి పొడవుకొరకు పిక్యూఆర్ఎస్‌చే 14.292 కిమీ.లుమరియు టిఆర్టీచే 14.293కిమీ.లు. ఎస్‌డబ్ల్యు-2): బిజెడ్ఏ-డివిజన్: బిజెడ్ఏ-జిడిఆర్ సెక్షన్: సిటిఆర్(ఎస్)-డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఏ/పరిధిలోని ఎడిఇఎన్/బిపిపి సబ్‌డివిజన్‌లోని వివిధ ప్రదేశాల వద్ద 5.828కిమీ.ల పొడవు కొరకు టిఆర్ఆర్(పి) & 7.225కిమీ.ల పూర్తి పొడవుకొరకు మ్యానువల్‌చే 3.612కిమీ.లు మరియు టిఆర్టీచే 3.613 కిమీ.లు. టెండరు విలువ రూ.5,22,53,674/-, ధరావత్తు: రూ. 4,11,300/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు)నెలలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:5, టెండరు నెం.ఇ-07-సెంట్రల్-బిజెడ్ఏ-2023. పనిపేరు: బిజెడ్ఏ-డివిజన్: బిజెడ్ఏ-విఎస్‌కెపి సెక్షన్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఏ/పరిధిలోని ఎడిఇఎన్/ఇఇ సబ్‌డివిజన్‌లోని అప్‌లైన్‌పై 83.6 కిమీ (కిమీ.431.4-కిమీ 515) పూర్తి పొడవు కొరకు న్యూ 60కెజి/110యుటిఎస్ రైల్స్ (ఎల్‌డబ్ల్యుఆర్)తో పిఎస్‌సి6 స్లీపర్స్ 1660 డెన్సిటీపై ప్రస్తుత 60కెజి/90యుటిఎస్ రైల్స్‌యొక్క టిఆర్ఆర్(పి). టెండరు విలువ రూ. 4,83,23,571/-, ధరావత్తు: రూ.3,94,100/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు)నెలలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:6, టెండరు నెం.ఇ-11-సౌత్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1) విజయవాడ డివిజన్-గుడూరు- విజయవాడ (అప్& డౌన్): 38.938 కిమీ.ల పూర్తి పొడవు కొరకు న్యూ 60కెజి-ఆర్260 గ్రేడ్ రైల్స్ (ఎల్‌డబ్ల్యుఆర్‌తో పిఎస్‌సి6 స్లీపర్స్ 1660 డెన్సిటీపై ప్రస్తుత 60కెజి/90 యుటిఎస్ యొక్క టిఆర్ఆర్(పి). ఎస్‌డబ్ల్యు-1) విజయవాడ డివిజన్-విజయవాడ-గుడూరు సెక్షన్ : 6.651కిమీ.ల పూర్తి పొడవు కొరకు డీప్ స్క్రీనింగ్ బల్లాస్ట్ & 35 సెం.మీ.కు బల్లాస్ట్ కూషన్ పెంపుదల మరియు రీకమ్‌మెంట్‌తోకెపి ఫ్యువైడర్ సిఎస్‌సిస్లీపర్స్ 1660 నెం.లతో 60కెజి/90యుటిఎస్ రైల్స్‌క్రింద వేసిన 1660 డెన్సిటీ యొక్క ప్రస్తుత పిఎస్‌సి స్లీపర్స్ యొక్క టిఆర్ఆర్(పి)(అప్). టెండరు విలువ రూ.3,25,25,049/-, ధరావత్తు: రూ. 3,12,600/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు)నెలలు, ముగింపుతేది: 19.05.2023

క్ర.సం.:07, టెండరు నెం.ఇ-22-ఈస్ట్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఎస్‌డబ్ల్యు-1) ఏబిఎస్ స్కీమ్ క్రింద రాయనపాడు రైల్వే స్టేషన్‌లోని జెంట్స్, లేడీస్, దివ్యాంగన్ వేరుగా (13.0× 14.5 =188.50చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (10×10=100చ.మీ.ల) ప్రీమియం మోడ్యులర్ టాయిలెట్ల ఏర్పాటు. ఎస్‌డబ్ల్యు-2) ఏబిఎస్ స్కీమ్ క్రింద భీమవరం టౌన్ రైల్వే స్టేషన్‌లోని జెంట్స్, లేడీస్, దివ్యాంగన్ వేరుగా (13.0× 14.5 =188.50చ.మీ.) మరియు వెయిటింగ్ హాల్ (20×10=200చ.మీ.ల) ప్రీమియం మోడ్యులర్ టాయిలెట్ల ఏర్పాటు. టెండరు విలువ రూ. 3,16,20,561/-, ధరావత్తు: రూ.3,08,100/-, పూర్తిచేయు కాలవ్యవధి: 09 (తొమ్మిది) నెలలు, ముగింపుతేది: 15.05.2023

క్ర.సం.:08, టెండరు నెం.:ఇ-23-ఈస్ట్-బిజెడ్ఏ-2023. పనిపేరు: ఏబిఎస్ స్కీమ్ క్రింద డిఇఎన్/ఈస్ట్/బిజెడ్ఏ పరిధిలోని ఆర్‌వైపి మరియు బివిఆర్‌టి (2 స్టేషన్స్) వద్ద ప్లాట్‌ఫామ్ ఉపరితలానికి అభివృద్ధిపనులు & ఆర్‌వైపి (పిఎఫ్-1) వద్ద విస్తరణ మరియు పొడగింపు ఏర్పాటుచేయుట. టెండరు విలువ రూ.11,68,97,791/-, ధరావత్తు: రూ.34,500/-, పూర్తిచేయు కాలవ్యవధి: 09 (తొమ్మిది) నెలలు, ముగింపుతేది: 15.05.2023.

క్ర.సం.:09, టెండరు నెం.:ఇ-24-ఈస్ట్-బిజెడ్ఏ-2023. పనిపేరు: బిజెడ్ఏ డివిజన్: బిజెడ్ఏ-బివిఆర్ఎం-ఎన్‌డిడి (అప్/డౌన్/ఎస్ఎల్) సెక్షన్: ఎస్‌డబ్ల్యు-1):36.934కిమీ.ల పూర్తి పొడవు కొరకు డీప్ స్క్రీనింగ్ బల్లాస్ట్ మరియు 35సెం.మీ. బల్లాస్ట్ కూషన్ పెంపుదల & రికామ్‌మెంట్‌తోకలిపి న్యూ వైడర్ పిఎస్‌సి స్లీపర్స్ 1660 నెం.ల/కిమీ.లపై న్యూ 60కెజి /ఆర్260 గ్రేడ్ రైల్స్ (ఎల్‌డబ్ల్యుఆర్)తో పిఎస్‌సి5 స్లీపర్స్ 1540నెం./కిమీ. డెన్సిటిపై ప్రస్తుత 52కెజి/90యుటిఎస్ రైల్స్ యొక్క సిటిఆర్(పి). ఎస్‌డబ్ల్యు-2): 93.75కిమీ.ల పూర్తి పొడవు కొరకు న్యూ 60కెజి/ఆర్260 గ్రేడ్ రైల్స్ (ఎల్‌డబ్ల్యుఆర్)తో పిఎస్‌సి6 స్లీపర్స్ 1660 డెన్సిటిపై ప్రస్తుత 52కెజి/60కెజి/ 90యుటిఎస్ రైల్స్ యొక్క సిటిఆర్(పి). ఎస్‌డబ్ల్యు-3): బిజెడ్ఏ-బివిఆర్ఎం-ఎన్‌డిడి. జిడివి-ఎంటిఎం& బివిఆర్ఎం-ఎన్ఎస్ సెక్షన్: టిఎఫ్ఆర్ (ఆల్ ఫిట్టింగ్స్) : 30.663కిమీ.ల పూర్తి పొడవు కొరకు డౌన్/ఎస్ఎల్‌పై పిఎస్‌సి స్లీపర్ ట్రాక్‌పై ఫిట్టంగ్స్ యొక్క త్రూ రీజినల్. టెండరు విలువ రూ.9,66,50, 283/-, ధరావత్తు: రూ. 6,33,300/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు) నెలలు, ముగింపుతేది: 19.05.2023.

క్ర.సం.:10, టెండరు నెం.:ఇ-25-ఈస్ట్-బిజెడ్ఏ-2023. పనిపేరు: విజయవాడ డివిజన్: ఎస్‌డబ్ల్యు-1): కెఐ-బిజెడ్ఏ సెక్షన్: 6.215కిమీ.ల పూర్తి పొడవు కొరకు న్యూ 60కెజి/ఆర్260 గ్రేడ్ రైల్స్ (ఎల్‌డబ్ల్యుఆర్)తో పిఎస్‌సి6 స్లీపర్స్ 1660 డెన్సిటిపై ప్రస్తుత 52కెజి/60కెజి/ 90యుటిఎస్ రైల్స్ యొక్క సిటిఆర్(పి). ఎస్‌డబ్ల్యు-2): 1 బిజెడ్ఏ యార్డు-) 8.505కిమీ.ల పూర్తి పొడవు కొరకు డీప్ స్క్రీనింగ్ బల్లాస్ట్ మరియు 30 మీమీ.బల్లాస్ట్ కూషన్ పెంపుదల & రికామ్‌మెంట్‌తోకలిపి న్యూ వైడర్ పిఎస్‌సి స్లీపర్స్ 1660 నెం.ల/కిమీ.లపై 60కెజి /90యుటిఎస్ (ఎస్‌హెచ్) రైల్స్ (ఎస్‌డబ్ల్యుఆర్)తో పిఎస్‌సి (ఎస్‌హెచ్) స్లీపర్స్ ఎం+7/ఎం+4 డెన్సిటిపై ప్రస్తుత 90ఆర్/52కెజి(ఎస్‌హెచ్)/60కెజి (ఎస్‌హెచ్) రైల్స్ యొక్క సిటిఆర్(పి). 2) కెఐ-బిజెడ్ఏ సెక్షన్: 2.602కిమీ.ల పూర్తి పొడవు కొరకు న్యూ 52కెజి/90యుటిఎస్ (ఎస్‌హెచ్)తో ప్రస్తుత 52కెజి/60కెజి/ 90యుటిఎస్ రైల్స్ యొక్క సిటిఆర్(పి). ఎస్‌డబ్ల్యు-3): కెఐ-బిజెడ్ఏవ్ర బిజెడ్ఏ & విఎస్‌కెపి సెక్షన్: టిబిఆర్:: 3.52 కిమీ.ల పూర్తి పొడవు కొరకు బిసిఎంచే డీప్ స్క్రీనింగ్‌తోసహా ట్రాక్ యొక్క త్రూ బల్లాస్ట్. ఎస్‌డబ్ల్యు-4): బిజెడ్ఏ యార్డు: టిఆర్ఆర్ (రైల్స్): బిజెడ్ఏ యార్డు వద్ద బిజెడ్ఏ-బివిఆర్ఎం-ఎన్‌డిడి స ఎక్షన్స్ మరియు టిటిఆర్(ఎఫ్ఎస్+టిడబ్ల్యుఎస్)=4 సెట్స్ (1 ఇన్ 12=2 సెట్స్), (1ఇన్ 8.5=2 సెట్స్) మధ్య టిటిఆర్(ఎఫ్ఎస్+టిడబ్ల్యుఎస్+డబ్ల్యుసిఎంఎస్‌సి)=8 సెట్స్ (1 ఇన్ 12=7 సెట్స్)పూర్తి సెట్స్ కొరకు న్యూ 60కెజి థిక్ వెబ్ స్విచులు, లీడ్‌రైల్స్ & డబ్ల్యుసిఎంఎస్‌సి క్రాసింగ్స్‌తో రన్నింగ్‌లైన్స్‌లో ప్రస్తుత 52/60కెజి స్విచులు, లీడ్‌రైల్స్ & క్రాసింగ్స్ యొక్క టర్న్‌ఔట్ రైల్స్ రీనివల్ ద్వారా. ఎస్‌డబ్ల్యు-5): ఎడిఇఎన్/లైన్స్/బిజెడ్ఏ సబ్-డివిజన్ (427.103-427.324=0.221, 427.451-427.741=0.290 & 430.983-431.288=0.305)లో వివిధ ప్రదేశాల వద్ద అప్ & డౌన్‌పై టిఆర్ఆర్(ఫి)-0.816కిమీ.లు. టెండరు విలువ రూ.2,97,71,020/-, ధరావత్తు: రూ. 2,98,900/-, పూర్తిచేయు కాలవ్యవధి: 12 (పన్నెండు) నెలలు, ముగింపుతేది: 19.05.2023.

నిర్ణీత బిడ్డరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెవడరు ముగింపు తేది కి ముందుగా వెబ్‌సైట్: www.ireps.gov.in ను దర్శించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్), విజయవాడ.

ఒపెన్ ఇ-టెండరు ప్రకటన నెం.బి/ఇ.ఇఐఎస్/03/2023-24, తేది.04.05.2023

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకదారులు ప్రతిపనికి ఎదురుగా పేర్కొన్న తేదీపై 15.00గం.ల వరకు దిగు వనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.:1, టెండరు నెం.బి/ఇ.29/ఐ/ఇఐఎస్/05/23-24. పనిపేరు: విజయవాడ డివిజన్-అమృత్ భారత్ స్కీమ్ క్రింద 3 స్టేషన్లు అనగా ఏకెపి, ఎన్‌డిడి & ఎస్‌కెఎం స్టేషన్ల వద్ద ప్రతిపాదిత న్యూ ఫోబ్స్ కొరకు విద్యుత్ ఏర్పాట్లు మరియు 14 స్టేషన్లు అనగా SKM, OGL, CLX, BPP, EE, RYP, BVRT, NDD, APT, SLO, YLM, AKP, TUNI, CCT రైల్వే స్టేషన్ల వద్ద జెన్స్, లేడీస్, దివ్యాంగజన్ & వెయిటింగ్ హాల్ కొరకు వేరుగా ప్రతిపాదిత ప్రీమియం మోడ్యూల్ టాయిలెట్లు విద్యుతు ఏర్పాట్లు చేయుట. టెండరు విలువ రూ. 32255392/-, ధరావత్తు/బిడ్ సెక్యూరిటీ: రూ.311300/-, పూర్తిచేయు కాలవ్యవధి: 09 (తొమ్మిది) నెలలు, టెండరు పత్రం ధర: నిల్, ముగింపుతేది: 29.05.2023.

క్ర.సం.:2, టెండరు నెం.బి/ఇ.29/ఐ/ఇఐఎస్/06/23-24. పనిపేరు: విజయవాడ డివిజన్-బిజెడ్ఏ డివిజన్‌పైగల ఎయిర్‌కాలనీ (ఎస్టీపిఎం), బిజెడ్ఏ, జిడిఆర్ & ఇతర లొకేషన్ల వద్ద స్విచురూమ్‌లతోకలిపి సబ్ స్టేషన్లకు అభివృద్ధిపనులు. టెండరు విలువ రూ. 16885664/-, ధరావత్తు/బిడ్ సెక్యూరిటీ: రూ.234400/-, పూర్తిచేయు కాలవ్యవధి: 06 నెలలు, టెండరు పత్రం ధర: నిల్, ముగింపుతేది: 29.05.2023.

క్ర.సం.:3, టెండరు నెం.బి/ఇ.29/ఐ/ఇఐఎస్/07/23-24. పనిపేరు: విజయవాడ డివిజన్‌పైగల యుజి కేబుల్స్ & ఇతర ఇక్విప్‌మెంట్‌కు ఎల్టీ ఓహెచ్ లైన్స్ యొక్క అప్‌గ్రేడేషన్. టెండరు విలువ రూ. 9954649-, ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ: రూ.199100/-, పూర్తిచేయు కాలవ్యవధి: 06 నెలలు, టెండరు పత్రం ధర: నిల్, ముగింపుతేది: 29.05.2023.

క్ర.సం.:4, టెండరు నెం.బిబి/ఇ.29/ఐ/ఇఐఎస్/08/23-24. పనిపేరు: విజయవాడ డివిజన్‌పైగల ఎలక్ట్రికల్ అసెట్స్ అనగా బిఎల్‌డిసి ఫ్యాన్స్, ట్రాన్స్‌ఫార్మర్లు, ఏసీలు మరియు ఎర్త్ పిట్స్ యొక్క రిప్లేస్‌మెంట్. టెండరు విలువ రూ.18380231/-, ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ: రూ.241900/-, పూర్తిచేయు కాలవ్యవధి: 06 నెలలు, టెండరు పత్రం ధర: నిల్, ముగింపుతేది: 29.05.2023.

నిర్ణీత బిడ్డరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేది కి ముందుగా వెబ్‌సైట్: www.ireps.gov.in ను దర్శించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్, (ఎలక్ట్రికల్), విజయవాడ.

పారదర్శకత, న్యాయం కల్పించలేని కేంద్ర సర్కారు

- **హిందూయేతర గొంతులను అణచివేస్తున్న హింసాత్మక హిందూ జాతీయవాదం**
- **లాన్సెట్ ఎడిటోరియల్**

న్యూఢిల్లీ : దేశంలో పారదర్శకత, సమగ్రత, న్యాయం పట్ల నిబద్ధత ప్రదర్శించడంలో మోడీ సర్కారు విఫలమైందని మెడికల్ జర్నల్ ది లాన్సెట్ తన ఎడిటోరియల్‌లో వివరించింది. అలాగే భారత్ బలీయమైన అవకాశాలను చేజార్చుకునే ప్రమాదంలో ఉన్నదని పేర్కొన్నది. కోవిడ్–19కు సంబంధించిన అధికారిక సమాచారంపై మోడీ ప్రభుత్వం విశ్వాసాన్ని చూరగొనలేదని వివరించింది. "అధికారిక గణాంకాలు 5.30 లక్షల కంటే ఎక్కువ మరణాలను సూచించాయి అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) 2020, 2021 ఏడాదిల్లో 47 లక్షల కంటే ఎక్కువ మరణాలు ఉన్నాయని అంచనా వేసింది" అని లాన్సెట్ పేర్కొన్నది.

గతేడాది ది లాన్సెట్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం జనవరి 1, 2020 నుంచి డిసెంబర్ 31, 2021 మధ్య కోవిడ్ మరణాలు అత్యధికంగా 40.7 లక్షలుగా ఉన్నాయి. కోవిడ్–19 కారణంగా దేశంలో మరణాల సంఖ్య అధికారిక సంఖ్య కంటే ఐదు నుంచి ఏడు రెట్లు ఎక్కువగా ఉండొచ్చని అప్పట్లో ది ఎకానమిస్ట్ నివేదిక వెల్లడించింది. అయితే, భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆ సమయంలో సదరు నివేదిక సమాచారాన్ని తోసిపుచ్చింది. మహమ్మారి సమయంలో విమర్శలను సెన్సార్ చేస్తూనే అటువంటి గణాంకాల ప్రచురణను ఆలస్యం చేయడానికి భారత ప్రభుత్వ ప్రయత్నం దాని సమగ్రతను తీవ్రంగా దెబ్బతీసిందని లాన్సెట్ సంపాదకీయం పేర్కొన్నది.

ఇటు వాతావరణ మార్పులను అరికట్టడంలోనూ మోడీ ప్రభుత్వ విధానాలు విరుద్ధంగా ఉన్నాయని వివరించింది. మోడీ నాయకత్వంలో భారత్‌లో పౌర సమాజం నిర్వీర్యం చేయబడుతున్నదని, "హింసాత్మక హిందూ జాతీయవాదం హిందూయేతర గొంతులను అణచివేస్తున్నది" అని సంపాదకీయం వివరించింది.

2014లో మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత్‌లో పత్రికా స్వేచ్ఛ దిగజారిందని వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌ను ది లాన్సెట్ ఉటంకించింది. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాలలో భారత్ ఈ ఏడాది 161 స్థానానికి (గతేడాది 150వ స్థానం) పడిపోయింది. "చర్చకు చోటు లేనప్పుడు క్రియాశీలత, జవాబుదారీతనం అసాధ్యం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ స్థానం ప్రమాదంలో ఉన్నది. అంతిమంగా ప్రపంచ వేదికపై ఏదైనా దేశం నాయకత్వం దాని విశ్వసనీయతపై ఆధారపడి ఉంటుంది" అని లాన్సెట్ వివరించింది.

భారత్‌లో "ప్రజాస్వామ్య తిరోగమనం" గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ ఫైనాన్షియల్ టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్ అనే రెండు విదేశీ వార్త పత్రికలలో సంపాదకీయాలు వచ్చిన రెండు వారాల తర్వాత మోడీ ప్రభుత్వంపై లాన్సెట్ ఎడిటోరియల్ కథనం రావటం గమనార్హం. రాహుల్ గాంధీని దోషిగా తేల్చడం, పార్లమెంటులో ఆయనపై వేటు, 2002 గుజరాత్ అల్లర్ల నరోడా గామ్ మారణహోమంలోని నిందితులందరినీ నిర్దోషులుగా తేల్చిన అంశాలపై వార్తాపత్రికలు దృష్టి సారించాయి.

కేరళలో పేదల కల సాకారం

- **20 వేల మందికి గృహవసతి**

కొచ్చి: కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం తాను పేదల పక్షపాతినన్న వాస్తవాన్ని మరోసారి నిరూపించుకుంది. నివసించడానికి ఇళ్లు లేని 20,073 కుటుంబాలకు గూడు కల్పించింది. దీంతో 'లైఫ్' మిషన్‌లో భాగంగా ఇప్పటివరకూ 3,42,224 మంది లబ్దిదారులకు గృహవసతి కల్పించినట్లు అయింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలందరికీ గృహవసతి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం 2016లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

రాష్ట్రంలో మొత్తం 4.32 లక్షల మందికి పక్కా ఇళ్లు లేవని, వీరిలో 1.58 లక్షల మందికి భూమి కూడా లేదని రాష్ట్ర ప్రణాళికా బోర్డు అంచనా వేసింది. వీరిలో 44 వేల మంది శిథిలమైన ఇళ్లలో జీవిస్తున్నారు. బోర్డు అంచనాల తర్వాత లబ్దిదారుల సంఖ్య 4.72 లక్షలకు పెంచారు. ఈ నెల 4న పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భంలోనే 41,439 కొత్త ఇళ్ల నిర్మాణానికి ఒప్పందం కూడా జరిగింది. సొంత ఇంటి కలను చాలా మంది సాకారం చేసుకోలేకపోతున్నారని, రాష్ట్రంలో సొంత ఇల్లు లేని వారంటూ ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. 2022కు ముందే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కోవిడ్ కారణంగా జాప్యం జరిగింది. రాష్ట్రంలో 68,568 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నదని స్థానిక సంస్థల శాఖ మంత్రి, లైఫ్ మిషన్ ఛైర్మన్ ఎంబి రాజేష్ తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 16,557.46 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, ప్రాజెక్టులు తమ ఘనతేనంటూ కొందరు బీజేపీ నేతలు గొప్పలు చెప్పుకోవడాన్ని ఆయన ఖండించారు. వివిధ పథకాలలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను ఆయన వివరించారు.

కేరళపై విషం చిమ్ముతున్న బిజెపి నేతలు

న్యూఢిల్లీ : మానవాభివృద్ధి సహ పలు రంగాలలో రోల్‌మోడల్‌గా నిలిచిన కేరళ రాష్ట్రాన్ని దెబ్బతీసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేయని ప్రయత్నం అంటూ లేదు. కర్నాటక ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగిస్తున్న మోడీ రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయాంలో సాధించిన విజయాలను ఏకరవు పెట్టడానికి బదులు 'ది కేరళ స్టోరీ' చిత్రాన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. కేరళలోని 32 వేల మంది మహిళలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చారని, ఆ తర్వాత వారిని ఐసిస్ ఉగ్రవాద సంస్థలో చేరారని ఆ చిత్రంలో చూపారు. అయితే దీనిపై వివాదం చెలరేగడంతో '32 వేలు' అనే సంఖ్యను టీజర్ నుండి తొలగిస్తామంటూ చిత్ర నిర్మాతలు కేరళ హైకోర్టుకు హామీ ఇచ్చారు. అయినప్పటికీ ప్రధాని మోడీ తన దుష్ప్రచారాన్ని మాత్రం ఆపలేదు.

కేరళలో జరిగిన ఉగ్ర కుట్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తీశారని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఉగ్రవాదానికి అండగా నిలిచిందని ఆరోపించారు. తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు.

అయితే మోడీ 'సుభాషితాలు' గురించి గుర్తుకు తెస్తున్నారు. 2002లో గుజరాత్‌లో జరిగిన మతోన్మాద హింసాకాండపై బీబీసీ ప్రసారమైన డాక్యుమెంటరీ లింకును ట్విటర్, యూట్యూబ్‌లో పలువురు షేర్ చేయగా దానిని తొలగించాలంటూ మోడీ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. దీనిని ప్రదర్శించిన కొందరు యూనివర్సిటీ విద్యార్థులపై క్రమశిక్షణ చర్యలు సైతం తీసుకుంది. అయితే బీబీసీ డాక్యుమెంటరీ ఎత్తిచూపిన వాస్తవాలను మాత్రం మోడీ ప్రభుత్వం ఎన్నడూ ఖండించలేదు. అదే 'ది కేరళ స్టోరీ' సినిమా విషయానికి వస్తే '32 వేలు' అనే సంఖ్యను తొలగించేందుకు నిర్మాతలు అంగీకరించినా ప్రధాని మాత్రం తన విమర్శల జడివాన ఆపడం లేదు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో ఉన్న మోడీ కేరళ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారు. కేరళపై మోడీ ఆరోపణలు గుప్పించడం ఇది మొదటిసారి కాదు. 2016లో కేరళలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ కేరళ, సోమాలియాలలో పరిస్థితులను పోల్చారు. కేరళలో గిరిజన బాలల మరణాల రేటు సోమాలియాలో కంటే దారుణంగా ఉందని ఆరోపించారు. దీనిపై కేరళీయులు పెద్ద ఎత్తున ట్విటర్ వేదికగా మోడీపై విమర్శనాస్త్రాలు సంధించారు. మోడీ వ్యాఖ్యలకు ఆధారాలు లేవని తెలిపారు. ఇంత జరిగినా కేరళపై మాత్రం ప్రధాని మోడీ నిరాధారమైన విమర్శలు చేయడం మానడం లేదు.

పుణెలో అగ్నిప్రమాదం..

- **ముగ్గురు మృతి**

పుణె: మహారాష్ట్రలోని పుణె నగరంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణెలోని వఘోలి ఏరియాలోగల డెకరేషన్ సామాగ్రిని నిలువ ఉంచే గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. మంటలను ఆర్పిన అనంతరం గోడౌన్‌లో పరిశీలించగా ముగ్గురి మృతదేహాలను గుర్తించినట్టు తెలిపారు.

80 ఏళ్ల న్యాయ పోరాటం..

- **93 ఏళ్ల వయసులో కేసు గెలిచిన వృద్ధురాలు**

ముంబయి: దక్షిణ ముంబైకి చెందిన 93 ఏళ్ల వృద్ధురాలు ఎలిస్ డిసౌజా 83 ఏళ్ల క్రితం తాను కోల్పోయిన ఫ్లాట్స్ కోసం కోర్టుల్లో సుదీర్ఘ పోరాటం చేసి ఎట్టకేలకు విజయం సాధించారు. ఈ నెల 4న కేసు విచారణ జరిపిన బాంబే హైకోర్టు పిటిషనర్‌కు తన ఫ్లాట్స్‌ను హ్యాండ్ ఓవర్ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దక్షిణ ముంబైలోని ఎలిస్ డిసౌజాకు రూబీ మాన్షన్‌లో రెండు ఫ్లాట్స్ ఉన్నాయి. 1942 మార్చి 28న ఆమె తన రెండు ఫ్లాట్స్‌ను బ్రిటిష్ ప్రభుత్వ అధికారులకు కోల్పోయింది. అప్పటి భారత రక్షణ చట్టం కింద ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ ఆస్తులను ఆక్రమించుకునేందుకు బ్రిటిష్ పాలకులు అనుమతించారు. దాంతో ఆమె తన రెండు ఫ్లాట్స్‌ను కోల్పోవాల్సి వచ్చింది. దాంతో ఆమె గత 80 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ పోరాడుతోంది. అప్పుడు అధికారి కబ్జాలో ఉన్న ఫ్లాట్స్ ఇప్పుడు ఆయన వారసుల కబ్జాలో ఉన్నాయి. డిసౌజా బాంబే హైకోర్టును ఆశ్రయించి ఎట్టకేలకు విజయం సాధించారు.

ఎలక్ట్రికల్ (టిఆర్డీ/కన్‌స్ట్రక్షన్) ఇ-టెండరు ఆహ్వాన ప్రకటన (http://ireps.gov.in ద్వారా)

భారత రాష్ట్రపతి తరపున, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క టు ప్యాకెట్ సిస్టం లో దిగువ పనులకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01, టెండరు నెం.: E29CTrDSC_03-2023-24 Dt.03.05.2023, పనిపేరు: ద.మ.రైల్వేలోని సిఇఇ/సి/ఎస్‌సి పరిధిలోని వివిధ కన్‌స్ట్రక్షన్ సైట్స్/ సెక్షన్ వద్ద ప్రాజెక్టు సూపర్ విజన్ సర్వీసులు (సిఎస్ఎస్) ఏర్పాటు. అంచనా విలువ రూ.21,33,38,739.88/-, ధరావత్తు/ బిడ్ సెక్యూరిటీ: రూ.12,11,700.00/-, పూర్తిచేయు కాలవ్యవధి: 36 నెలలు, టెండరు పత్రం ధర: ఆన్‌లైన్ టెండరు పత్రాలను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ముగింపుతేది: 20.06.2023న 15.00గం.లకు.

1. బిడ్ పత్రం మరియు ఇతర వివరాలకు, దయచేసి వెబ్‌సైట్: https://ireps.gov.in కు లాగిన్ అవ్వండి.
2. కాంట్రాక్టర్లు ఐఆర్ఇపిఎస్ పోర్టల్‌పై లభించు ఆన్‌లైన్ పేమెంట్ విధానాలు అనగా నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు ద్వారా మాత్రమే ధరావత్తునకు ఈ టెండరుపై చెల్లింపులు చేయాలి మరియు డిమండ్ డ్రాఫ్టు, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీట్, ఎఫ్‌డిఆర్ మొ॥న వాటి ద్వారా మ్యానువల్ చెల్లింపులు అనుమతించబడవు
3. టెండరు ముగింపుకు పదిహేను రోజుల కాలవ్యవధికి ముందుగా టెండరు సమర్పించు సమయంలో వారి ఆఫర్లను ఆన్‌లైన్ ద్వారా టెండరుదారులు సమర్పించవచ్చు.
4. టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేది వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేబడును) కొరకు టెండరుదారులు గమనించాలి.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్

టెండరు ప్రకటన నెం.02/డబ్ల్యుడబ్ల్యుఎస్/ఆర్‌వైపిఎస్/2023-24, తేది.05.05.2023

భారత రాష్ట్రపతి తరపున, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీరు/ ఆర్‌వైపిఎస్, దక్షిణ మధ్య రైల్వే/ వ్యాగన్ వర్కింగ్, గుంటుపల్లి-521 241 వారు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం: 01, టెండరు నెం.GR/M/193/Epoxy/02/2023-24, వివరణ& పరిమాణం: పని పరిధి ప్రకారం వర్క్‌షాప్, గుంటుపల్లి, దక్షిణ మధ్య రైల్వే వద్ద బిసిఎఫ్‌సి వ్యాగన్స్ & బిసిఎన్‌హెచ్ఎల్ వ్యాగన్స్ పై వెల్డెడ్ జాయింట్స్‌పైగల ఇపోక్సి హెవీడ్యూటీ, నాన్-ఇంఫ్లెమబుల్ మరియు వాటర్ రూఫ్‌కోటింగ్ సరఫరా & అప్లికేషన్. పూర్తిచేయు వ్యవధి: 12 నెలలు, టెండరు విలువ:రూ.46,21,568.44, టెండరు పత్రం ధర: రూ.నిల్, డిపాజిట్‌చేయు ధరావత్తు: రూ.92,400/-, ఆఫర్ చెల్లుబాటు: తెరుచు తేది నుండి 60 రోజులు, టెండరు రకం: ఐఆర్‌జిసిసి-2022చే గవర్నర్‌చేసిన పనుల టెండరు. టెండరింగ్ సిస్టమ్: ఒపెన్ టెండరు-పనులు, సింగిల్ ప్యాకెట్, స్వభావిక తీరు పనులు: వర్తించవు. బిడ్ ముగింపు తేది & సమయం: 30.05.2023 15.00గం.లు. బిడ్ తెరుచు తేది& సమయం: 30.05.2023న 15.15గం.లకు.

క్ర.సం: 01, టెండరు నెం:జిఆర్/ఎం/194/డోర్స్/02/2023, వివరణ& పరిమాణం: వర్క్‌షాప్, గుంటుపల్లి వద్ద 24 నెలల కాలవ్యవధి కొరకు పని పరిధి ప్రకారం పరిమాణం 5440 వ్యాగన్స్, బాక్స్‌ఎన్ & బ్యాక్స్‌ఎన్‌హెచ్ఎల్ వ్యాగన్స్ యొక్క అన్ని వెరియంట్లలోపై డోర్ యొక్క బ్లాకింగ్ & పరిమా 1090 వ్యాగన్స్, బిసిఎన్‌హెచ్ఎల్ వ్యాగన్స్ పై మరమ్మత్తులు.
పూర్తిచేయు వ్యవధి: 24 నెలలు, టెండరు విలువ:రూ. 3,17,72,036/-, టెండరు పత్రం ధర: రూ.నిల్, డిపాజిట్‌చేయు ధరావత్తు: రూ.3,08,900/-, ఆఫర్ చెల్లుబాటు: తెరుచు తేది నుండి 60 రోజులు, టెండరు రకం: ఐఆర్‌జిసిసి-2022చే గవర్నర్‌చేసిన పనుల టెండరు. టెండరింగ్ సిస్టమ్: ఒపెన్ టెండరు-పనులు, సింగిల్ ప్యాకెట్, స్వభావిక తీరు పనులు: వర్తించవు. బిడ్ ముగింపు తేది& సమయం: 30.05.2023 15.00గం.లు. బిడ్ తెరుచు తేది& సమయం: 30.05.2023న 15.15గం.లకు.

టెండరు పత్రం మరియు సవరణ ఏవేని ఉన్నచో
టెండరు పత్రం మరియు ఏవేని మార్పులు/ సవరణ కొరకు వెబ్‌సైట్: https://ireps.gov.in ను దర్శించండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీరు, వ్యాగన్ వర్క్‌షాప్/ గుంటుపల్లి
A0656

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-4, ఫోన్: 0863-2337730

ఇ-వేలం ద్వారా వాహనం అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని **"యధాతథ స్థితి"** లో వాహనము లోన్ తాలూకు అసలు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఆన్‌లైన్ వేలమును అహ్వానించడమైనది.

ఋణగ్రహీత పేరు & అకౌంట్ నెం.	వాహనము మోడల్	వాహనము నెం.	రిజర్వు ధర & ధరావత్తు
1) శ్రీ షేక్ ఆదమ్ షాఫీ అకౌంట్ నెం.38728840476	MAHINDRA SCORPIO S5 MH 2W120 Diesel Car - 2019	AP39 CS 8972	రూ.7,60,000/- రూ.76,000/-
2) మిస్ ఆళ్ళ సౌభాగ్యలక్ష్మి అకౌంట్ నెం.38773097885	INNOVA CRYSTA 2.4 V Diesel Car - 2019	AP39 CL 5225	రూ.14,60,000/- రూ.1,46,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 16-05-2023, సమయం మ॥ 12.00 గం.లకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 15-05-2023, సా॥ 04.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర వీలైనంత త్వరగా చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) 12.05.2023 తేదిన ఉ.10 గం.ల నుండి 12 గం.ల వరకు వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. చీఫ్ మేనేజర్ : 70930 53666, రికవరీ ఏజెంట్: 9347544565. 5) ఇతర వివరములకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆర్ఏసిపిసి, కన్నవారితోట, గుంటూరు, ఫోన్ : 0863-2337730 నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222 నందు సంప్రదించవచ్చును. ధరావత్తును చెల్లించు ఖాతా నెం.37608342919, (IFSC : SBIN0005256), అకౌంట్ పేరు : Parking A/c with INB

తేది : 06.05.2023, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, SBI, RACPC, గుంటూరు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
పోరంకి బ్రాంచి, టివిఆర్ కాలనీ, పోరంకి, విజయవాడ. కృష్ణా జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 521137

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోరంకి శాఖ ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జిలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన **బకాయి మొత్తము రూ. 26,59,110.03 /- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నూట పది రూపాయల మూడు పైసలు మాత్రమే)** (నోటీసు తరువాత రికవరీ చేయబడిన మొత్తాన్ని తీసివేయాలి) తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోరంకి శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 25-05-2023న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) శ్రీ కర్నాటి దుర్గారావు (అప్లికెంట్), తండ్రి : రాఘవులు, డోర్ నెం. 76-8/1-12/2, టెలిఫోన్ కాలనీ, భవానీపురం, విజయవాడ - 520012. **2) శ్రీమతి కర్నాటి పుష్ప,** (సహ ఋణగ్రహీత), భర్త : కర్నాటి దుర్గారావు, డోర్ నెం. 76-8/1-12/2, టెలిఫోన్ కాలనీ, భవానీపురం, విజయవాడ - 520012. **3) శ్రీ కర్నాటి దుర్గారావు (అప్లికెంట్),** తండ్రి : రాఘవులు, డోర్ నెం. 115/సి, (దగ్గరి డోర్ నెం. 3-456), ఉండవల్లి జామాయిల్ తోట రోడ్డు, ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్, ఉండవల్లి గ్రామం, ఉండవల్లి మండలం, ఎస్ఆర్ఓ, గుంటూరు జిల్లా. **4) శ్రీమతి కర్నాటి పుష్ప,** (సహ ఋణగ్రహీత), భర్త : కర్నాటి దుర్గారావు, డోర్ నెం. 115/సి, (దగ్గరి డోర్ నెం. 3-456), ఉండవల్లి జామాయిల్ తోట రోడ్డు, ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్, ఉండవల్లి గ్రామం, ఉండవల్లి మండలం, ఎస్ఆర్ఓ, గుంటూరు జిల్లా.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, ఉండవల్లి గ్రామం & పంచాయితీ, ఉండవల్లి జామ ఆయిల్ తోట రోడ్డు, డి.నెం. 115/సి, దగ్గరి డి.నెం. 3-456 వద్ద మొత్తం 103.685 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందు అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 51.84 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఫస్ట్ ఫ్లోర్ ఆర్‌సిసి నివాస భవనం. **హద్దులు : తూర్పు :** విక్రేతలకు చెందిన ఆస్తి, **దక్షిణం :** విక్రేతలకు చెందిన ఆస్తి, **పడమర :** మున్నంగి ప్రకాష్ రెడ్డి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** 18 అ॥ వెడల్పు గల జాయింట్ రోడ్డు.

రిజర్వుధర (రూ.) : 25,50,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 2,55,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు అధీకృత అధికారి మొబైల్ నెం. **94913 70200, Mail ID: UBIN0533009@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 04-05-2023, ప్రదేశం : పోరంకి — సం/- అథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పోరంకి శాఖ

MANAPPURAM HOME FINANCE LTD. — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర.సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుని పేరు/లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & మొత్తం బకాయిలు
1	రవి కుమార్ బోడపాటి, బోడపాటి శ్రీదేవి/ MO90LALONS000005000161/ విజయవాడ	డో.నం.3-13, మూల్యాంకనం నం.337, ఆర్.ఎస్.నం.425/5 వెదూరు పావలూరు గ్రామం హెచ్/ఓ. ముస్తబాషా గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521107	11-04-2023	17-04-2023 & Rs.535175/-
2	సాదిక్ షేక్, షేక్ ఆయేషా, షేక్ ఆసిఫా/ SVIJA0003248/విజయవాడ	ఆర్.ఎస్.నం.119/1సి1, వార్డు నం.7, డో.నం.7-1 (6), అమరావతి గ్రామం, అమరావతి గ్రామ పంచాయతీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-522020	11-04-2023	17-04-2023 & Rs.449443/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు U/s. 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు U/s. 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 07.05.2023, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- ఆధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal — పిరామల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ గా పేర్కొనబడినది) సిఐఎన్ : U65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి భవనం, పిరామల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం: డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. రోహన్ సావంత్-9833143013.

ఇ-వేలం విక్రయ నోటీసు- తదుపరి అమ్మకం

పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్ఎఫ్ఎల్‌గా పేర్కొనబడినది) యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2022 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. 'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే" ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న క్రింది సంతకందారుచే ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు సమయం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (28.04.2023)
లోన్ కోడ్ నం.: 02400006229, విజయవాడ (శాఖ), రవి కుమార్ చలసాని (రుణగ్రహీత), సుష్మ చలసాని (సహ రుణగ్రహీత1)	తేది : 12.05.2021 రూ.16,92,245/- (పదహారు లక్షల తొంభై రెండు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్-520002, చల్లపల్లి, లక్ష్మీపురం చల్లపల్లి వద్ద షుగర్ ఫ్యాక్టరీ, మంగళపురం రోడ్డు వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ప్లాట్ నం.1 మరియు 2, ఎల్.పి.నం. 148/2015/విజెఎ, సరిహద్దులు: ఉత్తరం: 40' అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.3, తూర్పు: ఇతరుల సైట్, పడమర: 40' అడుగుల రోడ్డు.	రూ.20,70,000/- (ఇరవై లక్షల డెభై వేల రూపాయలు మాత్రమే)	రూ.2,07,000/- (రెండు లక్షల ఏడు వేల రూపాయలు మాత్రమే)	రూ.23,58,751/- (ఇరవై మూడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల యాభై ఒక రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.: 02400006524, విజయవాడ (శాఖ), దుర్గ చింతలచెరువు (రుణగ్రహీత), సునీల్ చింతలచెరువు (సహ రుణగ్రహీత1)	తేది : 26.07.2019, రూ.25,68,572/- (ఇరవై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల డెభై రెండు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్ 520008, కృష్ణ, విజయవాడ, కృష్ణ (జి), పెనమలూరు మండలం, తాడిగడప (గ్రా), రామాలయం వీధి, సద్గురు టవర్స్, 2వ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్ఎఫ్-203 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి, సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.203 మరియు ఫ్లాట్ 204 మధ్య ఉమ్మడి గోడ, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్ మరియు మెట్లకేస్.	రూ.19,17,000/- (పంతొమ్మిది లక్షల పదిహేడు వేల రూపాయలు మాత్రమే)	రూ.1,91,700/- (ఒక లక్షా తొంభై ఒక వేల ఏడు వందల రూపాయలు మాత్రమే)	రూ.42,83,255/- (నలభై రెండు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం.10600001469, గుంటూరు (శాఖ), ఖలీల్ షేక్ (రుణగ్రహీత), ఆసియ షేక్ (సహ రుణగ్రహీత1)	తేది : 19.12.2019 రూ.27,89,571/- (ఇరవై ఏడు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల డెభై ఒక రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్ 522034 గుంటూరు, గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, లామ్ పంచాయతీ, అమరావతి రోడ్డు లామ్ సెంటర్ వద్ద, శ్రీ శ్రీనివాస నార్త్ సిటీ డో.నం.125, 4వ అంతస్తు, ఫ్లాట్ నం.508, ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి, సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్.	రూ.17,00,000/- (పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.1,70,000/- (ఒక లక్షా డెభై వేల రూపాయలు మాత్రమే)	రూ.43,74,494/- (నలభై మూడు లక్షల డెభై నాలుగు వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)
లోన్ కోడ్ నం. 02400005624, విజయవాడ (శాఖ), ఉష కిరణ్ కోక (రుణగ్రహీత), వెంకట నాగ మహేష్ కోక (సహ రుణగ్రహీత 1)	తేది: 22.05.2021 రూ.24,69,453/- (ఇరవై నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్ 521001, కృష్ణ, మచిలీపట్నం, ఇంగ్లీష్‌పాలెం, అప్పర లాడ్జి యొక్క వెనుక వైపు ఏరియా, షాదీఖానా రోడ్డు ఏరియా, కోకావారి వీధి, వార్డు నం.18, డో.నం.18/299 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఉన్న పరిధి, సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల యొక్క డో.నం.18/278 మరియు ఇతరుల యొక్క ఇల్లు, దక్షిణం: ఇతరుల యొక్క ఇల్లు మరియు డో.నం.18/299 భాగం, తూర్పు: డోనర్స్ స్థలం లో ఉన్న ఆస్తి, పడమర: రోడ్డు మరియు కె.ఎన్.ఎస్.ఎస్.ఎస్. రావు యొక్క ఇల్లు.	రూ.30,24,000/- (ముప్పై లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మాత్రమే)	రూ.3,02,400/- (మూడు లక్షల రెండు వేల నాలుగు వందల రూపాయలు మాత్రమే)	రూ.33,51,314/- (ముప్పై మూడు లక్షల యాభై ఒక వేల మూడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 23.05.2023, ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 22.05.2023, సా॥ 4.00గం.లకు ముందు.

వేలం యొక్క నియమాలు & నిబంధనలు :
అమ్మకం అనునది దిగువ వివరాల నియమాలు& నిబంధనల ప్రాతిపదికన ఉంటుంది:
1. ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు అమ్మబడదు. 2. సింగిల్ బిడ్డరు విషయంలో, బిడ్డరుదారు/కొనుగోలుదారు రూ.10,000/-ల పెంపుదల మొత్తాలతో బిడ్ చేయవలెను. 3. వేలం/బిడ్డింగ్ సర్వీస్ ప్రొవైడర్ అనగా., కంపెనీ పేరు: మెసెర్స్.4క్లోజర్, రిప్రెజెంటివ్ పేరు: శ్రీమతి. రేఖా కిరణ్ సంప్రదించాల్సిన నం.: 8142000030, సైటు: https://bankeauctions.in/ యొక్క వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా మాత్రమే చేపట్టబడుతుంది. 4. ఇందు పై షెడ్యూలులోని సెక్యూర్డ్ అసెట్స్ సైన వివరాలతో జాగ్రత్త వహించండి. ఈ ప్రకటనలో ఏవేని తప్పులు, లోపాలు లేదా తప్పుఒప్పుల కొరకు అధీకృత అధికారి జవాబుదారి కాదు. 5. ఆసక్తిగల బిడ్డరుదారులు ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనుటకు ముందు వారి బిడ్స్ దాఖలుచేయుటకు ముందు ఇ-వేలం అమ్మకం కొరకు వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు పోర్టల్ https://bankeauctions.in/ ద్వారా పోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇందు పై ఇచ్చిన ఆస్తికి ఎదురుగా పేర్కొన్నట్లుగా సంబంధిత ఆస్తి కొరకు సదరు అధీకృత అధికారిని సంప్రదించవలెను. 6. వేలం అమ్మకం అనునది రిజర్వు ధరకు పై బడి ఒక ఇంక్రిమెంట్‌తో మరియు ఇందు పై చూపిన కనీస పెంపుదల మొత్తాలతో వారి ఆఫర్‌ను మెరుగుపరుచుకొనుట ద్వారా బిడ్డర్లు వారంతట వారుగా బిడ్ చేయవలెను. **7. కెవైసి తోపాటు నిర్ణీత టెండరు ఫారాలలో పూర్తిగా నింపిన బిడ్‌ఫారం మరియు టెండరు/సీల్డు బిడ్/ఆఫర్‌ను 'పిరామల్ క్యాపిటల్& హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్' లేదా పిసిహెచ్ఎఫ్ఎల్ పేరున సంబంధిత బ్రాంచికి 22.05.2023న లేదా ముందుగా సా॥ 4:00గం.లకు ముందు 10% దరావత్తు (ఇఎండి)ని డిడిగా దాఖలుచేయవలెను.** ఎ) సంబంధిత అధీకృత అధికారిచేత వెరిఫికేషన్ కొరకు అందుబాటులోగల పత్రాల ఒరిజినల్స్, భారత ప్రభుత్వంచే జారీచేయబడిన, ఆసక్తిగల బిడ్డరుల ఫోటో కలిగియున్న గుర్తింపు కార్డు మరియు నివాస చిరునామా మరియు పాన్ కార్డు యొక్క స్వంత ధృవీకరణగల ట్రూ కాపీ. బి) ఆసక్తిగల బిడ్డరుదారుల మొబైల్ నం. మరియు ఇ-మెయిల్ చిరునామా. సి) ధరావత్తును తిరిగి పొందు నిమిత్తం ఆసక్తిగల బిడ్డరుదారుల బ్యాంకు ఖాతా వివరాలు.
8. ఆసక్తిగల బిడ్డరుదారులు లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను నెలకొల్పుటకు, డేటాను అప్‌డేట్‌చేయుటకు, బిడ్ దాఖలుచేయుటకు, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ పై శిక్షణ మొ॥ వాటి కొరకు అవసరమైన సహాయం కొరకు, సంప్రదించండి: **శ్రీమతి.రేఖాకిరణ్ : సంప్రదించాల్సిన నం.:8142000030,** హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: **info@bankeauctions.in** మరియు **ఏవేని ఆస్తికి సంబంధించిన సందేహాల కొరకు సంప్రదించగలరు: పిసిహెచ్ఎఫ్ఎల్ అధీకృత అధికారి-దుర్గా విజయ ప్రసాద్ వనచర్ల-9493330003 పై ఏదేని పనిదినమున ఆఫీసు పనివేళల్లో సంప్రదించవచ్చును.** 9. అమ్మకం నిలుపుదలచేయుట విషయంలో లేదా సంబంధిత న్యాయ పరిధిలో ఏవేని పై కోర్టు ద్వారా రికవరీ ప్రొసిడింగ్ కొరకు, వేలం వాయిదావేయు/రద్దుచేయుట చేయవచ్చును అట్టి ఉత్తర్వులు అనుసరించి, ఏ తదుపరి నోటీసు లేకుండాను మరియు అట్టి వాటి కొరకు ఖర్చులు, డ్యామేజీలు క్లెయించేయు, నష్టపరిహారంకు అధికారాలు కలిగియుండవలెను. 10. వాలిడ్ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ కలిగియున్న మరియు ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపు ఆమోదం కలిగియున్న అట్టి బిడ్డరుదారులు మాత్రమే, ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అనుమతించబడుదురు. ఏవేని లేదా అన్ని బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలును ఆధీకృత అధికారి కలిగియుంటారు. తదుపరిగా, ఏ కారణంచూపకనే వేలంను వాయిదావేయు లేదా రద్దుచేయు లేదా నిలిపివేయు లేదా కొనసాగించకపోవుట లేదా వేలం ప్రక్రియ ముగింపుకు ముందు ఏ సమయమునైన వేలం యొక్క నియమాలను మార్చు అధికారాలను అధీకృత అధికారి కలిగియుంటారు మరియు ఈ విషయంలో అతని నిర్ణయమే తుది నిర్ణయం. 11. గెలుపొందిన బిడ్డరు అతని/ఆమె పేరున బిడ్ ఆమోదం పొందినప్పటి నుండి వెంటనే (ధరావత్తుతో కలిపి) కొనుగోలుచేసిన మొత్తాలలో 25%ను చెల్లించవలెను, అది పై క్లాజ్ 7లో పేర్కొనుట జరిగింది. కొనుగోలుచేసిన ధరలో మిగతా మొత్తాలను వారికి తెలియజేసిన ఆమోదించు 15 రోజుల్లోగా పై పేర్కొన్నట్లు దానిలో చెల్లించవలెను. డిఫాల్టిచెందిన విషయంలో, ధరావత్తుతో కలిపి అప్పటి వరకు డిపాజిట్‌చేసిన మొత్తాలన్నీ జప్తుచేయబడుతుంది.
12. అతని పేరున అమ్మకం ఆమోదం పొందుటకు గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం ధరలో 25%నికి మించి డిపాజిట్ చేయరాదు. అమ్మకం అనునది ఈ ఇ-వేలంకు వర్తించు నియమాలు& నిబంధనలు మరియు ఈ విషయంలో సెక్యూర్డ్ క్రెడిటర్‌చే ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది. 13. గెలుపొందని బిడ్డరుదారులకు ధరావత్తు (వడ్డీలేకుండా) ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా ఈ ఇ-వేలం ప్రక్రియలు ముగిసిన 3వ రోజున తిరిగి ఇచ్చివేయబడుతుంది. 14. ఇ-వేలం కాలవ్యవధిలో, వేలం ముగింపు సమయానికి చివరి 5 నిమిషాల్లో బిడ్ వేయబడిన విషయంలో, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది. 15. అమ్మకం బ్యాంకు ఆమోదం ప్రాతిపదికన జరుగుతుంది. ఒకవేళ రుణగ్రహీత/హామీదారు ఈ నోటీసు ప్రచురించుటకు ముందు బ్యాంకుకు పూర్తి బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే, అమ్మకం జరుపబడదు.
16. రిజిస్ట్రేసన్ చార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొ॥వాటితో కలిపి అన్ని చట్టబద్ధ బకాయిలు/అటెండెంట్ చార్జీలు/ఇతర బకాయిలును కొనుగోలుదారుచేత భరించవలసి ఉంటుంది.
17. గరిష్టంగా గెలుపొందిన బిడ్డరుదారుకు మరియు ఎవరైతే బిడ్ దాఖలుచేశారో వారి పేరున మాత్రమే అమ్మకపు సర్టిఫికేట్ జారీచేయబడుతుంది. 18. ఆస్తి అమ్మకం అనునది "ఏది ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన జరుగుతుంది మరియు ఆస్తుల ఇ-వేలంకు సంబంధించి ఏవేని మార్పులు, అబద్ధాలు, రుణబారాలు, లేదా ప్రభుత్వానికి ఏవేని ఎక్కడ బకాయిలు కు బ్యాంకు లేదా ఆధీకృత అధికారి బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారుకు సలహా: ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలు యొక్క చట్టబద్ధ చెల్లింపు ఏరియర్స్‌తో కలిపి ఆస్తికి సంబంధించిన రుణభారాలు, సెర్చ్ రిజల్ట్స్ మరియు ఇతర రెవెన్యూ రికార్డులకు సంబంధించి వారే స్వయంగా స్వతంత్రంగా విచారణ జరుపుకోవలెను, మరియు బిడ్ దాఖలుచేయుటకు ముందు వారంతట వారుగా సంతృప్తిచెందవలెను. 19. పై పేర్కొన్నట్లు ఆస్తులను ఆసక్తిగల బిడ్డరుదారులు 22.05.2023న లేదా ముందుగా ఏవేని పనిదినమున ఉ॥11గం.ల నుండి మ॥3గం.ల వరకు ఈ నిమిత్తం నియమించబడిన సంబంధిత బ్రాంచి మేనేజర్ లేదా ఆధీకృత అధికారి లేదా గుర్తించిన ఏదేని ఇతర అధికారిని ముందస్తు అనుమతితో సైటు వద్ద పరిశీలించవచ్చును. 20. పిసిహెచ్ఎఫ్ఎల్ ఏ కారణం చూపకనే ఏదేని లేదా అన్ని ఆఫర్లను లేదా బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా స్వీకరించు లేదా రద్దుచేయు అధికారాలను కలిగియుంటుంది. 21. హిందీ వర్షన్ లేదా ఇంగ్లీష్ వర్షన్ ప్రచురించుటలో ఏవేని లోపాలు కనుగొన్న విషయంలో, ఈ విషయంలో అట్టి ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించబడుతుంది. తుది నిమిషాల్లో లేదా సెకండ్లలో బిడ్డింగ్ వేయబడినచో, వారి ఆసక్తితో బిడ్డర్లులో నివారించవచ్చును. పిసిహెచ్ఎఫ్ కాని లేదా సర్వీస్ ప్రొవైడర్ కాని ఏవేని లోపాలు/లాప్స్ (పవర్ ఫెయిల్యూర్, ఇంటర్నెట్ లోపాలు మొ॥వాటి) కొరకు బాధ్యత తీసుకోరు. పవర్ సప్లై వంటి వాటి వాటి కొరకు, వేలంలో గెలుపొందుటలో అట్టి విషయంలో బిడ్డరుదారులను అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలను అనగా.., బ్యాక్ అఫ్ పవర్ సప్లై మొ॥వాటి ఏర్పాట్లుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది. 22. రూ.50 లక్షలు లేదా అధికానికి అట్టి పరిగన కొరకు మొత్తాలను చెల్లించు సరాసరిలో ఒకవేళ సెక్షన్ 194 1-ఎ క్రింద వర్తించబడు 1%తో టిడిఎస్‌ను గెలుపొందిన బిడ్డరుదారు చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది. టిడిఎస్‌ను ఫారం 16బిలో జారీచేసినట్లు ఫారం 26క్యూబి & టిడిఎస్ సర్టిఫికేట్ నింపుట ద్వారా ఆన్‌లైన్‌లో దాఖలుచేయవలెను. కొనుగోలుదారు ఇ-వేలం నుండి 15 రోజుల్లోగా ప్రభుత్వ ఖాతాలోకి ఆదాయపన్నును చెల్లించిన రుజువును సమర్పించవలసి ఉంటుంది.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ& ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది: 07.05.2023, ప్రదేశం: విజయవాడ — సం/- (అధీకృత అధికారి), పిరామల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఎల్‌జి పాలిమర్స్ మృతులకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖ)

మూడేళ్ల క్రితం ఎల్‌జి.పాలిమర్స్ దుర్ఘటనలో మృతిచెందిన వారికి సిఐటియు విశాఖ జిల్లా కమిటీ శ్రద్ధాంజలి ఘటించింది. పాలిమర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆరోగ్య రక్షణ కల్పించాలని సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం మద్దిలపాలెం ఆర్‌టిసి బస్‌స్టాండ్ వద్ద సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రమాద మృతుల స్థూపం ఏర్పాటు చేసి కొవ్వొత్తులు వెలిగించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రమాదం జరిగి నేటికి మూడేళ్లు అవుతున్నా బాధితులకు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాదం జరిగిన వెంటనే ఆఘమేఘాలమీద విశాఖపట్నానికి వచ్చి ఎయిర్‌పోర్టులోనే చనిపోయిన బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ప్రకటించి వెళ్లిపోయారన్నారు. ప్రమాదంలో గాయపడ్డ ముగ్గురు వారం రోజులలోపే చనిపోతే ఆ కుటుంబాలకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదన్నారు. ఎల్‌జి పాలిమర్స్‌ను ఆ ప్రాంతం నుంచి తొలగించాలని బాధితులంతా డిమాండ్ చేసినా రాష్ట్ర ప్రభుత్వం మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీ యాజమాన్యానికి అమ్ముడుపోయి తూతూ మంత్రపు చర్యలు చేపట్టిందన్నారు. ఆర్ఆర్ వెంకటాపురంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు.

అంపశయ్యపై 'ఆరోగ్యశ్రీ'

- జిల్లాలో రూ. 201 కోట్ల బకాయిలు
- వైద్యం నిలిపేసిన 'నెట్‌వర్క్' ఆస్పత్రులు

ప్రజాశక్తి- తిరుపతి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 57 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో 34 ఆసుపత్రుల్లో రోగులు ఉచితంగా వైద్య సేవలను పొందుతున్నారు. అయితే ఈ ఆస్పత్రులకు రూ.200 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చివరిసారిగా గత ఏడాది జూన్‌లో ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించింది. అప్పటికే మూడు నెలల నుంచి పెండింగ్‌లో వున్న సుమారు రూ.60 కోట్లు క్లియర్ చేసింది. ఆ తరువాత నుంచి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ విషయమై పలు దఫాలు నెట్‌వర్క్ పరిధిలోని ఆస్పత్రుల ప్రతినిధులు ...ప్రభుత్వ పెద్దలను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఇదిగో..అదిగో అంటున్నారే తప్ప...బిల్లులు మాత్రం క్లియర్ చేయడం లేదని ఆస్పత్రులు యాజమాన్యాలు వాపోతుండటం గమనార్హం.

నెలల తరబడీ పెండింగే !

ఆరోగ్యశ్రీ బిల్లులు సాధారణంగా రెండు, మూడు నెలలు పెండింగ్‌లో ఉంటాయి. అయితే, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు తొమ్మిది నెలల నుంచి ప్రభుత్వం బిల్లులు పెండింగ్‌లో పెట్టడంతో ఆస్పత్రుల యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నాయి. ఆస్పత్రులు నిర్వహణ, సిబ్బందికి జీతాల చెల్లింపు కష్టమవుతోందని పేర్కొంటున్నాయి. జిల్లాలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ (ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్) కింద రోజుకు సుమారు 1200 మంది వైద్య సేవలు పొందుతున్నట్లు తెలుస్తోంది. ఆరోగ్యశ్రీతోపాటు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలనూ ప్రభుత్వం చెల్లించడం లేదు. ఒక్కో ఆస్పత్రికి నెలకు కనిష్ఠంగా రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి పెండింగ్‌లో పెట్టడం వల్ల కనిష్ఠంగా ఒక్కో ఆస్పత్రికి రూ.కోటి నుంచి రూ.20 కోట్ల వరకు రావలసి ఉందని రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని ఓ ప్రముఖ ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. ఆస్పత్రులకు భారీగా బకాయిలు పేరుకుపోవడంతో నిరుపేద రోగులకు వైద్య సేవలు అందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులు రోగులకు ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలు అందించేందుకు ఆసక్తి చూపించడం లేదు. కొన్ని ఆస్పత్రులు సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని, మరికొన్ని ప్రస్తుతం వైద్యులు అందుబాటులో లేరని, ఇంకొన్ని బెడ్లు ఖాళీ లేవని చెప్పి వెనక్కి పంపించేస్తున్నాయి. దీంతో రోగులు అప్పు చేసి వైద్యం పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతుండటం గమనార్హం.

త్వరలో నిధులు విడుదల: డాక్టర్ రాజశేఖర్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్

జిల్లాకు సంబంధించిన రూ.201 కోట్ల పెండింగ్ బకాయిల్ని త్వరలోనే క్లియర్ చేస్తున్నాం. దీనిపై ఉన్నతాధికారులు దస్త్రం సిద్ధం చేసి ముఖ్యమంత్రి ఆమోదానికి పంపినట్లు మాకు సమాచారముంది. అయితే డిసెంబర్ వరకు జిల్లాలో బకాయిలేమీ లేవు . ముందున్న వాటిని క్లియర్ చేసేశాం. ఈ నాలుగు నెలలకు సంబంధించి మాత్రమే బకాయిలు ఉన్నాయి. వీటినీ అతి త్వరలో చెల్లింపులు చేస్తాం. దీనివల్ల రోగులెవరికీ ఎటువంటి ఇబ్బందులూ లేవు. ఒకవేళ ఉన్నట్లు మా దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం.

లంక భూములను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం

లంక భూముల్లో మట్టి తవ్వకాలను తక్షణం ఆపాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

ప్రజాశక్తి - యలమంచిలి (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని ఏనుగువానిలంక పరిధిలో ఉన్న చించినాడ పేదలకు చెందిన గోదావరి లంక భూముల్లో మట్టిని అధికారులు జగనన్న ఇళ్ల స్థలాల కోసమంటూ ఇతర ప్రాంతాలకు తరలించడం తీవ్ర అన్యాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక లంకభూముల పోరాట నాయకులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుతూ లంక భూములను పరిరక్షించాల్సిన అధికారులే స్వయంగా దగ్గరుండి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. హైకోర్టు కూడా మట్టి తవ్వకాలపై స్టే ఇచ్చినా స్థానిక తహశీల్దార్ రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారి అడ్డగోలుగా మట్టిని తరలించడం దారుణమన్నారు. చించినాడ ప్రాంతంలో ప్రజలకు పోరాటాలు, నిర్బంధాలు కొత్త కాదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల ఆధీనంలో ఉన్న భూముల్లో తక్షణం మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి, పేదల భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు కానేటి బాలరాజు, బాతిరెడ్డి జార్జి, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, విప్పర్తి నన్ని, బూసి రాజశేఖర్, మురాల రాజేష్, ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి భాస్కరరావు, తెన్నేటి స్టాలిన్, కోరం వెంకటేశ్వరరావు, ఐద్వా నేత కానేటి ప్రియాంక తదితరులున్నారు.

రైతుల ఇబ్బందులు పట్టవా

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - ఆచంట (పశ్చిమగోదావరి జిల్లా)

అకాల వర్షాల కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం హేయమైన చర్య అని, వారికి రైతుల ఇబ్బందులు పట్టవా అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని, నేలకొరిగిన పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గోనె సంచులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల్లో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు కన్నీరు పెడుతుంటే ఎంఎల్ఎ, ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం పలుకరించకపోవడం దారుణమన్నారు. తక్షణమే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పితాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, మండల అధ్యక్షులు కేతా మీరయ్య, నాయకులు, బీరా నరసింహమూర్తి, గొడవర్తి శ్రీరాములు, తమ్మినీడి ప్రసాద్, నెక్కంటి ప్రభాకర్, తమ్మినీడి పృథ్వీకుమార్, వెంకటేశ్వరరావు, కేతా మురళి, ఆకుమర్తి మోహన్, గుబ్బల మాధవరావు, నేలపూడి రామ్మోహన్‌రావు, ఏడిద శ్రీను, కోల సత్యనారాయణ పాల్గొన్నారు.

పోడూరు : అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండలంలోని పండితవల్లూరు గ్రామంలో పంట నష్టపోయిన రైతులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రంగుమారిన, మొలకెత్తిన ధాన్యాన్ని తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట గణపతినీడి రామమోహన్, నామాల ఫణీంద్ర ఉన్నారు.

ప్రి క్వార్టర్స్‌కు ఆకాశ్, నిషాంత్

- ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్

తస్కెంట్(ఉజ్బెకిస్తాన్): ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత బాక్సర్లు ఆకాశ్ సంఘ్వాన్, నిషాంత్ దేవ్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. శనివారం జరిగిన రౌండ్-32 67కిలోల విభాగంలో ఆకాశ్ సంఘ్వాన్, 71కిలోల విభాగంలో నిషాంత్ దేవ్ ప్రత్యర్థులపై సునాయాసంగా గెలిచారు. 67కిలోల విభాగంలో సంఘ్వాన్ కొరియాకు చెందిన సంగ్‌మన్ లీపై 5-0పాయింట్లతో గెలిచాడు. ఆకాశ్ తొలిరౌండ్ నుంచే ప్రత్యర్థిపై చక్కటి పంచ్‌లతో ప్రత్యర్థికి గుక్క తిప్పుకోకుండా చేశాడు. ప్రి క్వార్టర్స్‌లో ఆకాశ్ కజకిస్తాన్‌కు చెందిన దులత్ బెక్‌బౌతో తలపడనున్నాడు. ఇక నిషాంత్ కూడా కొరియాకు చెందిన మరో బాక్సర్‌ను చిత్తుచేసి ప్రి క్వార్టర్స్‌కు చేరాడు. నిషాంత్ ప్రి క్వార్టర్స్‌లో పాలస్తీనాకు చెందిన ఫొఖా నిదాల్‌తో అమీతుమీ తేల్చుకోనున్నాడు.

శ్రీకాంత్, లక్ష్యసేన్ గెలుపు

హైదరాబాద్: ఆసియా క్రీడల సెలెక్షన్స్‌కు జరుగుతున్న బ్యాడ్మింటన్ ట్రయల్స్ పోటీల్లో కిదాంబి శ్రీకాంత్, లక్ష్యసేన్ మరో విజయాన్ని నమోదు చేసుకున్నారు. గుత్తా జ్వాలా అకాడమీలో శనివారం జరిగిన పోటీల్లో కిదాంబి శ్రీకాంత్ 21-18, 21-17తో వరుససెట్లలో ప్రియాంశు రాజవత్‌ను, లక్ష్యసేన్ కూడా 21-18, 21-17 తేడాతో మిథున్ మంజునాథ్‌పై విజయం సాధించాడు. అలాగే మహిళల సింగిల్స్‌లో యువ ఆటగాళ్లు అస్మితా చాలిహ, మాల్విక బన్సోద్, సిద్ధార్థ గుప్తా గెలిచారు. అలాగే అస్మిత, మాల్విక, అనుపమ ఉపాధ్యాయ, ఉన్నత హుడా కూడా వరుససెట్లలో గెలుపొందగా.. సిద్ధార్థ్, అన్సాల్ యాదవ్ మూడుసెట్ల పోటీలో గెలిచారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో సాయి ప్రతీక్-తానీషా క్రాస్టో జోడీ 21-15, 21-15తో అమ్సకరుణన్-వివస్ వర్షిణిపై, రోహన్ కపూర్-సిక్కిరెడ్డి జోడీ మూడుసెట్ల పోటీలో హేమనాగేంద్ర-టి. కనిక కన్వాల్‌పై గెలిచారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయ వ్యవస్థ పాత్ర కీలకం

- దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ప్రథమ విసి సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం

ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, దాని ప్రాధాన్యత, ప్రాముఖ్యత కేశవానంద భారతి కేసులో వెలువడిన తీర్పు ద్వారా సుస్పష్టం అయ్యిందని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ప్రథమ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగం అంటే రాతి బొమ్మ కాదని.. భారతీయుల ఆత్మ అని అవసరానికి అనుగుణంగా మారితేనే దాని ప్రాభవం, గౌరవం మరింత పెరుగుతాయని అన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు చేసుకుంటేనే ప్రయోజనాలు అందరికీ అందుతాయని అభిప్రాయపడ్డారు. కేశవానంద భారతి కేసుకు సంబంధించి 1973లో వెలువడిన తీర్పు అనంతరం వచ్చిన ఎన్నో తీర్పులకు ఆధారమైందని, యువ న్యాయవాదులకు, న్యాయమూర్తులకు మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. కేశవానంద భారతి కేసు 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టులో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చకుండా తగినన్ని సార్లు సవరణలు తీసుకురావొచ్చనే అంశంపై తీర్పు వెలువడిందని, అనంతరం భారత రాజ్యాంగానికి పూర్తి స్థాయిలో సరైన రక్షణ లభించిందని అన్నారు. సంబంధిత తీర్పు భారత న్యాయ వ్యవస్థపై, పరిపాలనా వ్యవస్థపై అత్యంత ప్రభావం చూపించిందన్నారు. ఎందరో మహానుభావులు, మేధావులు ఎంతో శ్రమించి భారత రాజ్యాంగాన్ని రచించారని.. దాన్ని గౌరవించి అనుసరించాల్సిన నైతికత ప్రజలపై ఉందని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ దశదిశా మారింది..

కేశవానంద భారతి కేసుకు సంబంధించిన తీర్పుతో ప్రజాస్వామ్య వ్యవస్థ దశదిశా మారిందని జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగానికి రక్షణ కవచంలా పని చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా జడ్జి, ఇతర జడ్జిల చేతుల మీదుగా ప్రొఫెసర్ వై.సత్యనారాయణను సన్మానించారు. సదస్సులో ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఎం. మీనాదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్. దామోదర్ రామ మోహన్ రావు, సీనియర్ అడ్వకేట్ ఐ. సురేష్, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్ పర్సన్ కెవి తమన్నశెట్టి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. నాగమణి, సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ కుమారి, సీనియర్ న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ ఇపిడిసిఎల్ లక్ష్యం

- సంస్థ సిఎమ్‌డి పృథ్వీతేజ్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్‌ను సరఫరా చేయాలని ఎపిఇపిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ సంస్థ అధికారులను ఆదేశించారు. విశాఖలోని ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన సంస్థ పరిధిలోని ఐదు సర్కిళ్లకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను మెరుగుపరచుకునేందుకు ప్రణాళికా బద్ధంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఫీడర్ వారీగా విద్యుత్ అంతరాయాలను సమీక్షించి వాటిని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులకు నిర్దేశిత ప్రామాణిక సమయంలో సేవలందించడంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వినియోగదారుల సమస్యలకు సంబంధించి సర్కిల్, డివిజన్ స్థాయిలో తరచూ సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యుత్ భద్రత అంశాలపై ఎనర్జీ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. లైన్‌మ్యాన్లు, ఎనర్జీ అసిస్టెంట్లు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా కొంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ పొదుపు అంశాలపై వినియోగదారులకు కూడా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. పారిశ్రామిక వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని, వినియోగదారులు అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎవివి.సూర్య ప్రతాప్, చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, అచ్చి రవికుమార్, ఒ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, బి.రామచంద్రప్రసాద్, ఎస్.మసిలామణి, ఎం.రామకృష్ణ, ఎ.వెంకటేశ్వరరావు, ఎం.రవీంద్ర, జనరల్ మేనేజర్లు, ఐదు సర్కిళ్ల ఎస్ఇలు, ఇఇలు పాల్గొన్నారు.

నేడు విశాఖలో అల్లూరి శత వర్ధంతి సభ

- హాజరుకానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖ జిల్లా)

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి గింజా కొనుగోలు చేస్తాం

- రైతులు అధైర్య పడవద్దు
- మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా)

అకాల వర్షాలకు కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండల పరిధిలోని ఉప్పలగుప్తం, కటారి వారి పేట గొల్లవిల్లి, ముమ్మిడివరం మండలం పరిధిలోని ముమ్మిడివరం, తదితర గ్రామాల్లో మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ఎస్‌విబి. వసంత రాయుడులతో కలిసి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం రాశుల స్థితిగతులను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని రైతులకు సూచించారు. ఇటీవల అకాల వర్షాలు, ఈ నెల 7న మోచ్చా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై ధాన్యం రాశులను వెంటనే క్షేత్ర స్థాయి సిబ్బంది సహకారంతో రైస్ మిల్లులకు తరలించే ఏర్పాట్లు ముమ్మరం చేయాలని సూచించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అవసరమైన గోనె సంచులు, హమాలీ కూలీలు, ధాన్యం మిల్లులకు తరలింపుకు అవస రమైన రవాణా సదుపాయాలు కల్పిస్తుందని భరోసాను ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పూర్తిగా అండగా నిలుస్తుందని ఎటువంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదన్నారు. కటారి వారి పేట గ్రామం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపేవిశ్వరూప్ ధాన్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్ను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప్పలగుప్తం తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ముమ్మిడివరం తహశీల్దార్ వై. రాంబాబు, ఎంపిడిఒ పి.శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుపానుపై అప్రమత్తం

- జిల్లా ప్రత్యేకాధికారి సురేష్ కుమార్
- పరీక్షల్లో తప్పితే కుంగిపోనక్కర్లేదు
- పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్

ప్రజాశక్తి-విజయనగరం

బంగాళాఖాతంలో తుపాను ఏర్పడే అవకాశం వున్నందున జిల్లాలో ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు సంభవించకుండా అన్ని శాఖల అధికారులు వచ్చే నాలుగు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ ఆదేశించారు. తుపానుల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా వుండాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి జిల్లా అధికారులతో తుపాను సహాయక చర్యలపై సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం ఎలాంటి పంటనష్టాలు నమోదు కానప్పటికీ రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. వరి, మొక్కజొన్న తదితర పంటలు ఏ దశలో వున్నదీ వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తడిచిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలన్నారు.

విద్యార్థులూ ప్రాణాలు తీసుకోవద్దు

పరీక్షల్లో తప్పినంత మాత్రాన ఏమీ కాదని, ఇంకా ఎంతో జీవితం వుందని తమ విలువైన ప్రాణాలు తీసుకోవద్దని పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్ విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్ష తప్పినంత మాత్రాన వారిని ఒత్తిడికి గురిచేయకుండా వారిని ఓదార్చి మళ్లీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ఒప్పించాలన్నారు. ఈ ఏడాది మండల స్థాయిలోనే స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి విద్యాకానుక కిట్లను పంపిణీకి ఏర్పాట్లు చేస్తామన్నారు. జూన్ 10నాటికే అన్ని స్కూళ్లకు కిట్‌లు చేరేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు చర్యలు చేపట్టాలని డిఎంహెచ్‌ను ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎం.గణపతిరావు, సిపిఒ బాలజీ, ఆర్‌డిఒలు ఎం.వి.సూర్యకళ, బి.శేషశైలజ, ఎం.అప్పారావు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపిఎం బి.సుదర్శనదొర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శివాలెత్తిన సాల్ట్

- బెంగళూరుపై ఏడు వికెట్ల తేడాతో ఢిల్లీ గెలుపు

న్యూఢిల్లీ: సీజన్-16 ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మరో విజయాన్ని సొంతం చేసుకుంది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఏడు వికెట్ల తేడాతో బెంగళూరుపై విజయం సాధించింది. తొలుత డూప్లెసిస్(45), విరాట్ కోహ్లీ(55), మహిపాల్ లోమ్‌రోర్(54నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించడంతో బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 181పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో ఢిల్లీ ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(87; 45బంతుల్లో 8ఫోర్లు, 6సిక్సర్లు) విధ్వంస ఇన్నింగ్స్‌కి తోడు రిలే రోషా(35నాటౌట్), కెప్టెన్ డేవిడ్ వార్నర్(22; 14బంతుల్లో 3ఫోర్లు, సిక్సర్) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో ఢిల్లీ జట్టు 16.4ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 187పరుగులు చేసి ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన ఆర్సీబీకి శుభారంభం దక్కింది. ఫాఫ్ డూప్లెసిస్, విరాట్ కోహ్లీ కలిసి తొలి వికెట్‌కు 82పరుగులు చేశారు. కోహ్లీ, మహిపాల్ లోమ్‌రోర్ అర్ధసెంచరీలతో మెరిసారు. అయితే.. మిచెల్ మార్ష్ వరుస బంతుల్లో ఫాఫ్ డూప్లెసిస్(45), మ్యాక్స్‌వెల్(0)ను ఔట్ చేశాడు. దాంతో, 82 పరుగుల వద్ద ఆర్సీబీ రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన మహిపాల్ లోమ్‌రోర్(34) హ్యాట్రిక్ బంతికి సింగిల్ తీశాడు. హాఫ్ సెంచరీ కొట్టిన విరాట్ కోహ్లీ(55) ధాటిగా ఆడే క్రమంలో ఖలీల్ అహ్మద్ చేతికి చిక్కి ఔటయ్యాడు. మిచెల్ మార్ష్‌కు రెండు, ముఖేశ్‌కుమార్, ఖలీల్ అహ్మద్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో ఢిల్లీకి శుభారంభం దక్కింది. వార్నర్-సాల్ట్ కలిసి తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలో 60పరుగులు జతచేశారు. ఆ తర్వాత సాల్ట్, మిచెల్ మార్ష్, రిలీ రోషా సాయంతో ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. చివర్లో రోషా(35) మ్యాచ్‌ను ముగించాడు. హేజిల్‌వుడ్, కరణ్ శర్మ, హర్షల్ పటేల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: కోహ్లీ (సి)ఖలీల్ అహ్మద్ (బి)ముఖేష్ కుమార్ 55, డుప్లెసిస్ (సి)అక్షర్ (బి)మిచెల్ మార్ష్ 45, మ్యాక్స్‌వెల్ (సి)సాల్ట్ (బి)మిచెల్ మార్ష్ 0, లామ్రోర్ (నాటౌట్) 54, దినేశ్ కార్తీక్ (సి)వార్నర్ (బి)ఖలీల్ అహ్మద్ 11, అనుజ్ రావత్ (నాటౌట్) 8, అదనం 8. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 181పరుగులు.

వికెట్ల పతనం: 1/82, 2/82, 3/137, 4/172

బౌలింగ్: ఖలీల్ అహ్మద్ 4-0-45-1, అక్షర్ పటేల్ 3-0-17-0, ముఖేశ్ కుమార్ 3-0-29-1, మిచెల్ మార్ష్ 3-0-21-2, కుల్దీప్ యాదవ్ 4-0-37-0

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: వార్నర్ (సి)డుప్లెసిస్ (బి)హేజిల్‌వుడ్ 22, సాల్ట్ (బి)కరణ్ శర్మ 87, మిచెల్ మార్ష్ (సి)లామ్రోర్ (బి)హర్షల్ పటేల్ 26, రెన్ షా (నాటౌట్) 35, అక్షర్ పటేల్ (నాటౌట్) 0, అదనం 9. (16.4ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 187పరుగులు.

వికెట్ల పతనం: 1/60, 2/119, 3/171

బౌలింగ్: మహ్మద్ సిరాజ్ 2-0-28-0, మ్యాక్స్‌వెల్ 1.4-0-14-0, హేజిల్‌వుడ్ 3-0-29-1, హసరంగ 4-0-32-0, కరణ్ శర్మ 3-0-33-1, లామ్రోర్ 1-0-13-0, హర్షల్ పటేల్ 2-0-32-1.

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 18003008425 Email ID: loanfirst@homefirstindia.com

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **06.05.2023**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల యు/ఎస్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **06.05.2023**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర సం.	ఖాతా, రుణగ్రహీత(లు)& హామీదారు(ల) పేరు మరియు చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయబడు సెక్యూరిటీ యొక్క వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1	గుడ్డేటి దాసు, అంబేద్కర్ గుడ్డేటి	ఆర్.ఎస్.నెం.336/4 ఏ, డోర్ నెం.4-33, అసెస్‌మెంట్ నెం.633, సురంపల్లి గ్రామం& గ్రామపంచాయతీ, గన్నవరం మండలం, క్రిష్ణజిల్లా, గన్నవరం ఎస్ఆర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521212	622,511
2	కాపవరపు మధుబాబు, కాపవరపు సత్యవతి, రాంబాబు కాపవరపు	డోర్ నెం.5-226/2, అసెస్‌మెంట్‌నెం.973, సర్వేనెం.240, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామపంచాయతీ ఏరియా, పెదపులిపాక గ్రామ పంచాయతీ, పటమట సబ్ రిజిస్ట్రార్, విజయవాడ, క్రిష్ణ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137	1,148,815
3	జయవరపు గోపి క్రిష్ణ, జయవరపు మాధవి	ఫ్లాట్ నెం.102, ఆర్ఎస్ నెం.559/1, ప్లాట్‌నెం.35, ప్లాట్ నెం.26, గొల్లపూడి గ్రామం, గొల్లపూడి గ్రామపంచాయతీ ఏరియా, విజయవాడ రూరల్ మండలం, ఇబ్రహీంపట్నం, సబ్‌రిజిస్ట్రార్ ఎల్లక, క్రిష్ణ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012.	1,944,082

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోతికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 07-05-2023

సం/- అధీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించండి

- సిపిఎం డిమాండ్
- 54కు పెరిగిన మరణాలు
- సాధారణ పరిస్థితులు పునరుద్ధరించేందుకు ఆర్మీ చర్యలు

ఇంఫాల్‌లో గాయపడిన మహిళకు వైద్యం చేస్తున్న ఆర్మీ డాక్టర్లు

న్యూఢిల్లీ, చురాచంద్‌పూర్ (మణిపూర్) :: పెద్ద ఎత్తున హింస, జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్‌లో పరిస్థితి ఆందోళనకర స్థాయిలో వుందని, అక్కడ శాంతిని, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరింది. పార్టీ పొలిట్‌బ్యూరో శనివారం నాడిక్కడ ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఇళ్ళను ధ్వంసం చేశారు, తగలబెట్టారు, చర్చిలు, ఆలయాలతో సహా ఆస్తులపై దాడులు జరిగాయి. ఈ ఘర్షణల్లో అనేకమంది మరణించారు. సైన్యాన్ని, కేంద్ర పోలీసు బలగాలను రంగంలోకి దింపడంతో పరిస్థితులు కొంతమేరకు అదుపులోకి వచ్చినా, ఇప్పటికీ చెదురుమదురుగా ఘర్షణలు జరుగుతునే వున్నాయి. ఇప్పటికీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఇళ్లలోనే బందీలుగా గడపాల్సివస్తోంది. ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవు. అల్లర్ల కారణంగా వేలాదిమంది నిర్వాసితులయ్యారు. ఈ పరిస్థితులను ముందుగానే ఊహించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. శాంతి భద్రతల పరిరక్షణలో జోక్యం చేసుకోవడంలో జాప్యం జరిగిందని పేర్కొంది. అడవుల రక్షణ పేరుతో కొండ ప్రాంతాల్లోని ప్రజలను పెద్ద ఎత్తున ఖాళీ చేయించేందుకు, బయటివారిని అక్కడ నుండి తొలగించేందుకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విధానం ప్రజల్లో భయాలను కలగచేసి, కొన్ని కొండ ప్రాంత జిల్లాల్లో విస్తృతమైన నిరసనలకు దారి తీసిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఇంతటి హింసాత్మక ఘర్షణలకు దారి తీసిన అంశాలను పరిష్కరించడానికి ముందు, రాష్ట్రంలో శాంతిని, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడం తకణమే జరగాలని పొలిట్‌బ్యూరో స్పష్టం చేసింది. కేంద్రం సాయంతో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితులైన వారందరికీ తిరిగి వారి స్థలాల్లో పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అప్పుడే పరిస్థితిని ఎదుర్కోడానికి సమైక్యంగా కృషి చేసే వీలుంటుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఇది ఇలా ఉండగా, మణిపూర్ హింసలో ఇప్పటివరకు 54మంది చనిపోయారని అధికార వర్గాలు శనివారం తెలిపాయి. హింసతో అట్టుడికిపోయిన రాష్ట్రంలో మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే వుండవచ్చని అభిప్రాయపడుతున్నారు. గిరిజన కమ్యూనిటీల మధ్య తలెత్తిన హింసను అదుపు చేసేందుకు, సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు పెద్ద ఎత్తున సైన్యం, పేరా మిలటరీ, రిజర్వ్ పోలీసులు రంగంలోకి దిగారు. వరుసగా మూడోరోజున కూడా వివిధ ప్రాంతాల్లో హింస, ఘర్షణలు చెలరేగుతుండడంతో రాష్ట్ర భద్రతా వ్యవహారాలను తన ఆధీనంలోకి తీసుకోవడానికి శుక్రవారం రాత్రి రాజ్యాంగంలోని 355వ అధికరణను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. శుక్రవారం సాయంత్రం చురాచంద్‌పూర్‌లో నలుగురిని కాల్చి చంపారు. ఆ ఏరియాలో మీటెలను ఖాళీ చేయించేందుకు భద్రతా బలగాలు ప్రయత్నిస్తుండగా, ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో రెవిన్యూ అధికారి మరణించారు. టార్బంగ్ గ్రామంలో రిజర్వ్ బెటాలియన్ జవాన్లు జరిపిన కాల్పుల్లో ఒక తీవ్రవాది మరణించాడు, ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. చాలా గ్రామాల్లో ఘర్షణలు ఉధృతంగా జరుగుతుండడంతో మహిళలు, పిల్లలను అడవుల్లోకి పంపేసి పురుషులు ఇళ్ల వద్ద కాపలాగా వుండిపోయారు. అల్లరిమూకలు జరిపిన గృహ దహనాలు, లూటీలతో వేలాదిమంది గ్రామస్తులు ఇళ్లను విడిచి పారిపోయారు. ఇంఫాల్ లోయలో వివిధ ఆర్మీ శిబిరాల్లో దాదాపు 20వేల మంది తలదాచుకున్నారు. లోయలో మొత్తంగా 40 చర్చిలను తగలబెట్టారు. సత్వర కార్యాచరణ బలగాలను (ఆర్ఎఎఫ్) కేంద్రం రంగంలోకి దింపింది

శాంతి కోసం విజ్ఞప్తి
అఖిలపక్ష సమావేశంపై సిఎం బీరేన్‌సింగ్ ట్వీట్

మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితిని చర్చించేందుకు ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ శనివారం సాయంత్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. "అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి... సమావేశంలో రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని విజ్ఞప్తి చేయాలని నిర్ణయించాం. మరింత హింస లేదా అస్థిరతకు దారితీసే ఎలాంటి చర్యలనైనా నివారించాలని పౌరులందరినీ ప్రోత్సహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు" అని ఆయన ట్వీట్ చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, సిపిఐ, జెడియు, ఎన్‌పిఎఫ్, శివసేన, ఎఐటిసి, బిఎస్‌పి, ఆప్, ఎంపిపి, ఎఐఎఫ్‌బి, ఎంఎన్‌డిఎఫ్, ఎబిహెచ్‌కెపి హాజరయ్యాయని ఆయన పేర్కొన్నారు.

ఇండో-మయన్మార్ సరిహద్దులో వైమానిక నిఘా

హింస చెలరేగడంతో, మణిపూర్‌లో వైమానిక నిఘా కోసం మానవరహిత వైమానిక వాహనాలు, ఆర్మీ హెలికాప్టర్‌లను కేంద్రం కేటాయించింది. శనివారం తెల్లవారుజాము నుంచి, సైన్యం చీతా హెలికాప్టర్లను ఉపయోగించి పలు రౌండ్ల వైమానిక నిఘాను నిర్వహించింది.

మణిపూర్‌లో నీట్ పరీక్ష వాయిదా..

ఆదివారం దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుండగా, మణిపూర్‌లో పరీక్ష కేంద్రాలు కేటాయించిన అభ్యర్థులందరికీ ఆదివారం నీట్ పరీక్ష ఉండదని కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది.

2024 ఎన్నికల్లో పోటీ చేయను

- ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ ప్రకటన

ముంబయి : 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ ప్రకటించారు. శనివారం ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు అంశాలను వెల్లడించారు. కొత్త జనరేషన్‌కు బాధ్యత అప్పగించడానికి ఇదే సమయమని భావించడంతో నెల రోజుల నుంచి ఎన్‌సిపి చీఫ్ పదవికి రాజీనామా చేయాలనే ఆలోచన చేస్తూ వచ్చినట్టు చెప్పారు. "రాజీనామా విషయాన్ని నా సన్నిహితులతో చర్చిద్దామని అనుకున్నాను. అయితే వాళ్లు ఒప్పుకోరేమోనని భయపడ్డాను. అందువల్లే నా నిర్ణయాన్ని వాళ్లకు చెప్పలేదు. నా నిర్ణయాన్ని పార్టీ వాళ్లు ఒప్పుకుని ఉండాల్సింది. కానీ అలా జరగలేదు, నా అంచనా తప్పింది" అని పవార్ అన్నారు. సోనియాగాంధీ సైతం తనను ఫోను చేసి తన నిర్ణయాన్ని పునరాలోచించమని కోరారని, అసోం నుంచి కేరళ వరకూ అగ్రనాయకత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించిందని చెప్పారు.

అజిత్‌ను ప్రశంసించిన పవార్

రాజీనామా చేయాలన్న తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విషయంలో తన మేనల్లుడు, ఎన్‌సిపి నేత అజిత్ పవార్ కీలక భూమిక పోషించారని శరద్ పవార్ ప్రశంసించారు.

పనిచేస్తా, పోటీ చేయను...

2024 లోక్‌సభ ఎన్నికల కోసం పని చేస్తానని, ఎన్నికల్లో మాత్రం పోటీ చేయనని శరద్ పవార్ స్పష్టం చేశారు. తమ మిత్రులు ఎవరైనా పోటీ చేస్తే వారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.

వారసుడు ఎవరంటే..?

తదుపరి జనరేషన్‌కు బాధ్యతలు అప్పగించే విషయంపై శరద్ పవార్ మాట్లాడుతూ, వారసుడు ఎవరనే దానికి కొంత సమయం పడుతుందన్నారు. తదుపరి తరానికి బాధ్యతలు ఇవ్వాల్సి ఉంటుందని, సుప్రియ సులే, ప్రఫుల్ పటేల్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకునేందుకు సిద్ధంగా లేరని అన్నారు. వారసుడి ఎంపికకు ఇంకా మూడేళ్ల సమయం తమ చేతిలో ఉందన్నారు. పార్టీలో చాలామంది అనుభవజ్ఞులు ఉన్నారని, జిల్లాల్లో పనిచేసే వారిని రాష్ట్ర రాజకీయాల్లోకి తెస్తామని, రాష్ట్ర రాజకీయాల్లో ఉన్న వారిని దేశ రాజకీయాల్లో పాల్గొనేందుకు సంసిద్ధం చేస్తామని పవార్ చెప్పారు.

వీరుల త్యాగాలను మర్చిపోం !

- రాజౌరి బేస్‌కేంప్‌ను సందర్శించిన రాజ్‌నాథ్

జమ్మూ : రాజౌరిలోని కంది అటవీ ప్రాంతంలో గాలింపు చర్యల్లో భాగంగా శుక్రవారం తీవ్రవాదులు పేలుడు పదార్థాలు పేల్చడంతో ఐదుగురు సైనికులు మరణించిన నేపథ్యంలో రాజౌరి బేస్ కేంప్‌ను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం సందర్శించారు. జవాన్లు చేసిన త్యాగాలను దేశం ఎన్నటికీ మరవబోదని వ్యాఖ్యానించారు. రాజౌరి జిల్లాలో భద్రతా పరిస్థితులను తెలుసుకునేందుకు ఇక్కడకు వచ్చిన ఆయనకు లెఫ్టినెంట్ గవర్నర మనోజ్ సిన్హా, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండేలు స్వాగతం పలికారు. అనంతరం అక్కడనుండి రాజౌరి వెళ్లిన రాజ్‌నాథ్ బేస్ కేంప్‌లో సైనికులతో మాట్లాడారు. దేశానికి సేవలందించే క్రమంలో అత్యున్నత త్యాగాలు చేసిన సైనికులకు నివాళి అర్పించేందుకే తానిక్కడకు వచ్చినట్లు సింగ్ ట్వీట్ చేశారు.

ఎన్‌కౌంటర్‌లో ఒకరి మృతి

కంది అటవీ ప్రాంతంలో శనివారం తెల్లవారు జామున జరిగిన తాజా కాల్పుల్లో ఒక తీవ్రవాది మరణించగా, మరొకరు గాయపడ్డారని సైన్యం ప్రకటించింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి ఎకె-56 రైఫిల్‌ను, నాలుగు మేగజైన్లను, ఒక 9ఎంఎం పిస్టల్‌ను మూడు గ్రెనెడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.

బోగస్ క్రిప్టో స్కామ్, అక్రమ రవాణాలో బందీలవుతున్న ఆసియన్లు

- బాధితులను కాపాడిన ఫిలిప్పీన్స్ అధికారులు

మనీలా : ఇతర దేశాల నుంచి అక్రమంగా ఫిలిప్పీన్స్‌కు తీసుకొచ్చి, ఆన్‌లైన్ బోగస్ క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్స్ స్కాములోకి బలవంతంగా నెట్టబడిన వేలాది మంది ఆసియన్లను ఫిలిప్పీన్స్ పోలీసులు శనివారం కాపాడారు..ఆన్‌లైన్ క్రిప్టో స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతుండడంతో దీనిపై అంతర్జాతీయంగా నిఘా పెరిగింది. ఆన్‌లైన్ స్కాములకు అడ్డాగా మారిన ఫిలిప్పీన్స్‌లో అధికారులు సోదాలు నిర్వహించగా ఇంటర్నెట్ స్కామ్‌తో బాటు ఈ అక్రమ రవాణా కోణం వెలుగుచూసింది. 'ఇల్లు కొనుక్కోండి, కారు కొనుక్కోండి, దానికి మేం పెట్టుబడి పెడతాం.. లేదా మీతో మేం కలిసి వ్యాపారం చేస్తాం' అని చెబుతూ.. కొందరు వ్యక్తుల అవసరాలను తెలుసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు వారిని ప్రలోభానికి గురిచేశారు. ఫిలీప్పీన్స్‌లోని చైనీయులు, వియత్నామీస్, ఫిలిప్పీన్స్‌లను, ఇండోనేషియన్లను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడ్డారు. ఈ నేరాలకు పాల్పడిన 12 మంది అనుమానిత వ్యక్తులను ఫిలీప్పీన్స్ పోలీసు అధికారులు శనివారం అరెస్టు చేశారు. ఇలా అరెస్టయిన వారిలో నలుగురు ఇండోనేషియన్లు, మలేషియన్, ఏడుగురు చైనీయులు అని ఫిలిప్పీన్స్ యాంటీ సైబర్ క్రైం గ్రూప్ ప్రతినిధి మిచెల్ సబినో తెలిపారు. గురువారం మనీలాకు ఉత్తరాన 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న మబాలాకాట్ నగరంలో ఉన్న భవనాల సమూహంపై ఫిలిప్పీన్స్ యాంటీ సైబర్ క్రైమ్ అధికారులు దాడి చేశారు.. ఆన్‌లైన్ మోసాలకు గురై.. ఇతర దేశాల్లో బందీలుగా వెళ్తున్న 1,090మందిని యాంటీ సైబర్ క్రైమ్ అధికారులు రక్షించారు. ఇలా రక్షించిన వారిలో మలేషియా, థాయ్‌లాండ్, తైవాన్, మయన్మార్, హాంకాంగ్, నేపాల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ బాధితులను అమెరికా, యూరప్, కెనడా వంటి దేశాలకు తరలించేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నించారని యాంటీ సైబర్ క్రైమ్ అధికారి సబినో అన్నారు. మానవ అక్రమ రవాణాకు తరలించే వేలాదిమంది పాస్‌పోర్టులను జప్తు చేసి, సహోద్యోగులతో.. బంధువులతో ఎవరితోనూ మాట్లాడే అవకాశం లేకుండా సెల్‌లు తీసుకుని, రోజుకు 18 గంటల పనిచేసేలా చేస్తారని సబినో తెలిపారు.

ఈ సైబర్ నేరాలకు పాల్పడిన వారు.. బాధితులతో సంబంధాలను ఏర్పరచుకున్న తర్వాత.. క్రిప్టో కరెన్సీని కొనుగోలు చేయడం, లేదా బోగస్ బ్యాంకు ఖాతాల్లో డబ్బును జమ చేయడం కోసం అపరిచితులను ప్రలోభపెట్టేందుకు వీరు శిక్షణ తీసుకున్నారని సబినో చెప్పారు. మనీలాలోని ఇండోనేషియా రాయబారి చేసిన అభ్యర్థన ఫలితంగా పోలీస్ ఆపరేషన్ జరిగిందని సెబినో చెప్పారు. కాగా, గతనెలలో ఫిలిప్పీన్స్ సెనేటర్ రిసా హోంటీవెరోస్ ఫిలిప్పీన్స్‌లో 'స్కామ్ కాల్ సెంటర్లు' పనిచేస్తున్నాయని, దేశంలోని అక్రమ రవాణా చేయబడిన విదేశీయులకు ఉపాధి కల్పిస్తున్నాయని హెచ్చరించారు.

మణిపూర్‌ను చూసి కర్ణాటక ఓటర్లు జాగ్రత్తపడాలి : చిదంబరం

న్యూఢిల్లీ : మణిపూర్ రాష్ట్రాన్ని చూసి కర్ణాటక ఓటర్లు జాగ్రత్తపడాలని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి పి. చిదంబరం హితవు పలికారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య ఘర్షణల నేపథ్యంలో చిదంబరం కర్ణాటక ఓటర్లనుద్దేశించి శనివారం ట్వీట్ చేశారు. 'మణిపూర్‌లో 'డబుల్ ఇంజన్ సర్కార్' పరిణామాలను చూడండి. రెండు ఇంజన్లు విఫలమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత విబేధాలతో విచ్ఛిన్నమైంది. అన్ని సమస్యలకు కేంద్రమే ట్రిగ్గర్. అదే సమస్యలకు హ్యాపీ సొల్యూషన్‌ని ఇస్తుంది. కాంగ్రెస్ హయాంలో శాంతియుతంగా ఇరు పక్షాలు కలిసి ఉండడానికి ప్రయత్నించింది. బిజెపి హయాంలో అలా జరగలేదు. ఇరు పక్షాలను విడదీసేందుకు ప్రయత్నించింది. ఫలితంగా గిరిజనులకు, మైటీలకు మధ్య విభజన జరిగింది. మణిపూర్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం.. రెండూ యుద్ధంపథంలో ఉన్నాయి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం అనే బూటకపు వాగ్దానాల పట్ల కర్ణాటక ఓటర్లు జాగ్రత్త వహించాలి.' అని చిదంబరం తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

జాతీయ ఎస్‌సి కమిషన్‌కు ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదు

- మద్రాసు హైకోర్టు రూలింగ్

చెన్నై : షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ (ఎన్‌సిఎస్‌సి)కి శాశ్వత లేదా తాత్కాలిక ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసే అధికారం లేదని మద్రాసు హైకోర్టు రూలింగ్ ఇచ్చింది. వ్యక్తులకు సమన్లు ఇవ్వడం, అవసరమైన పత్రాలు కోరడం, సాక్ష్యాధారాలు తీసుకోవడం వంటి సివిల్ కోర్టులకు వుండే అధికారాలు మాత్రమే వుంటాయని స్పష్టం చేసింది. కమిషన్‌కు అటువంటి నిషేధాజ్ఞలు జారీ చేసే అధికారం లేదంటూ రాజ్యాంగంలోని 338(8) అధికరణకు సుప్రీంకోర్టు భాష్యం చెప్పిన తర్వాత కమిషన్ ఉత్తర్వులను జారీ చేయలేదని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి టి. రాజా, జస్టిస్ డి.భరత చక్రవర్తి పేర్కొన్నారు. కృష్ణగిరి జిల్లా మాదెపల్లికి చెందిన జయరామన్ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తులు కొట్టివేశారు. అఖిల భారత ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో 1996లోనే రాజ్యాంగ నిబంధనకు సుప్రీం కోర్టు భాష్యం చెప్పిన తర్వాత 2009లో ప్రవేశపెట్టిన 7.2(ఎ) నిబంధనపై కమిషన్ ఆధారపడరాదని న్యాయవాది నవీన్ కుమార్ మూర్తి చేసిన వాదనతో న్యాయమూర్తులు ఏకీభవించారు.

'సుప్రీంకోర్టు.. నైతికతను బోధించే సంస్థ కాదు'

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు... సమాజానికి నైతికత, విలువల గురించి బోధించే సంస్థ కాదని, దేశంలో చట్టబద్ధ పాలన కొనసాగేలా చూడడం, రాజ్యాంగ పరిరక్షణే దాని ప్రధాన కర్తవ్యమని జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ ఎ.అమానుల్లా ధర్మాసనం పేర్కొంది. తన ఇద్దరు కుమారులకు విషమిచ్చి చంపిన కేసులో 20 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్న మహిళను జైలు నుంచి విడుదల చేయడానికి అనుమతిస్తూ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె అభ్యర్థనను పరిశీలించిన రాష్ట్ర స్థాయి కమిటీ.. ముందుగానే జైలు నుంచి విడుదల చేయాలని సిఫార్సు చేసినప్పటికీ నేర తీవ్రత దష్ట్యా తమిళనాడు ప్రభుత్వం 2019లో తిరస్కరించింది. ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేసును పరిశీలించిన ధర్మాసనం... మరో వ్యక్తితో ప్రేమలో పడిన ఆమె... అతని బెదిరింపులు, ఒత్తిడితో తన ఇద్దరు కుమారులకు విషమిచ్చి తానూ ఆత్మహత్య చేసుకోవాలని భావించిందని పేర్కొంది. పిల్లలిద్దరికీ విషమిచ్చిన తర్వాత ఆమె ఆత్మహత్యాయత్నం చేసుకోబోతుండగా ఆ సమయంలో అక్కడికి వచ్చిన బంధువు ఒకరు అడ్డుకున్నారని తెలిపింది. ప్రేమికుడితో సంతోషంగా గడపడానికే ఆమె బిడ్డలను చంపిందన్న తమిళనాడు ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది.

ప్రధాని మౌనం ఎందుకు?

- రెజ్లర్లకు హర్యానా మంత్రి విజ్, నటుడు జమ్వాల్‌సహా పలువురి మద్దతు
- 11 నుంచి 18 వరకు ఆందోళనలకు ఎస్‌కెఎం పిలుపు
- మహిళ సంఘాల సంతకాల సేకరణ
- మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం రికార్డ్ చేయాలి: సాక్షి మాలిక్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) ప్రెసిడెంట్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని, లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు చేస్తున్న ఆందోళన పట్ల ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల నుంచి సామాన్యుల వరకు మీడియా, సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి ప్రశ్నలే లేవనెత్తుతున్నారు. పతకాలు సాధించినప్పుడు రెజ్లర్లతో ప్రధాని మోడీ దిగిన ఫోటోలు, ఇప్పుడు న్యాయం కోసం కన్నీరు పెట్టుకున్న రెజ్లర్ల ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా పోరాటంలో భవిష్యత్ కార్యాచరణపై సలహా ఇచ్చేందుకు రెజ్లర్లు రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. రెజ్లర్ బజరంగ్ పునియా మాట్లాడుతూ "వినీష్ ఫొగాట్ లీగల్ టీమ్‌తో చర్చించారు. మేము రెండు కమిటీలను ఏర్పాటు చేశాం. ఒకటి 31 మంది సభ్యుల కమిటీ. రెండోది తొమ్మిది మంది సభ్యుల కమిటీ. ఖాప్ పంచాయతీ, రైతులు, మహిళా సంఘాలు 31 మంది సభ్యుల కమిటీలో ఉన్నాయి. తొమ్మిది మంది సభ్యుల కమిటీ రెజ్లింగ్‌పై నిర్ణయం తీసుకుంటుంది" అని తెలిపారు. రెజ్లర్ సాక్షి మాలిక్ మాట్లాడుతూ సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ ముందు బాధితుల వాంగ్మూలం రికార్డ్ చేయాలని, అందుకోసం తాము ఇంకా ఎదురుచూస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టును గౌరవిస్తామని, ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే వారి పని అని అన్నారు. జంతర్ మంతర్ వద్ద కొంతమంది విద్వేష శక్తులు ఉన్నారని, వారు రచ్చ చేయాలని యోచిస్తున్నారని విమర్శించారు.

రెజ్లర్లు 14వ రోజైన శనివారం కూడా ఆందోళన కొనసాగించారు. రెజ్లర్లపై దాడికి సంబంధించి హోం మంత్రిత్వ శాఖ వివరణ కోరడంతో, ఢిల్లీ పోలీసులు వివరణ పంపించారు. మైనర్ సహా ఐదుగురు రెజ్లర్ల వాంగ్మూలాలను పోలీసులు నమోదు చేశారు.

వారికి సహాయం చేయండి : బాలివుడ్ నటుడు జమ్వాల్

రెజ్లర్ల నిరసనపై బాలీవుడ్ నటుడు విద్యుత్ జమ్వాల్ స్పందించారు. 'మొదట వారు ఈ దేశ పౌరులు. అవసరమైన సహాయం చేయాలి' అని అన్నారు. బాలీవుడ్ నటులు పూజాభట్, సోనూసూద్, గౌరీ ఖాన్, స్వర భాస్కర్ ఇప్పటికే మద్దతుగా మాట్లాడిన సంగతి తెలిసిందే.

హర్యానా హోం మంత్రి మద్దతు

హర్యానా హోం, ఆరోగ్య మంత్రి అనిల్ విజ్ జంతర్ మంతర్ వచ్చి మద్దతు తెలిపారు. "ఈ మొత్తం వ్యవహారం ఇప్పుడు అత్యున్నత స్థాయిలో చర్చనీయాంశమైంది. నేను క్రీడా మంత్రిగా కూడా పనిచేశాను. ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు నా సానుభూతి, మద్దతు ఉంది. నేను మధ్యవర్తిత్వం వహించి ప్రభుత్వంతో మాట్లాడాలని వారు కోరుకుంటే, నేను అలా చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అని అనిల్ విజ్ అన్నారు.

'ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు? : కపిల్ సిబల్

బ్రిజ్ భూషణ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై ప్రధాని మౌనం దాల్చడాన్ని రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ ప్రశ్నించారు. "ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు బ్రిజ్ భూషణ్ చాలా ముఖ్యం కనుక ఆయనను డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ పదవి నుంచి తొలగించకూడదని భావిస్తున్నారు. మరి మీ నినాదం 'బేటీ బచావో' ఏమైంది. ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు.

11 నుంచి 18 వరకు దేశవ్యాప్త ఆందోళనలకు ఎస్‌కెఎం పిలుపు

రెజ్లర్లకు మద్దతుగా ఈ నెల 11 నుండి 18 వరకు అన్ని రాష్ట్రాల రాజధానులు, జిల్లా ప్రధాన కార్యాలయం, తాలూకా ప్రధాన కార్యాలయాల్లో ఆందోళనలు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నెల 7న పంజాబ్, హర్యానా, ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు, వందలాదిమంది రైతులతో మరోసారి జంతర్ మంతర్ వద్ద ఆందోళనను సందర్శించి, పూర్తి మద్దతునిస్తారని తెలిపింది. బహిరంగ సభలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని, బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్, ఆయనకు మద్దతుగా ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తామని పేర్కొంది.

మహిళా సంఘాల సంతకాలు సేకరణ

బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ మహిళా సంఘాలు ఉమ్మడి నిరసనలు, సంతకాల ప్రచారం నిర్వహించాయి. దేశవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు తెలపాలని ఐద్వా, ఎన్ఎఫ్ఐడబ్ల్యు, పిఒడబ్ల్యు, పిఎంఎస్, ఐజెఎం కోర్డినేషన్, ఎఐఎంఎస్ఎస్, ఎఐఎంఎస్ తదితర జాతీయ మహిళా సంఘాలు పిలుపునిచ్చాయి. గ్రామాలు, బస్తీలు, మొహల్లో మహిళల సమావేశాలు నిర్వహించి బిజెపి మహిళా వ్యతిరేకతపై ప్రచారం చేస్తామని తెలిపాయి. లక్షల సంతకాలను సేకరించి జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానికి పంపుతామని పేర్కొన్నాయి.

బాగేపల్లిలో సిపిఎం భారీ ర్యాలీ

బాగేపల్లి : కర్ణాటకలోని బాగేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా బరిలో దిగిన ప్రజా వైద్యుడు డాక్టర్ అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, స్థానికులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించాయి. గుళూరు, హోబరి, మార్గనకుంట తదితర ప్రాంతాల మీదుగా సాగిన ఈ ర్యాలీకి ప్రజల నుంచి భారీ స్పందన లభించింది.

140 సీట్లకు పైగా గెలుస్తాం

- కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ 140 సీట్లకు పైగా గెలుస్తుందని కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డికె శివకుమార్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవి విషయంలో పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటానని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్‌కు సౌకర్యవంతమైన మెజారిటీ వస్తుందని, 1978లో రాష్ట్రంలో పార్టీ విజయం సాధించినట్లే ఈ విజయం లోక్‌సభ ఎన్నికలకు తలుపులు తెరుస్తుందని అన్నారు. బిజెపి మేనిఫెస్టోలో యూనిఫాం సివిల్ కోడ్, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ వంటి వివాదాస్పద అంశాలను లేవనెత్తడం రాష్ట్రం పట్ల బిజెపి ఆలోచనలను చూపుతుందని మండిపడ్డారు. కర్ణాటకపై బిజెపికి ఎజెండా, విజన్ లేవని విమర్శించారు. సిద్ధరామయ్యకు, తనకు సిఎం పదవి విషయంలో అంతర్గత పోరు ఉందంటూ వస్తున్న కథనాలన్నీ మీడియా సృష్టించినవేనని, వాటిలో నిజం లేదని చెప్పారు. కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీతో తిరిగి అధికారంలోకి వచ్చేలా తాము సంయుక్తంగా కృషి చేస్తున్నామని చెప్పారు. తాను ముఖ్యమంత్రి పదవికి బలమైన పోటీదారుగా ఉన్నందున, కర్ణాటకలో పార్టీ మెజారిటీ సాధించేలా చూడడమే తన మొదటి ప్రాధాన్యత అని శివకుమార్ అన్నారు. 'బిజెపి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయింది. ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల విషయంలో సామాన్యులకు ఎలాంటి ఉపశమనం కలిగించలేకపోయింది. ఇప్పుడు రెచ్చగొట్టే ప్రసంగాలతో సమాజాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని ఆయన విమర్శించారు. కర్ణాటకలో ఇది పనికిరాదని, ప్రజలు వాటిని తుడిచివేస్తారని ఆయన పేర్కొన్నారు. 'కర్ణాటక బిజెపికి దక్షిణాదికి గేట్‌వే' అన్న ప్రశ్నకు శివకుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో పనితీరు లేకపోవడం, అవినీతి, పెద్ద ఎత్తున నిరుద్యోగం కారణంగా కర్ణాటక ప్రజలు బిజెపి ముఖంపై గేటు మూసివేసారు" అని అన్నారు.

కర్ణాటక ఎన్నికలు 2023

సిద్ధరామయ్యను నిలదీయండి : మోడీ

బెంగళూరు : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత సిద్ధరామయ్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం విరుచుకుపడ్డారు. మోదీ బాదామి నియోజకవర్గంలో మాట్లాడుతూ, ఈ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సిద్ధరామయ్య ఈ ఎన్నికల్లో ఈ స్థానాన్ని ఎందుకు వదిలిపెట్టారని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల వల్ల బాగల్‌కోట్ జిల్లాలో దాదాపు 3 లక్షల కుటుంబాలకు మొట్టమొదటిసారి కొళాయి నీటి సదుపాయం వచ్చిందన్నారు. "మీ ప్రాంతంలో పోటీ చేసినా ఫలితం దక్కదని సిద్ధరామయ్య అర్థం చేసుకున్నారు. అయినప్పటికీ ఆయన మీకు ఎప్పుడైనా తారసపడితే, ఈ ప్రాంత ప్రజలు గతంలో ప్రాథమిక సదుపాయాలకు ఎందుకు నోచుకోలేదని ఆయనను అడగండి" అని మోడీ చెప్పారు. 2018లో కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో సిద్ధరామయ్య బాదామి నియోజకవర్గం నుంచి గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన వరుణ నియోజవర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

రష్యాపై మరో డ్రోన్ దాడి

వీడియో వైరల్

కీవ్ : ఉక్రెయిన్ వైమానిక దళం వరుసగా రష్యాపై డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. కొన్ని రోజుల క్రితమే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ వైమానిక దళం డ్రోన్ దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. శాంతిని కోరే ఇతర దేశాలు ఉక్రెయిన్ చర్యను తప్పుపట్టాయి. అయినా, గురువారం మరో డ్రోన్ దాడికి ఉక్రెయిన్ యత్నించడం గమనార్హం. గురువారం సాయంత్రం ఉక్రెయిన్ ప్రయోగించిన డ్రోన్ సాంకేతిక లోపం కారణంగా మంటలు చెలరేగి కిందకు పడిపోయింది. అలా కిందకు పడిపోవడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని చేరలేదని కీవ్ మిలటరీ వెల్లడించింది. అయితే డ్రోన్ కాలిపోయి కిందకు పడిపోవడాన్ని కీవ్‌లోని జర్నలిస్టులు చూశారని, ఆ డ్రోన్‌ని వైమానికదళం కాల్చివేయడానికి ప్రయత్నించినట్లు కీవ్ నగర మిలటరీ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ఇక ఈ విషయంపై కీవ్ మేయర్ విటాలి క్లిట్ష్కో మాట్లాడుతూ.. 'సోలోమయన్స్కి జిల్లాలో నాలుగు అంతస్తుల షాపింగ్ సెంటర్‌గ్రౌండ్ ఫ్లోర్‌లో డ్రోన్ కాలిపోవడం వల్ల చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పారు. ఈ డ్రోన్ కాలిపోవడం వల్ల దాదాపు 50 చదరపు మీటర్ల మేర మంటలు వ్యాపించాయి. కానీ దీనివల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.' అని ఆయన అన్నారు. అయితే ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసిందని బుధవారం రష్యా ఆరోపించింది. ఆ తరువాతి రోజే ఈ సంఘటన జరిగింది. గురువారం జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను బిబిసి విడుదల చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

ఇటీవల లివర్‌పూల్ సెంట్రల్ లైబ్రరీని సందర్శించిన చార్లెస్, కామిల్లా విండ్సర్‌కు నిరసన తెలుపుతున్న హక్కుల కార్యకర్తలు

ఆర్భాటంగా చార్లెస్ పట్టాభిషేకం !

(మొదటిపేజీ తరువాయి)

ఈసారి భిన్న మతాల విశ్వాసాలను ప్రతిబింబించేలా ప్రార్థనలు వుంటాయని కాంటెర్‌బరీ ఆర్చిబిషప్ కార్యాలయం గతంలోనే ప్రకటించింది. ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ బైబిల్‌లోని కొన్ని వాక్యాలను చదివి వినిపించారు. రాజు చార్లెస్‌కు పలువురు దేశాధినేతలు అభినందనలు తెలియజేస్తూ సందేశాలు పంపారు. భారత్ తరపున ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ దంపతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలకు ఆహ్వానం అందిన, బెంగాల్‌కి చెందిన ఫ్యాషన్ డిజైనర్ ప్రియాంక మాలిక్ రాజు కోసం బ్రోచ్‌ను, రాణి కోసం డ్రస్‌ను సిద్ధం చేశారు. కాలం చెల్లిన రాచరికానికి ఇంత అట్టహాసం అవసరమా? ప్రజా ధనాన్ని ఇది దుర్వినియోగం చేయడం కాదా? అని కొందరు ప్రగతిశీల వాదులు, మానవ హక్కుల కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. నిరసనలకు కూడా వారు సమాయత్తమయ్యారు. అయితే, బ్రిటన్ రాయల్ పోలీసు అధికారులు ఈ పట్టాభిషేకానికి ముందు నుంచే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో నిరసనలపై నిషేధం విధించారు. ఎవరైనా నిరసనలు తెలిపితే నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని బెదిరించారు. వేలాది మంది రాయల్ పోలీస్ అధికారులను అక్కడ మోహరించారు.

బాల నేస్తాలూ,
వేసవి సెలవులు ఇక మొదలైనట్టే కదా? మీ కోసం వేసవి విడిది శీర్షిక ఈరోజే ప్రారంభించాం. ఇది పూర్తిగా మీ కోసమే! ఈ సెలవుల్లో ఎలా గడపబోతున్నారు? ఏమేం చేయబోతున్నారు? మీ కబుర్లనీ ఈ పేజీలో పంచుకోండి. కథలూ కబుర్లూ, ఆటలూ పాటలూ .. ఇలా ఏవైనా సరే, రాసి పంపండి.
చదివిన పుస్తకం, చూసిన ప్రదేశం, నచ్చిన మాస్టారు, ఒకరోజు జరిగిన సరదా సంఘటన, గీసిన బొమ్మ ... ఇలా ఏదైనా.. రాష్ట్రవాప్తంగా ఉన్న బాలమిత్రులతో పంచుకోండి. తప్పకుండా రాసి పంపండి. మీ ఫొటో మరిచిపోకుండా జోడించండి.
ఈ పేజీపై మీ అభిప్రాయాలూ చెప్పండి. - ఎడిటర్

జీవన సౌరభం
జరిగినదాన్ని గురించి ఎప్పుడూ చింతించకు.
జీవితంలో ఇదో మంచి అనుభవమని ముందుకు సాగిపో..

మా అల్లరి తమ్ముడు

హలో ఫ్రెండ్స్,
నా పేరు దీక్షిత వర్షిణి ఆనం.. నాకో అల్లరి తమ్ముడు ఉన్నాడు. ఎప్పుడూ అల్లరి చేస్తాడు. అప్పుడప్పుడూ నాతో పోట్లాడతాడు. ఒక్కో సారి నేను చెప్పినట్టు కూడా వింటాడు. వాడి పేరు యశ్వంత్ సూర్య. వాడే నా బెస్ట్ ఫ్రెండ్ కూడా, నేను, తమ్ముడు అమ్మమ్మ దగ్గరే ఉంటాం. ఎందుకంటే తమ్ముడు చిన్నపిల్లాడిగా ఉన్నప్పుడు మా అమ్మ చనిపోయింది. ఒక వేళ మాకు నాన్నని, మామయ్యని చూడాలని అనిపిస్తే.. వీడియో కాల్ చేసి మాట్లాడతాం. ఎప్పుడైనా కుదరక ఎక్కువ రోజులు వాళ్ళు రాకపోతే నేను మా తమ్ముడినే మామయ్య అని, డాడీ అని పిలుస్తాను. వాడు కూడా అచ్చం వాళ్లలాగానే నాతో మాట్లాడతాడు. అప్పుడు నాకు వాళ్ల మీద ఉన్న బెంగ తీరిపోతుంది. అల్లరి తమ్ముడే అయినా నన్ను బాగా చూసుకుంటాడు. అమ్మమ్మ ఎప్పుడైనా నన్ను కోప్పడితే తిరిగి అమ్మమ్మని తిడతాడు. కాకపోతే వాడికి కావాల్సినవి ఇవ్వకపోతే మాత్రం నాతో పోట్లాడతాడు. మళ్లీ నేను ఏడిస్తే వెంటనే వచ్చి ఓదారుస్తాడు..

- దీక్షిత వర్షిణి ఆనం,
ఎల్‌కెజీ, శ్రీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్,
విస్సన్నపేట.

ఫ్యాషన్ .. ఫ్యాషన్ ...

- ఆకుల చేతన మానవి,
యుకెజి,
గాయిత్రి టినే టోట్స్,
విజయవాడ.

బొమ్మరిల్లు

- గిద్దలూరు నందిని
రాయదుర్గం,
అనంతపురం జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఫ్రూట్స్ అంటే ఎంతో ఇష్టం ..

ఫ్రెండ్స్, మనలో చాలామంది ఫ్రూట్స్ తినడానికి ఇష్టపడరు. కానీ ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొదట్లో నేను కూడా ఫ్రూట్స్ తినేవాడిని కాదు.. ఎప్పుడూ బయటి షాపుల్లో దొరికే కేకులు, చిప్స్, చాక్లెట్లు మాత్రమే తినేవాడిని. ఒక రోజు మా మౌనికా టీచర్ ఫ్రూట్స్ గురించి పాఠం చెప్పారు. ఫ్రూట్స్ మాత్రమే స్నాక్స్‌గా తెచ్చుకోవాలని చెప్పారు. ఆ విషయాన్ని మా పేరెంట్స్‌కి చెప్పాను. అంతటితో ఆగకుండా దాని వల్ల కలిగే లాభాల గురించి చెప్పన్నాను. బయట దొరికే జంక్ ఫుడ్స్, ఇతర డ్రిక్స్ లాంటివి ఎప్పుడో తయారు చేసి వాటిని నిల్వ చేయడం కోసం పురుగు మందులు లాంటివి ఏవో కలుపుతారంట. అంతే కాదు; వాటిమీద ఉండే ఎక్స్‌పైరీ డేట్ లేకపోతే అవి పాడైనట్లు కూడా మనకు తెలీదంట.. దానివల్ల మన ఆరోగ్యం దెబ్బతింటుందంట.

ఒకసారి నేను ఓ షాప్‌లో ఎక్స్‌పైరీ అయిన ఫ్రూజ్ జ్యూస్ తెచ్చుకుని తాగాను. ఆ తర్వాత నాకు జ్వరం, వాంతులు అయ్యాయి. కడుపులో నొప్పి కూడా వచ్చింది. అప్పుడు కానీ అర్థం కాలేదు. మా పేరెంట్స్ వాటిని ఎందుకు వద్దంటున్నారో..! అదే ఫ్రూట్స్ అయితే ఎంచక్కా తాజాగా ఉండే వాటిని తెచ్చుకుని శుభ్రంగా కడుక్కోని తినవచ్చు. ఒక వేళ నిల్వ ఉంటే మనకు తెలిసే విధంగా అవి కుళ్లిపోతాయి. అదే జంక్ ఫుడ్స్ తింటే అసలు ఆకలి వేయదు. అందుకే ఫ్రెండ్స్... మీరు కూడా ఎంచక్కా తాజా ఫ్రూట్స్ తినడం అలవాటు చేసుకోండే.

- ఆకుల త్రిభువన్,
2వ తరగతి, గాయిత్రి టైనీ టోట్స్ స్కూలు,
విజయవాడ.

ఈ తల్లుల వెతలు ఎవరికీ పట్టవా?



ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశం మన దేశం. ఇంట్లో ఇద్దరూ సంపాదిస్తే గాని ఇద్దరు బిడ్డలను సాకలేని ప్రస్తుత పరిస్థితుల్లో.. గంపడేసి పిల్లలను కనమని చెప్పే ప్రబుద్ధులు ఆర్థికంగా ఆ కుటుంబాలు ఎన్ని వెతలు ఎదుర్కొంటాయో ఆలోచిస్తారా? పేదరిక రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో జననాల రేటు గణనీయంగా పెరుగుతోంది. మెక్సికో దేశ జనాభాకు సమానంగా 12 కోట్ల 70 లక్షల జనాభాను కలిగిఉన్న ఆ రాష్ట్రంలో తల్లుల పరిస్థితి ఒకసారి చూద్దాం..

'**ఇ**ద్దరు మగపిల్లలు పుట్టేవరకు నువ్వు పిల్లలని కనాల్సిందే' నంటూ భర్త హుకుం జారీ చేశాడు. ఫలితంగా 14 ఏళ్లకే పెళ్లయిన జైమలాదేవి 27 ఏళ్లకే ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు వెరసి ఏడుగురు బిడ్డల తల్లైంది. బీహార్‌లో నివసించే దేవి లాంటి మహిళలందరూ ఇదే రీతిగా అరడజనుకు పైగా పిల్లలను ప్రసవిస్తున్నారు.

'ఒకరు లేక ఇద్దరు బిడ్డలైతే మా కుటుంబం చాలా సంతోషంగా ఉంటుందని ఆశపడ్డాను. కాని మొదట ఆడబిడ్డలు పుట్టడంతో నా భర్త ఆదేశం ప్రకారం ఏడుగురుని కనాల్సివచ్చింది' అంటూ దీనవదనంతో చెబుతున్న దేవి తన బిడ్డలతో కలిసి ఒక చిన్న ఇంట్లో నివసిస్తోంది. చిన్న టీవీ, పాత ఫ్యాను, రాళ్లు కనిపించే ఆ గది ఒక్కటే వాళ్ల మొత్తం ఇల్లు. ఉపాధి మార్గాలు లేని కారణంగా దేవి భర్త ఢిల్లీకి వలసవెళ్లాడు. అక్కడ సంపాదించిన దాంట్లో తన ఖర్చులు పోను చాలా తక్కువమొత్తం ఇంటికి పంపిస్తాడు. దేవి భర్త మాదిరే అక్కడ చాలామంది తండ్రులు కుటుంబపోషణ కోసం సుదూరం వెళుతున్నారు. ఎక్కువమంది పిల్లలను కలిగివుండడం కుటుంబంలో ఎక్కువమంది సంపాదన పరులను తయారుచేస్తుందన్న నమ్మకం కూడా అక్కడ కనిపిస్తోంది.

మగ పిల్లలే ఎందుకు..

మగపిల్లలను కనాల్సిందేనని ఎక్కువమంది పురుషులు పట్టుబడడానికి కారణం కుటుంబానికి ఆదాయం సమకూరుస్తారని, పెళ్లయి, పిల్లలు కలిగినా తల్లిదండ్రుల బాధ్యత మోస్తారని భావించడం. పైగా అక్కడ ఆడపిల్లలు పుట్టడం భారంగా మగపిల్లలు పుట్టడం గౌరవంగా భావిస్తున్నారు.

చిన్న వయసులోనే పెళ్లిళ్లు..

దేశంలోనే ఆర్థికంగా వెనుకబడిన ఈ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాల్లోని వారంతా తమ ఇంటి ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసి భారం తీరిపోయిందనుకుంటున్నారు. దేవి కూడా అలాగే 14 ఏళ్లకే పెళ్లయి అత్తారింటికి వచ్చింది. ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడం అక్కడ అసలు చూడం. దేశంలోనే అత్యంత స్వల్ప మహిళా అక్షరాస్యత గల రాష్ట్రంగా జాతీయ కుటుంబ సర్వే తేల్చింది.

పిల్లలని కనే యంత్రాలుగా..

తల్లుల గురించి మొదలుపెట్టి అక్షరాస్యత గురించి ఎందుకు చెప్పుకుంటున్నామంటే.. చిన్న వయసులో పెళ్లయిన బాలికలకు కుటుంబం, పిల్లలపై అవగాహన ఉండదు. దీంతో భర్త, భర్త కుటుంబం ఎంత చెబితే.. అంత అన్నట్లుగా ఎంతమందిని కనమంటే అంతమందిని పిల్లలను కంటూ అక్కడి మహిళలు యంత్రాలుగా మారిపోతున్నారు.

బిడ్డలను కోల్పోవడం సర్వసాధారణం..

55 ఏళ్ల రాజకుమార్ సదా తన ఐదుగురు బిడ్డల్లో ఒక బిడ్డను మాత్రమే కలిగివుంది. పోషకాహారలోపంతో నలుగురు బిడ్డలను పోగొట్టుకున్న ఆ తల్లి 'ఇక్కడ ఇది కనిపిస్తుంది. పుట్టిన బిడ్డల్లో అందరూ బతుకుతారని లేదు. బిడ్డలకు సరైన పోషకాహారం పెట్టే స్థోమత లేక ఎదిగే క్రమంలోనే పిల్లలను పోగొట్టుకుంటాం' అంటూ ఇన్నేళ్ల తరువాత కూడా బిడ్డలు పోయిన దు:ఖాన్ని గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమైంది.

'నేను ఈ ప్రాంతంలో ప్రతి నెలా 400 మంది మహిళలను కలుస్తాను. ఎంతమంది పిల్లలను కనాలనుకుంటున్నారో ఎవరూ చెప్పలేరు. ఒకవేళ ఎవరైనా మహిళ కుటుంబనియంత్రణ చేసుకోవాలని ముందుకొచ్చినా భర్త, అత్తమామలు ఒప్పుకోర'ని ఆరోగ్యకార్యకర్త చెబుతున్నారు.

'ఇక్కడ పెళ్లయిన స్త్రీ పిల్లలను కనకపోతే ఆమె ఎందుకూ పనికిరాదని బలంగా నమ్ముతారు. కాని నేను రోజు కూలీగా పనిచేసుకుంటాను. నా భర్త కూడా కూలీకి వెళతాడు. మాకు నలుగురు బిడ్డలు పుట్టిన తరువాత కుటుంబనియంత్రణకు వెళదామని నా భర్తతో చెప్పాను. పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నా.. చదివించాలన్నా ఇక్కడితో చాలని ఒప్పించేందుకు చాలా కష్టపడాల్సివచ్చింది..' అంటూ 26 ఏళ్ల పూనమ్ దేవీ అంటోంది.

పేదరికం, అవిద్య ఆ కుటుంబాలను ఎక్కడికి తీసుకెళుతోంది? చాలీచాలని ఆదాయంతో ఆ తల్లులు ఎంత నరకం అనుభవిస్తున్నారు? ఇవన్నీ పట్టాల్సింది పాలకులకు.

ఈరోజే 'ఫాస్' అవార్డులు

'**ఫి**లిమ్ ఎనలిటికల్ అండ్ అప్రీసియేషన్ సొసైటీ' (ఫాస్) తాజాగా మరోసారి అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించనుంది. బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ ల్యాబ్‌లో మే 7న సాయంత్రం 6 గంటలకు ఈ అవార్డుల వేడుక జరగనుంది. ఫాస్ రజతోత్సవాల సందర్భంగా సినీ రంగానికి చెందిన వివిధ విభాగాలలోని విశిష్ట వ్యక్తులను ప్రత్యేక అవార్డుల కోసం ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని-ఫాస్ సిల్వర్ జూబ్లీ, మహిళా సిల్వర్ పీకాక్ సినీ అవార్డులు, దాసరి-ఫాస్ సిల్వర్ జూబ్లీ సిల్వర్ నంది సినీ అవార్డులు, ఫాస్-ఎన్టీఆర్ సెంటినరీ సిల్వర్ క్రౌన్ అవార్డు, జీవన సాఫల్య పురస్కారాలను అందజేయనున్నారు. నటుడు, నిర్మాత మురళీమోహన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. సాఫల్య పురస్కార గ్రహీతల్లో నటి రోజారమణి, రచయితలు పరుచూరి బ్రదర్స్, నిర్మాత సి. కల్యాణ్, దర్శకుడు రేలంగి నరసింహారావు తదితరులు ఉన్నారు. మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగంలో కృషి చేస్తున్న డాక్టర్ రెంటాల జయదేవను ఉత్తమ సినీ జర్నలిస్టుగా ఎంపిక చేశారు. ఈ వేడుకకు అందరూ ఆహ్వానితులేనని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యుడు కె. ధర్మారావు తెలిపారు.

'ఆదిపురుష్' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్

ప్రభాస్ నటించిన ఆదిపురుష్ చిత్రం జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తాజాగా చిత్రానికి సంబంధించి మే 9న ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కొన్ని సెలెక్టెడ్ థియేటర్లో త్రీడీ ట్రైలర్‌ను కూడా ప్రదర్శించబోతోన్నారని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, థియేటర్‌లలో ఒకే రోజు ఈ ట్రైలర్ విడుదలవుతోంది.

ఈ మెగా ట్రైలర్ లాంచ్‌ను ప్రకటిస్తూ.. ఆదిపురుష్ నుంచి ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. మన దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 70 దేశాలలో ఈ ట్రైలర్‌ను రికార్డ్ స్థాయిలో లాంచ్ చేయబోతున్నారు.

12న 'స్పై' టీజర్

నిఖిల్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'స్పై' ఈ సినిమాతో ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాని ఎడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై కె రాజశేఖర్ రెడ్డి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా నుండి ఓ అప్డేడ్ బయటికి వచ్చింది. ఈ మూవీ ఫస్ట్ లుక్ టీజర్‌ని మే 12న జూన్ 29న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ఒక వీడియో బైట్ ద్వారా మేకర్స్ ప్రకటించారు. స్వాతంత్రోద్యమ నేత సుభాష్ చంద్రబోస్‌కి సంబందించిన రహస్యాన్ని ఇందులో చూపించబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఐశ్వర్యా మీనన్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆర్యన్ రాజేశ్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకి కె. రాజశేఖర్ రెడ్డి నిర్మాతగా వ్యవహరించడమే కాకుండా స్టోరీ కూడా అందిస్తున్నారు.

'మా ఊరి పొలిమేర -2' ఫస్ట్ లుక్ విడుదల

డా. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'మా ఊరి పొలిమేర -2' చిత్రం నుండి ఫస్ట్ లుక్ విడుదలైంది. 'సత్యం' రాజేష్, డా. కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకేందు మౌళి, అక్షత, బాలాదిత్య, సాహితి దాసరి, రవివర్మ, 'చిత్రం' శ్రీను ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. తాజాగా శనివారం ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. 'గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన 'మా ఊరి పొలిమేర' చిత్రాన్ని ఎంతో ఆదరించారు. దానికి సీక్వెల్‌గా వస్తున్న 'మా ఊరి పొలిమేర -2' త్వరలో విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ చిత్రాన్నికూడా అదే విధంగా ఆదరిస్తారని నమ్ముతున్నాం. దర్శకుడు సీక్వెల్‌ని అద్భుతంగా తెరకెక్కించారు. నిర్మాత గౌరికృష్ణ ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారు" అని రాజేష్ ఈ సందర్భంగా మాట్లాడారు.

జూన్ 17నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్

- ఈ ఏడాది మరో జట్టుకు అవకాశం
- ఐకాన్ ప్లేయర్‌కు లక్షా 50వేలు
- ఏసిఏ కార్యదర్శి గోపీనాథ్

ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపిఎల్) లోగోను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి(ఫైల్)

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, ఆంధ్ర ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జూన్ 17 నుంచి జూలై 2 వరకు విశాఖపట్నంతో పాటు మరో రెండు వేదికల్లో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోటీలు నిర్వహించనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి తెలిపారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గతంలోని ఆరు జట్లతో పోటీలు నిర్వహించామని, ఈ ఏడాది మరో జట్టును అదనంగా చేర్చనున్నామని తెలిపారు. మొత్తం 21 లీగ్ మ్యాచ్‌లు, 4 నాకౌట్ మ్యాచ్‌లు జరగనున్నాయని వెల్లడించారు. ఈ ఏడాదితో పాటు రానున్న మూడేళ్లపాటు జాతీయ క్రీడా ఛానల్స్ స్టార్ స్పోర్ట్స్ వన్, స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానల్స్‌లో ఈ పోటీలు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయని తెలిపారు. సీజన్-2 పోటీలకు ఆటగాళ్ల వేలం ప్రక్రియ ఈ నెల 17న జరుగుతుందని, ఇప్పటికే 369 మంది క్రీడాకారులు రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. ఐకాన్ క్రీడాకారునికి రూ.1,50,000, బి కేటగిరీ క్రీడాకారునికి రూ.లక్ష, సి కేటగిరీ క్రీడాకారునికి రూ.25 వేలు బేస్ ప్రైస్‌గా ఉందని వెల్లడించారు.

కొత్త జట్ల నమోదు ప్రక్రియ

ఈ నెల 8 నుంచి 12వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు మధురవాడలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో కొత్త జట్లు నమోదు చేసుకోవాలని, రూ.10 వేలు చెల్లించి అప్లికేషన్ పొందవచ్చునని తెలిపారు. రూ.రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే బిడ్డింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బిడ్డింగ్ వివరాలను 13న తెరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ కోశాధికారి చలం, సిఇఒ శివారెడ్డి, మెంబెర్ జివివి గోపాల్‌రాజు, మాజీ అధ్యక్షుడు సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

పథీరణ దెబ్బకు ముంబయి కుదేల్..

- ఆరు వికెట్ల తేడాతో చెన్నై గెలుపు

చెన్నై: చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మరోసారి మెరిసింది. ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో చెన్నై జట్టు ఆరు వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత చెన్నై పేసర్లు పథీరణ(3/15), దీపక్ చాహర్(2/18), దేశ్‌పాండే(2/26) సమిష్టిగా చెలరేగడంతో ముంబయి ఇండియన్స్ జట్టును 139పరుగులకే పరిమితం చేసి.. ఆ లక్ష్యాన్ని చెన్నై జట్టు 17.4ఓవర్లలో 4వికెట్లు కోల్పోయి ఛేదించింది. టాస్ గెలిచిన మహేంద్ర సింగ్ ధోనీ తొలిగా బౌలింగ్‌కే మొగ్గుచూపాడు. కెప్టెన్ నమ్మకాన్ని వమ్ము చేయక చెన్నై బౌలర్ దేశ్‌పాండే ఓపెనర్ గ్రీన్(6)ను త్వరగా పెవీలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్(7), కెప్టెన్ రోహిత్(0)ను దీపక్ చాహర్ ఔట్ చేయడంతో ముంబయి జట్టు 14పరుగులకే 3వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో వధేరా(64) అర్ధసెంచరీకి తోడు సూర్యకుమార్ యాదవ్(26) కొంతసేపు చెన్నై బౌలర్లకు ఎదురొడ్డి పోరాడారు. వీరిద్దరి నిష్క్రమణ తర్వాత స్టబ్స్(20) రాణించినా.. లోయర్ ఆర్డర్ బ్యాటర్స్ ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. ఛేదనలో చెన్నై ఓపెనర్లు డెవాన్ కాన్వే 44, రుతురాజ్ గైక్వాడ్ 30 పరుగులతో రాణించగా... రహానే 21 పరుగులు చేశాడు. అంబటి రాయుడు(12) విఫలమైనా.. శివమ్ దూబే (26 నాటౌట్) మూడు సిక్సర్లతో దూకుడు ప్రదర్శించాడు. ధోనీ ఆఖర్లో బ్యాటింగ్ వచ్చి సింగిల్ తీయడంతో చెన్నై సునాయాసంగా లక్ష్యానికి చేరువైంది. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో లెగ్ స్పిన్నర్ పియూష్ చావ్లాకు రెండు, స్టబ్స్, ఆకాశ్ మధ్వాల్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఈ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పథీరణకు లభించింది.

అన్రిచ్ నోర్ట్జే ఔట్..
ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: సీజన్-16 ఐపిఎల్‌లో వరుస ఓటములతో నిరాశలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ పేస్ బౌలర్ అన్రిచ్ నోర్ట్జే ఈ సీజన్ ఐపిఎల్ మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దక్షిణాఫ్రికాకు చెందిన నోర్ట్జే వ్యక్తిగత కారణాల కారణంగా స్వదేశానికి వెళ్లినట్లు ఆ ఫ్రాంచేజీ శనివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. నోర్ట్జే శుక్రవారం అర్ధరాత్రి ఆఘమేఘాలమీద దక్షిణాఫ్రికాకు బయల్దేరాడని, దీంతో అతడి పేరును బెంగళూరుతో మ్యాచ్‌కు ముందు పరిశీలకు తీసుకోలేదని ఆ ఫ్రాంచైజీ ఆ ప్రకటనలో పేర్కొంది. ఇక నోర్ట్జే ఈ సీజన్‌లో నోర్ట్జే ఢిల్లీ తరపున ఎనిమిది మ్యాచుల్లో ఏడు వికెట్లు పడగొట్టాడు. ఇక ఢిల్లీ జట్టు పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో ఉన్న సంగతి తెలిసిందే.

ఐపిఎల్‌లో నేడు..
గుజరాత్ × లక్నో
(వేదిక: అహ్మదాబాద్; రా.3.30గం॥లకు)
రాజస్తాన్ × హైదరాబాద్
(వేదిక: జైపూర్, రా.7.30గం॥లకు)

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68